REGISTERED No. 1118

విడివడ్డి అణా

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 30-1-40 మంగళవారము MADRAS, TUESDAY JANUARY 30, 1940 { No. 264

1939 లో

రు. 8,68,000

భీమా వ్యాపారమును చేసి

హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

మచిలీపట్టణము.

వారు మరొక అడుగు ముందంజ వైచిరి!

WANTED

"Shorthand typist Book-keeper required for our Vizagapatam Branch. Sound knowledge of Telugu essential. Apply in the first place by letter to Addison & Co., Ltd., Mount Road, Madras."

పోలీసు

"1940-వ సంవత్సరము ఫిబ్రవరి 12-వ తేది మంగళవారము నోజు నమస్కారములు, ఉదయము 8 గంటలు లగాయతు మునిసిపల్ ఆఫీసువద్ద 1940-41 సంవత్సరమునకు మార్కెట్లు, కౌర్టు ప్లాందులు, హాకింగు ఫీజు, గడ్డిపాటలు వగైరా ఫీజులు వేలము చేయబడు నని యిందు మూలముగా ప్రచురించడమయినది. టెస్సర్లు వలయువారు మునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, కాకినాడ. } కమీషనరు, కాకినాడ మునిసిపాలిటీ.

టెండరులు.

మదరాసు కార్పొరేషన్

ఈ దిగువ ఉదహరించిన సంస్థలకు ఆహార పదార్థములను, లేదితరపదార్థములను, ఆయుర్వేద మందులు వగైరా 1940-41 సంవత్సరమునకు సప్లయిచేయుటకు టెండర్లు మదరాసు కార్పొరేషన్ కమీషనరునే రిప్పన్ భవనములలోని వారి కార్యాలయమున 1940-వ సంవత్సరము ఫిబ్రవరినెల 10-వ తేది మధ్యాహ్నము 3 గంటలవరకు తీసుకోబడును.

ఒక్కొక్క దానికి రూపాయి వంతున చెల్లించినచో టెండరు ఫారములను పూర్తివివరములను, హెల్తు ఆఫీసరునుండి బడయవచ్చును. సదరు రూపాయి తిరిగి వాపసు చేయబడును.

1. తండియారుపేటలోని అంటువ్యాధుల ఆసుపత్రికి ఆహారపదార్థములు.
2. కృష్ణంపేటలోని అంటువ్యాధుల ఆసుపత్రికి ఆహారపదార్థములు.
3. రాజా శ్రీ రామస్వామి మొదలియారు లయింగ - ఇన్ - ఆసుపత్రికి ఆహార పదార్థములు.
4. పేదల గృహమునకు (Poor House) ఆహారపదార్థములు.
5. జూలాజికల్ గార్డెన్స (Zoological Gardens)లోని జంతువులకు, పక్షులకు ఆహారపదార్థములు.
6. వైద్య జెల్ఫేర్ సెంటర్సుతో సహా హెల్తు డిపార్టుమెంటు సంస్థల కన్నిటికి నాన్-డయెట్ ఆర్టికిల్సు (Non-diet articles)
7. క్రిమిసంహార పదార్థములు.
8. దేశీయ వైద్య విధానమునకు చెందిన డిస్పెన్సరీలకు ఆయుర్వేద, సిద్ధ, యూనాని మందులు.

రిప్పన్ బిల్డింగ్సు. 27—1—1940. } ఒ. పుల్లారెడ్డి,

1940 క్రొత్త రకములు

రిస్టువాచ్ రు. 2-8-0

నవనాగరకులను తగినవి. అందమైన స్వీట్ లివర్ పరికరములు. సరియైన గంటలు చూపించును. 3 సం॥ గ్యారంటీ నికెల్ సంద్ర నిడి లేక మదరం రు 2/8, మేటైనది రు 3/8, గోల్డ్ రు 4/-, రేడియం రు 4/8, రెస్టారంగులన్ (బొమ్మలో ఉన్నదానికి) నికెల్ రు 7/8, గోల్డ్ రు 8/8, 10 సం॥ గ్యారంటీ గోల్డు గోల్డు రు 15/-, 15 జ్యూయల్సుగల నికెల్ రు 22/-, లేడిస్టువాచ్ రు 10/- పోస్టేజి ప్యాకింగు 10 అ.

RUBY WATCH Co.,
11, Upper CircularRoad, CALCUTTA.

మూడు సైజులలో దొరకును.

అమృతాంజనము వారి

40 నం॥

తామరతైలము

తామర, తీట, వనుగుగజ్జి, శోష, పొడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలము చేసి చర్మమును తళుకుపరచును.

పాకెట్

డబ్బా

దంతచూర్ణము

పండ్ల పోటును పోగొట్టి నోటి దుర్గంధమును పారదోలి పండ్లను తళుకుమనుటకు బాగుగానుండును.

డబ్బి 1 కి 0-2-0



కావలెను

పట్టుబట్టలు, చీరెలు అమ్ముటకు రు 100 లు జీతముమీద ఏజెంట్లు కావలెను. ప్రయాణ ఖర్చులు వేరేయివ్వబడును. సెక్యూరిటీ అడ్వాన్సు కట్టవలసిన అవసరము లేదు. కోరినచో ఉచితముగా వివరములు, శాంపిల్సు పంపబడును.

Alfred Palace, Ludhiana.

టెండరులు.

తూర్పుగోదావరి జిల్లా బోర్డు యాజమాన్యములో నున్న అన్ని ఆయుర్వేద వైద్యశాలలకు 1940-41 సంవత్సరములో వాడుకకు కావలసిన ఆయుర్వేదశాస్త్ర ప్రకారము తయారు చేసిన ఔషధములు సప్లయి చేయుటకు అన్ని టెండర్లు ఆయుర్వేద ఫార్మసీలనుండియు సీలువేసిన టెండర్లు యింద్రుమూలముగా పిలవడమైనది. సదరు టెండర్లు 6-2-1940 తేది సాయంత్రము 5 గంటలలోపున జిల్లాబోర్డు ఆఫీసులో పుచ్చుకోవడమగును. ప్రతి టెండరుదారు రు 50/-లు ధరావత్తు గవర్నమెంటు ట్రెజరీలో కట్టి చలాను పంపవలెను. టెండరుకు సంబంధించిన యితర షరతులు ఆఫీసు ఉండు దినములలో ఆఫీసు తెరచియుంచిన కాలములో జిల్లాబోర్డు ఆఫీసులో దొరకును.

(Sd) M. PALLAMRAJU,
President, District Board,
East Godavary, Cocanada.

THOMAS STEAPHEN & CO. LTD.,
QUILON.

(స్థాపితము 1910 సం॥
1915 సం॥ ఇన్‌కార్పొరేటైనది)

ఇంటి వైద్యానికు, ఇంటిలో నేలమట్టమునకు వినియోగపడు "డబుల్ ఎలిఫెంటు" (రెండు ఏనుగులు) బ్రాండు పెంకు పరికరములను, మట్టితో తయారగు తదితర పరికరములను ఈ కంపెనీవారు తయారుచేయుదురు.

ప్రభుత్వములకు, జిల్లాబోర్డులకు, రైల్వేలకు మున్నగు సంస్థలకు సప్లయిదారులు.

ఆంధ్రదేశమున వివిధ ప్రాంతములందు ఏజంట్లు కావలెను.

టైల్ వ్యాపారము సాగించు పెద్ద వర్తకులు ఇందులకు దరఖాస్తులను పంపదగును.

మదనకామేశ్వర లేహ్యం

బలవర్ధకమయినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, దుర్లక్షణము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని, కలిగించుటలో అప్రతిహతమయినది.

2 డెబ్బీలు చాలును.

30 తులముల డబ్బి రు 1-4-0 వి. పి. 0-7-0

(1) వి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదమహాలయ - పెరిదేపి - నెల్లూరుజిల్లా.

శ్రీ దుర్గాకళామందిరము, బెజవాడ.

1940 సం॥ జనవరి నెల 27-వ తేది శనివారం మొదలు

కుబేరా పిక్చర్సువారి క్రొత్త తెలుగు టాకీ

మైరావణ

MAHI RAVANA

గగ్గయ్య, రామిరెడ్డి, ఆర్. సుబ్రహ్మణ్యం, టి. రామకృష్ణశాస్త్రి, కాంచనమాల, సుబ్రహ్మణ్యకుమారి, వై. రాజు, జయగౌరి, వగైరా.

శ్రీపండితారాధ్యచరిత్ర

(శైవమత ప్రతిపాదకమగు ద్విపదకావ్యము)

పాల్కురికి సోమనారాధ్యకవి రచితము

ప్రాచీన ముద్రితాముద్రిత పుస్తకములను సమగ్రముగ పరిశీలించి, లేఖక ప్రమాదాదిదోషరహితముగా సంస్కరించి, చక్కని పాఠములను సమకూర్చి, అనేక పాఠభేదములతో సహా ప్రకటించియున్నాము. డా॥ చిలుకూరి నారాయణరావుగారు అనేకదినములు పాటుపడి దీని నిట్లు సంస్కరించినారు. క్రొనుపైజున పెద్దయక్షరములతో గ్లేజుకాగితములపై ముద్దుగ ముద్రింపబడినది. దీక్షా, పురాతన, వాద, మహిమ, పర్వతములను పంచ ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. శ్రీ నారాయణరావుగారు రచించిన అమూల్యమైన పెద్దపీఠికగూడగలదు. ఇంత నిర్దుష్టముగ నీ గ్రంథము నిదివరకెవ్వరును ప్రకటించలేదు. చక్కనిదైందు. వెల రూ. 5-0-0

వి. పి. ఖర్చులు 1-4-0 రైల్వేస్టేషన్ సమీపములోగలవారికి ఖర్చుతగ్గును.

ఆంధ్రగ్రంథమాల, తపాలపెట్టె నెం. 212 మదరాసు.

కాంగ్రెసు చరిత్ర

పట్టాభి శీతారామయ్యగారి యింగ్లీషు గ్రంథమునకు తెలుగు అనువాదము

ప్రతి 1 కి ధర రు. 2-8-0.

ఈ ప్రతులు ఆంధ్రపత్రిక ఏజెంట్లు అందరివద్దను దొరకును.

మేనేజరు:—ఆంధ్రగ్రంథమాల, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు.

విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన ఈ ఉత్తమోత్తమ నవలను గ్రంథరూపంగా ప్రకటించినాము. అమ్మకమునకు సిద్ధముగా నున్నది. ఆశాభంగం చెందకుండా ప్రతులకు వెంటనే ఆర్డర్లు ఇచ్చుకోవడం మంచిది. వెల 8 అణాలు మాత్రము—తపాలాఖర్చు వేరు.

ఆంధ్రగ్రంథమాల : : తపాలాపెట్టె 212 : : మద్రాసు.

కోల్పోయిన ధాతుపుష్టిని

తిర్గి సంపాదించుకొనుటెట్లు

కోల్పోయిన ధాతుపుష్టి, ఆరోగ్యము, యౌవనము బలము తిరిగి పొందుటకు వైద్యశాస్త్రములో అనేక సాధనములు తెలుపబడియున్నవి. జర్మనీలోని ప్రొఫెసర్ లాసేన్ గారిచే కనిపెట్టబడిన ఒకాసా అన్నిటికంటె శ్రేష్ఠమైనది. ఈ ఔషధము ప్రపంచమంతటను విస్తారముగ వాడబడుచున్నది.



గ్రంథుల పరిశోధనాఫలితముగ ఒకాసా తయారు చేయబడినది. మెదడు, శరీరములకు సంబంధించిన పుష్టి లోపములలో యిది అద్వితీయమైనది. ప్రకృతిధర్మముతోపాటు ఒకాసా దేహము విషయమై పని చేయును. పురుషులు ధాతుపుష్టి పొందుటకును, స్త్రీలు యౌవనము సౌకుమార్యము కలిగియుండుటకును ప్రపంచమున ఒకాసాను మించిన దేదియును లేదు.

బొమ్మలో చూపినదూదిరి, వరములు, గుండె, మెదడు, యింకా యితర ముఖ్యావయవములకు నుంచి బలమును కలుగజేయు దివ్యమైన బలప్రవర్తకాహారమువంటిది. ఈవిధముగా ఒకాసా నూతన శక్తితోత్సాహ మొసంగును. మంచి ఆరోగ్యము దేహపటుత్వము సమకూర్చును.

ఒకాసా వెంటనే మొదలుపెట్టుము

ప్రతిమందుల దుకాణములో కొనుము.

2 సైజులు: చిన్నది రు. 3/12/- పెద్దది రు. 10/-

దీనితో

క్రొత్త బలము

సంపాదించుకొనుము.

OKASA

వివరములకు:

మద్రాసు యేజన్సీ:—ఒకాసా కంపెనీ, లిమిటెడ్.

పోస్టు బాక్సు నెం. 295;
4-153, గ్రాండ్ వీధి, మద్రాసు.

No. 158.

శ్రేష్ఠమైన గడియారము



క్రొత్త ఫాన్సీల ఆకారము రు 3/8

మామూలు గడియారమును చూచి మోసపోకుడు. రు 9/- విలువగలిగి ప్రస్తుతము మాచే రు 3/8 కు మాత్రమే అమ్మబడుచున్నది.

వేలకొలదిమంది ఈగడియారమును మెచ్చుకొనిరి. 3 సంవత్సరములు గ్యారంటీ. 3 గడియారములు ఒకేసారి కొనిన పోస్టేజి ఉచితము.

MIDLAND WATCH Co.,
9-1A. Chintamoni Das Lane
Calcutta 23.

ఆర్యరసాయనశాల,
ధుర్వాల
ఆయుర్వేదౌషధములకునిలయము

నోటీసు

మదరాసు
హైకోర్టు న్యాయమూర్తులు

ఒరిజినల్ సైడు

ఒ. సి. నెంబరు 871 ఆఫ్ 1939

1918 వి ఇండియన్ కంపెనీస్ యాక్టుక్రింద ఎలియన్స్ కంపెనీ లిమిటెడ్ సమయమున.

పిటిషనరు: వి. పరసంగారావు.

పై కంపెనీకు సంబంధించి వారి నేయుటకు (Wind-up) జారీచేయబడిన పైపిటిషన్ 15-2-1940 నేడు వాయిదా వేయబడిన దని తెలియజేయనగునని. పిటిషనరు ఆత్మీయ తెలుపుటకొరకు పదుకు నేడు కోర్టు హాజరు కావచ్చును.

డి. పరసరాజు,
పిటిషనరు తరపు అడ్వొకేటు.

ఔషధములు.

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్.

శాస్త్రీయమైనట్టివి, రహస్యము లేనట్టివి ఔషధములకు పుట్టినిల్లు.

సిద్ధమకరధ్వజ

ఆయుర్వేద ఔషధములలో శ్రేష్ఠమైన రసాయనముగా ప్రసిద్ధిచెందియున్నది.

25 మాత్రలు రు. 5/-

నూరు రూపాయలకు తక్కువకాని ధరావత్తు కట్టగల ఏజంట్లు కావలెను.

డాక్టరు ఆచంట లక్ష్మీపతి,
బి. ఎ., ఎమ్. బి. అండ్ సి. ఎమ్.
మానేజింగు డైరెక్టరు, 43, హాకీసు రోడ్డు,
మౌంటు రోడ్డు, మదరాసు. No. 2.

ఫాన్సీ లివర్ రిస్టు వాచ్ రు. 2-12-0



చిన్నసైజు 5 సీలు గ్యారంటీ. సుంద్రని రకము, చదరము లేక వలచదరము ఖరీదు రు 2/12. శ్రేష్ఠమైనది రు 3/4 బంగారు వర్ణము గలది రు 3/8 శ్రేష్ఠమైనది రు 4/8. బొమ్మలో వున్నదూదిరి లేడీవాచ్ రు 6/0 రాళ్లతోకూడ గోల్డుగోల్డు వాచ్ రు 8/0 శ్రేష్ఠమైనది రు 10/, తపాలఖర్చుప్రత్యేకం. Pioneer Watch Co. (A. M.) P. B. No. 11428, Calcutta.

రైళ్లరాకపోకలు

మద్రాసు సెంట్రలుస్టేషను

బండ్లపేరు	వచ్చుట	బయలుదేరుట
కలకత్తా మెయిలు	రా. 7 45	ఉ. 8 0
గ్రాండ్‌ట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 6 0	రా. 6 40
మెయిల్ ప్యాసింజరు	రా. 9 20	ఉ. 10 00
కావేరి ప్యాసింజరు	మ. 12 40	మ. 2 00
కోయంబాటూరు మెయిలు	రా. 9 05	ఉ. 9 55
కోయంబాటూరు ఎక్స్‌ప్రెస్	ఉ. 9 40	రా. 5 20
బాలుచారు ప్యాసింజరు	ఉ. 9 25	రా. 8 35
రేణిగుంట ప్యాసింజరు	—	ఉ. 9 45
కడపటి ప్యాసింజరు	—	రా. 9 30
బెజ్వాడ మెయిలు	రా. 9 50	ఉ. 6 10
బెజ్వాడ ఎక్స్‌ప్రెస్	మ. 1 0	మ. 2 10
బెజ్వాడ ప్యాసింజరు	ఉ. 6 25	రా. 8 5
బెజ్వాడ ప్యాసింజరు	రా. 9 40	ఉ. 5 30
జోలార్పేటు ప్యాసింజరు	మ. 12 50	మ. 2 0
కాట్పాడి ప్యాసింజరు	రా. 5 30	—
అర్కోణం ప్యాసింజరు	రా. 6 26	—

యస్. ఐ. రైల్వే (సెంట్రలు)

మలబార్ ఎక్స్‌ప్రెస్	రా. 8 5	ఉ. 7 25
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 7 5	ఉ. 8 35

యస్. ఐ. ఆర్. (ఎగ్మూరుస్టేషను)

ఇండోసీలోను ఎక్స్‌ప్రె	రా. 9 0	ఉ. 5 30
పెద్దాపురం ప్యాసింజరు	ఉ. 7 30	రా. 7 5
కడలూరు ప్యాసింజరు	మ. 3 45	ఉ. 11 5
తిరువేంద్రం ఫాస్ట్ ప్యా॥	రా. 9 40	ఉ. 5 5
తిరుచినాపల్లి ఎక్స్‌ప్రె	రా. 10 15	ఉ. —
తిరుచినాపల్లి ఫా॥ ప్యా॥	— —	మ. 2 55

(కార్డులైను మీదుగ)

తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా. 8 15	ఉ. 7 5
పాలక్కాటు ఫా॥ ప్యా॥	ఉ. 11 35	మ. —
,, (నెం 25) ,,	—	ఉ. 7 50

యస్. ఐ. రైల్వే (బీచిస్టేషను)

కంటోన్మెంటు ప్యాసింజరు	ఉ. 6 17	ఉ. 9 1
,, ,,	మ. 1 30	సా. 1 38
,, ,,	సా. 5 56	రా. 8 44

ఆంధ్రదేశమున స్వాతంత్ర్యదినోత్సవము

నందిగామ

శ్రీమతి సూర్యదేవర విరాజ్యలక్ష్మమ్మ గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. శ్రీ గరికిపాటి కృష్ణమూర్తి, చాగర్లమూడి వెంకట్రామయ్య, వెల్లంకి విశ్వేశ్వరరావు, వాసిరెడ్డి నారాయణ, జి. రత్తమగార్లు ఉపన్యసించిరి.

పెనుగంచిప్రోలు, కొణకంచి, వేమూలపాడు మొదలైన గ్రామములయందు స్వాతంత్ర్యోత్సవములు జరిగినవి.

నారాయణవరం

నగరసంకీర్తనము, జాతీయపతాక వందనోత్సవము, బహిరంగసభలతో స్వాతంత్ర్య దినోత్సవము జరుపబడినట్లు శ్రీ సి. వి. రంగారెడ్డి గారు వ్రాయుచున్నారు.

కొత్తపల్లి, విలంబు పోలవరము, సురమర్లగ్రామములలో స్వాతంత్ర్య దినోత్సవములు జరిగెను.

బళ్లారి

26 తేది ఉదయము శ్రీ. టి. వెంకోబరావుగారి యాజమాన్యమున జాతీయ పతాక వందనోత్సవము జరిగెను. పట్టణ ప్రాముఖ్యులు యస్. మృత్యుంజయశాస్త్రిగారును హాజరైరి. సాయంత్రం శ్రీ. లక్ష్మీదేవిగారి యాజమాన్యమున పతాక వందనోత్సవము జరిగెను. డి. హెచ్. వెంకోబరావుగారు జాతీయ గీతమును పాడిరి. వి. యం. గిరి, హెచ్. సీతారామరెడ్డిగార్లు వరుసగా కన్నడము, తెనుగు భాషలలో ఉపన్యసించిరి.

ఎమ్మిగనూరులోను స్వాతంత్ర్య దినోత్సవము జరిగెను.

పెద్దకల కాట్టూరు;

ఈ గ్రామమున స్వాతంత్ర్య దినోత్సవము జరిగినది. శ్రీ. పెద్ద కన్నప్పచారి, శేషయ్య నాయుడు, భక్తవత్సలనాయుడు, దొరకణ్ణు అభేదానందగార్లు పన్యసించిరి.

చంద్రగిరి:

స్వాతంత్ర్య దినోత్సవము సందర్భమున జరిగిన సభలో శ్రీ. మన్నె శేషయ్యగారు ఉపన్యసించిరి. స్వాతంత్ర్య ప్రమాణము గైకొనబడెను.

నడవపల్లి

అమలాపురం తాలూకా నడవపల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం జరిగినది. శ్రీ బుద్ధరపు చినకామరాజుగారు జాతీయగీతములు పాడిరి. శ్రీ ఆకెళ్ల సూర్యప్రకాశంగారు సభకధ్యక్షతవహించిరి. శ్రీ కస్తూరి కృష్ణమూర్తిగారు ఉపన్యసించిరి.

మండపేట

26 తేది స్వాతంత్ర్య దినోత్సవము జరిగెను, శ్రీ వరసింహదేవర సత్యనారాయణగారి అధ్యక్షతను సభ జరిగినది. ప్రమాణ పత్రము గైకొనబడెను.

పెక్కలి

శ్రీ శిసల రామమూర్తిపంతులుగారు, అప్పారావుగారు స్వాతంత్ర్య దినోత్సవ సభలను, పెక్కలి, నాపడా, పెంటూరు, రాచిలంస, నందిగామ మొదలగు గ్రామములలో జరిపించిరి.

పాలకొండ

స్వాతంత్ర్య దినోత్సవము జరిగినది. టి. కేణుగోపాలరావుగారి అధ్యక్షతను సభ జరిగెను, లింగం నారాయణరావుగారు ఉపన్యసించిరి.

వీరఘట్టము

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ కె. రంగనాథంగారి అధ్యక్షతను జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ సభలో శ్రీ భోగిచిన్నయ్య, టి. రామగోపాలంగార్లుపన్యసించిరి.

కంతేరు

26 తేది స్వాతంత్ర్యదినోత్సవం జరిగినది. శ్రీ వాసిరెడ్డి బుచ్చినాయుడుగారు సభకు అధ్యక్షత వహించిరి.

జమ్మలమడుగు

శ్రీ వెంకయ్యగారి అధ్యక్షతక్రింద స్వాతంత్ర్యదినోత్సవసభ జరిగినది. బి. రామశాస్త్రిగారుపన్యసించిరి. స్వాతంత్ర్యప్రమాణములో "సత్యము తప్పక నూలు వడకెదము" అను మాటలు చాలామంది పలుకలేదు.

లక్ష్మీనరసుపేట

విశాఖపట్టణం జిల్లా లక్ష్మీనరసుపేటలో స్వాతంత్ర్యదినోత్సవం జరిగింది. శ్రీ. కాకిలేళ్ళనాథపాణిగ్రాహిగారు సభకధ్యక్షత వహించిరి. శ్రీ పూజ్జరామమూర్తి, గుడ్లరమణయ్యగార్లు ఉపన్యసించిరి.

తిరుపతి

తిరుపతి, జనవరి 27:—

తిరుపతిలో నిన్నటిదినం స్వాతంత్ర్యోత్సవము జరుపబడినది. మధ్యాహ్నం శ్రీ యం. శ్రీనివాసాచార్లు తనయింటిముందర జాతీయపతాకమును స్థాపించిరి. కాంగ్రెసువాలంటీర్లు కాంగ్రెసుకమిటీ ప్రెసిడెంటు శ్రీ రాజా జగన్నాథరావుగారు సాయంకాలం జాతీయగీతములు పాడుచూ నగరమంతర్తనము గావించిరి. సాయంకాలం 6 ఘంటలకు బ్యాంకీథియేటరునందు శ్రీ ఎం. యం. వెంకటాచార్లు అధ్యక్షతక్రింద బహిరంగ సభ జరిగినది. ఈ సభలో సభ్యులు స్వాతంత్ర్య దినప్రణాళికను ప్రతిజ్ఞ చేసుకొనిరి.

(స్వ. వి.)

బరంపురం

బరంపురం, జనవరి 27:—

"స్వాతంత్ర్య భారతకీ జై" అను జైజైధ్వానములతో కాంగ్రెస్ అభిమానులు, విద్యార్థులు పెద్దఊరేగింపు ఉత్సవము జరిపారు. కాలేజీ-హైస్కూలు విద్యార్థులు చాలామంది యిందు పాల్గొన్నట్లును, హైస్కూలువద్ద కొంతవరకు అల్లరిమూకా జరుగుచున్నదని పోలీసుపహారాయం సహితం కోరబడినట్లును తెలియుచున్నది.

ఆనాడు సాయంత్రము 5-30 గంటలకు సమాజహాలులో శ్రీ ఉన్నం రాములింగం పంతులు గారి అధ్యక్షతను సభ జరిగెను.

నిన్న ఉదయము 8 గంటలకు సరండి గ్రామవాస్తవ్యులు పతాకోత్సవము శ్రీయుత విశ్వనాథదాసుగారి యాజమాన్యమున జరిపిరి.

(స్వ. వి.)

అనకాపల్లి

అనకాపల్లి, జనవరి 27:—

నిన్న శ్రీ అన్నదాన సమాజపు ఆవరణలో శ్రీయుత కొలేటి వెంకట్రాయుగారిచే పతాకవందనోత్సవము జరుపబడెను. సాయంత్రం బహిరంగసభలో స్వాతంత్ర్య ప్రమాణము గైకొనబడెను. (ఉ. వి.)

ఇడుపులపాడు

26-1-40 వ తేదీన స్వాతంత్ర్యదినోత్సవము ఇడుపులపాడు గ్రామ కాంగ్రెసు సంఘమువారి తరపునను, బాపట్ల తాలూకా రైతు సంఘము తరపునను అతివైభవముగా జరుపబడెను.

సభకు జనాబ్ గౌస్‌బేగ్ సాహెబుగారు అధ్యక్షతవహించిరి.

సభ ముగిసిన పిమ్మట రాజకీయ జ్ఞానములేని ప్రజలకు తెలియునట్లుగానున్న, యుద్ధము ప్రారంభమైన నాటినుండి మన భారతదేశ స్థితిగతులు యే రీతిగా నుండినది చాలా యుక్తరీతిని కన్నులకు కట్టినట్లుగా కన్పించునదిగనుస్వాతంత్ర్య సమరమను నాటకము శ్రీ అబ్బరాజు రంగారావుగారిచే రచింపబడి యువజన సంఘమువారిచే ప్రదర్శింపబడెను. (ఉ. వి)

పుత్తూరు

పుత్తూరు, జనవరి 27:—

నిన్న సాయంత్రము మహాత్మాగాంధీ, పండిత జవహర్‌లాల్ నెహ్రూ, బాబు సుభాషచంద్రబోసుగార్ల పటములతో మిక్కిలి వైభవముతో పురమెరవణి గావించిరి.

పిమ్మట శ్రీ సుబ్రహ్మణ్యస్వాములవారి అలయము ముంగల మహారాజరాజేశ్రీ యిలింద్రం పట్టాభి రామయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ గావింపబడెను. మద్రాసు శ్రీ వెంకట్రామయ్యగారు శ్రీ సి. నారాయణస్వామిశెట్టిగారు, కద్దరు, నిర్మాణ కార్యక్రమముల గురించి ఉపన్యసించిరి.

(స్వ. వి.)

రాజంపేట

రాజంపేట, జనవరి 28:—

ఈ నగరమున కాంగ్రెసు సంఘము వారిచే నిన్న జాతీయ పతాకములతోడను, జాతీయ కాంగ్రెసు గీతములతోడను ఈపురమునందు భజనలు గావించి సమీపమునున్న మూచివారిపల్లి మున్నగు గ్రామములకెల్లి పూలేసింపులు పట్టిరి. దినమంతయు అంగళ్లు మూయబడెను.

బహిరంగసభలు జరిగెను. వి. ఆర్. సత్యనారాయణగారు స్వాతంత్ర్యదినోత్సవమును గురించి ఉపన్యసించిరి. శ్రీ సుత్తా వెంకటరామనాయుడుగారు స్వాతంత్ర్యదిన ప్రమాణపత్రము పఠించిరి. సభలో కొందరు స్వాతంత్ర్యాభిలాషులు చేతులెత్తి జేజేలుపెట్టిరి. పిదప పెద్ది రెడ్డిగారు ఉత్సాహముతో మంత్రుల రాజీనామా, సత్యాగ్రహము, స్వాతంత్ర్యమును గూర్చి యుపన్యసించిరి. చివర ఎస్. సత్యనారాయణగారి సత్యాగ్రహ వాక్యములతో సభముగిసెను.

(స్వ. వి.)

మధ్యరాష్ట్రములో స్వాతంత్ర్యదినం

నాగపూరు, జనవరి 28;—

మధ్యరాష్ట్రంలో అన్నితావులలోను స్వాతంత్ర్యదినసభలు జరిగాయి. రాయ్‌పూరులో రవిశంకర శుక్లాగారి అధ్యక్షతక్రింద సభజరిగింది.

(ఆ. ప్రె.)

సి ఎఫ్. ఆండ్రూసుగారి అస్వస్థత

కలకత్తా, జనవరి 28:—

సి. ఎఫ్. ఆండ్రూసుగారికి అస్వస్థత గావున్నందున వారు శాంతినికేతనం నుండి నిన్న సాయంకాలం వచ్చారు, వెంటనే ప్రెసిడెన్సీ జనరలు హాస్పిటలులో చేరారు. (ఆ. ప్రె)

న్యూయార్కునగరంలో భారతదేశ స్వాతంత్ర్యదినం

పాట్నా, జనవరి 28:—

"అమెరికా సంయుక్త రాష్ట్రాలలో న్యూయార్కులో యిండియనులవేగులవారు స్వాతంత్ర్యదినసభను జరిపారు" అని ఆలీసువారు అధ్యక్షుడు రాజేంద్రప్రసాదగారికి తంతి వార్తను పంపారు.

లండనునుంచి కృష్ణమీననుగారు స్వాతంత్ర్యదినసందేశమును పంపుట

స్వాతంత్ర్యదినసభలో దీని చదువవలెనని కోరుతూ లండనునుంచి కృష్ణమీనన గారు గాంధీంద్ర ప్రసాదుగారికి తంతిద్వారా ఒక సందేశమును పంపారు. "భారతదేశం 35 కోట్లమంది ప్రజలు సరాధీనులుగా వుండాలి కాంగ్రెసు ప్రపంచంలో శాంతిస్థాపనకు యేర్పడవలెను-అని దీనిలో వుంది. (యు. ప్రె.)

ఇతర గ్రామములు

మాచినేనిపాలెం, పెనుగంచిప్రోలు, నర్సాయపాలెం, జేజేటిపాడు, ఈమని, నుద్దిగాల, పిన్నాగు, పల్లవానిపాలెం, కాపవరం, వాలమర్రు, కొమ్మూరి కాల, వేడంగిపాలెం, ఎలమంచిలి, పాలకొల్లు, చించినాడ, మొగలతుర్రు, కొప్పర్రు, లంకలకోడేరు, శివదేవునిచిక్కాల, లంకలకోడేరు, చింతపర్రు, గుమ్మలూరు, రావులపాలెం, మంగళాపురం, నూకలవారిపాలెం, చల్లపల్లి, వడుపుకొరుగు, వెలువోలు, చినకళ్లేపల్లి, వేములపల్లి, కొక్కిలిగడ్డ, పెదప్రోలు, కప్తానుపాలెం, నాగాయితిప్ప, అవనిగడ్డ, కోడూరు, కొత్తపాలెం, కాజ, బుచ్చిరెడ్డిపాలెం, భీమునిపట్నం, త్యాజంపూడి, పెద్దవడుగూరు, రాజోలు, నడుపూడి. పెనమకూరు, వీరవల్లి, అయినాపురం, పేరూరు, గురిమెళ్ల, చాగలమర్రి, హోసపేట, డిమిలి, పల్లచాడు, పెదవందినాడు, నాగు పాడు అనాతవరం, పెనుకొండ, కెట్టిపల్లి, బుక్కపట్టణం, నెల్లిమర్ల, ఉరుటూరు, అనంతపురం, కొల్లూరు, నేలంబల్లా మాచినాయకనపల్లి, ఆలమూరు ఫిర్కాలో ఎనిమిదిగ్రామములు, జగ్గయ్యపేట, కొణకంచి, చెలగదుర్రు, బద్వేలు, యానాల, తాటిపర్తి, పొదిలి, రాజపూడి, చేసులపూడి, పాశర్లపూడిలంక, పార్వతీపురం, కంబాలగూడెం, గోపేశ్వరపురపల్లి, ఓదులపాలెపల్లె, మామవరం, తక్కిలపూడి, కౌరుమంచి, కమలూరు, మని, పల్లిపూడి, చిలకలూరిపేట, రామచంద్రపురం, భట్టిప్రోలు, వెల్లటూరు, కనగాల, గోవాడ, లోపూడి, నర్సాపురం, పెదపూడి, పాలపర్రు, ఇంకిపాడు, బ్రాహ్మణకోడూరు, అమ్మనబ్రోలు, కొత్తపట్టం, గోలేరు, ఉలవపాడు, పొదిలిపట్టపల్లి, చియ్యేపాడు, ధర్మవరం, కొర్వేటి నగరం, కుద్దరూరు, నగరి, ఆదవాని, యెమ్మిగనూరు, జమ్మలమడుగు. కోరాపుట్టి, పులిసిండి, చిర్రాపూరు, నుద్దిగాల, అవంతిపురం, పుల్లంపేట, పులిచెర్ల, గ్రామములు.

కృష్ణాజిల్లాబోర్డుఎన్నికలు

గోపాలరెడ్డిగారి సంచారము.

నుడివాడ, జనవరి 27:—

శ్రీ గోపాలరెడ్డిగారు యీ పుదమం దుగ్గిరాల బలరామకృష్ణయ్య, కాట్రగడ్డ మురుమూరు సురరాజు గార్లతో తిమిరిశ, లింగవరం, జనార్దనపురం, పెదలింగాలగ్రామములను జూచి జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకే ఓట్లనొసంగవలసినదిగ ఓటర్ల నుద్బోధించిరి. ఓటర్లు కాంగ్రెసుపట్ల అమితోత్సాహమును జూపుచున్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారు యిచ్చటనుండి పెదపాలపర్రునకు వెడలిరి. అచ్చటనుండి గుడ్లవల్లేరు ఫిర్కా గ్రామములను జూచి బందరు, దివి తాలూకా గ్రామములకు వెడలెదరు. (స్వ. వి.)

బెజవాడ మునిసిపలు కౌన్సిలు

బెజవాడ, జనవరి 26:—

బెజవాడ మునిసిపలు కౌన్సిలువారు మునిసిపల్ ఆఫీసునందు సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను సమావేశమై 1940-41 సం॥ బడ్జెటును అంగీకరించిరి. తరువాత వైస్ చైర్మన్ పోతిని గణపతిరావుపాత్రుడుగారు తాను మునిసిపాలిటికి బాకివున్న పందొమ్మిది వందలు రద్దుచేయవలసినదిగా వచ్చిన అర్జీ అంగీకరించబడెను. తరువాత రోడ్డు సెండర్లు అంగీకరించబడెను. బడ్జెటును గురించి చాలా సవరణలు రాబడి అవి అన్నియు తోసివేయబడెను.

ది విజయవాడ రేటుపేయర్సు ఎసోసియేషను వారు సమావేశమై, బెజవాడ మునిసిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయపదవికి గావింపబడిన నియోజకవర్గమునకు అపాయంటుమెంటుగ మిటీవారి చర్యను నిరసించుచు, గవర్నమెంటును తగిన చర్య తీసుకోవలసినదిగా కోరుచు, తీర్మానించిరి. (స్వ. వి.)

భద్రాచలము

రాజమహేంద్రవరము, జనవరి 27:—

రాజమహేంద్రవర న్యాయవాదులగు శ్రీ మిత్తింటి నరసింహమూర్తిగారు 24 వ తేదిని, భద్రాచలములో, వార్ధా స్కీమును గురించి మాట్లాడించిరి. సబు కలెక్టరుగారగు హెచ్, సి. యం మార్క్‌ల గిజ్‌గారు అధ్యక్షత వహించిరి. (స్వ. వి.)

దాము సుబ్బారావుగారి ఎరస్టు

రాజమహేంద్రవరము, జనవరి 27:—

స్థానిక యం. యస్. యం. రైల్వేలో కోషెడ్డులో ఎఫ్ రెంటిసుగా పని చేయుచున్న శ్రీ దాము సుబ్బారావుగారిని, మదరాసు సి. ఐ. డి. పోలీసువారు, అశాస్త్రీయమగు కరపత్రములను పంచిపెట్టెనని నేరముపై నిన్న రాజమండ్రి బజారులో ఎరస్టుచేసిరి. (స్వ. వి.)

మలికిపురం పంచాయతిబోర్డు అధ్యక్షుని ఎన్నిక

మలికిపురం, జనవరి 28:—

రాజోలు తాలూకా, మలికిపురం గ్రామము పంచాయితీబోర్డు ప్రెసిడెంటు ఎన్నిక, డి 25 తేదీన జరుపబడెను.

శ్రీ కుసాధరాజు సీతారామరాజుగారు ప్రెసిడెంటుగ ఎన్నుకొనబడిరి. (ఉ. వి.)

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు సంఘము

ఏలూరు, జనవరి 28:—

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘ సాధారణ సభ్యసమావేశము 6-2-40 తేదీ సాయంకాలం 2 గంటలకు తాడేపల్లి గూడెములో ట్రావెలర్స్ బంగళాలో జరుగును. అని ప్రధాన కార్యదర్శి భూపతిరాజు బాపిరాజుగారు వ్రాయుచున్నారు.

కొల్లు, చించినాడ, మొగలతుర్రు, కొప్పర్రు, లంకలకోడేరు, శివదేవునిచిక్కాల, లంకలకోడేరు, చింతపర్రు, గుమ్మలూరు, రావులపాలెం, మంగళాపురం, నూకలవారిపాలెం, చల్లపల్లి, వడుపుకొరుగు, వెలువోలు, చినకళ్లేపల్లి, వేములపల్లి, కొక్కిలిగడ్డ, పెదప్రోలు, కప్తానుపాలెం, నాగాయితిప్ప, అవనిగడ్డ, కోడూరు, కొత్తపాలెం, కాజ, బుచ్చిరెడ్డిపాలెం, భీమునిపట్నం, త్యాజంపూడి, పెద్దవడుగూరు, రాజోలు, నడుపూడి. పెనమకూరు, వీరవల్లి, అయినాపురం, పేరూరు, గురిమెళ్ల, చాగలమర్రి, హోసపేట, డిమిలి, పల్లచాడు, పెదవందినాడు, నాగు పాడు అనాతవరం, పెనుకొండ, కెట్టిపల్లి, బుక్కపట్టణం, నెల్లిమర్ల, ఉరుటూరు, అనంతపురం, కొల్లూరు, నేలంబల్లా మాచినాయకనపల్లి, ఆలమూరు ఫిర్కాలో ఎనిమిదిగ్రామములు, జగ్గయ్యపేట, కొణకంచి, చెలగదుర్రు, బద్వేలు, యానాల, తాటిపర్తి, పొదిలి, రాజపూడి, చేసులపూడి, పాశర్లపూడిలంక, పార్వతీపురం, కంబాలగూడెం, గోపేశ్వరపురపల్లి, ఓదులపాలెపల్లె, మామవరం, తక్కిలపూడి, కౌరుమంచి, కమలూరు, మని, పల్లిపూడి, చిలకలూరిపేట, రామచంద్రపురం, భట్టిప్రోలు, వెల్లటూరు, కనగాల, గోవాడ, లోపూడి, నర్సాపురం, పెదపూడి, పాలపర్రు, ఇంకిపాడు, బ్రాహ్మణకోడూరు, అమ్మనబ్రోలు, కొత్తపట్టం, గోలేరు, ఉలవపాడు, పొదిలిపట్టపల్లి, చియ్యేపాడు, ధర్మవరం, కొర్వేటినగరం, కుద్దరూరు, నగరి, ఆదవాని, యెమ్మిగనూరు, జమ్మలమడుగు. కోరాపుట్టి, పులిసిండి, చిర్రాపూరు, నుద్దిగాల, అవంతిపురం, పుల్లంపేట, పులిచెర్ల గ్రామములు.

ఆసవారిష్టములకు లైసెన్సు పద్ధతి

కొవ్వూరు తాలూకా ఆయుర్వేద వైద్యసంఘము అసమ్మతి

నిడదవోలు, జనవరి 27:—

నిన్నమధ్యాహ్నము 4 గంటలకు శ్రీరామకృష్ణ ఆయుర్వేదవైద్యశాలయందు డా॥ అజ్జరపు సూర్యనారాయణేశ్వరరావుగారి అధ్యక్షతాధిపత్యమున సమావేశమైన కార్యనిర్వాహకవర్గసభలో నీక్రింది తీర్మానము లామోదింపబడినవి.

1. 1940 సం॥ జనవరి 9వ తేదిని వెలువడిన గెజటు పబ్లికేషనునందు ప్రొహిబిషన్ ఆక్టు అమలునందున్న జిల్లాలలో ఆసవారిష్టములకు లయిసెన్సు పొందవలసినదిగా మద్రాసు గవర్నమెంటువారు చేసిన ప్రకటనకు ఈసభవారు తీవ్రమగు అసమ్మతిని దెల్పుచు వెంటనే సదరు ప్రకటనను రద్దుపరచవలసినదిగా యీసభవారు కోరుచున్నారు.

2. అట్లు తొలగించనియెడల అవసరమగునో ఆంధ్రఆయుర్వేద వయిద్యమండలివారు ఇచ్చు కార్యక్రమమునకు సంసిద్ధులై యుంటిమని యీ సభవారు తీర్మానించుచున్నారు.

3. రాబోవు ఫిబ్రవరి 10వ తేదిని జనరల్ బాడీ మీటింగు నిడదవోలుతాణా బంగాళాలో మధ్యాహ్నము 12 గంటలకు జరిగించుటకు, తీర్మానించడమైనది. (స్వ. వి.)

ఆంధ్ర ఛాంపియన్‌షిప్ పందెము

గుంటూరు, జనవరి 26:—

నిన్నటిసాయంత్రం టెన్నిసు డబుల్సులో ఫైనల్సు ఆడిరి. అందులో యం. ఆర్. అప్పారావు, భుజంగరావు కలసి, టి. ఏ. రామారావు, కె. యస్. శాస్త్రిని ఓడించిరి. 6-2; 3-6;6-2; 10-8.

టెన్నిసు సింగిల్సు ఫైనల్సు

యం. భుజంగరావు, యం. జానకిరామయ్యను ఓడించెను. 6-4; 6-1; 6-2. (స్వ. వి.)

ముమ్మిడివరం పంచాయతీబోర్డు అధ్యక్షుని ఎన్నిక

ముమ్మిడివరం, జనవరి 27:—

అమలాపురం తాలూకా ముమ్మిడివరం పంచాయతీబోర్డు అధ్యక్షుని ఎన్నిక 24 తేదిన జరుపబడి శ్రీ గోరింట వెంకట్రాజుగారిని ప్రెసిడెంటుగా ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి. (ఉ. వి)

రాంఘరు కాంగ్రెసు ప్రతినిధులు

కొవ్వూరునుండి కాంగ్రెసు ప్రతినిధులు

కొవ్వూరు, జనవరి 26:—

రాంఘర్ కాంగ్రెసుకు ఈ నియోజకవర్గమునుండి యెన్నుకొనబడవలసిన యిద్దరు ప్రతినిధుల యొక్కయు ఎన్నిక మొన్న జరిగెను. నిన్న ఫలితములు ప్రకటింపబడెను. శ్రీయుత అల్లూరి బాపన్నగారును, కొండాయగూడెం జమీందారు శ్రీ పెండ్యాల రామచంద్ర వెంకటకృష్ణరంగారావుగారును ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

కైకలూరునుండి రామఘరు కాంగ్రెసు ప్రతినిధి యెన్నిక

ఈ నెల 24 వ తేదీన జరుగవలసిన కైకలూరు తాలూకా నియోజకవర్గపు రామఘర్ కాంగ్రెసు ప్రతినిధి అదనపు స్థానపు యెన్నిక 3-2-1940 తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి 12 గంటలవరకు సాయంత్రం 2 గంటల నుండి 6 గంటలవరకును జరుగును. కానకైకలూరు తాలూకా ప్రాథమిక కాంగ్రెసు సభ్యులెల్లరు గమనింప ప్రార్థితులు. అని తూ. కృ. జిల్లా కాంగ్రెసు సంఘమువారు తెలుపుచున్నారు.

గుంటూరు జిల్లానుండి రామఘర్ ప్రతినిధులు

తెనాలి, జనవరి 28:—

1. పోకూరి బుచ్చయ్యనాయుడు ఎం.ఎల్.ఎ. (ఒంగోలు) 2. సుంకర వెంకటసుబ్బారెడ్డి (చిలకలూరిపేట) 3 వెలువోలు సీతారామయ్యచౌదరి (నం॥ కాం॥ కార్యదర్శి) చిలకలూరిపేట 4. డా॥ అమంచర్ల శేషాచలపతిరావు (గుంటూరు) 5. పిడుగు రామదాసు (గుంటూరు) 6. పిన్నమనేని సూరయ్య (గుంటూరు) 7. మేడూరు నాగేశ్వరరావు (గుంటూరు) 8. మంగళాపురపు దక్షిణామూర్తి (చీరాల) 9, ఎండూరు శ్రీరాములు (బాపట్ల) 10. వెనిగళ్ల సత్యనారాయణ (తెనాలి) 11. మంతెన రామరాజు (రేపల్లె) 12. సుళ్లపల్లి ఆదినారాయణ (అమ్మనబ్రోలు) 13. వెల్లబాటి రామయ్య (అద్దంకి) గార్లు ఎన్నుకోబడిరి.

ఎన్నికలలో అభ్యంతరములు

తెనాలి తాలూకాలోను గుర్జిరాల సర్కిల్‌లోని ఎన్నికను గురించి రేపల్లెతాలూకాలో 7 వ నియోజకవర్గమునుగురించి, ఒంగోలుతాలూకాలో అమ్మనబ్రోసు అద్దంకి సర్కిళ్లనుండి అభ్యంతర పిటిషనులు అపీలు కమిటికి దాఖలు జేయబడినవి. తిరిగి ఎన్నికలు జరుపబడునని తెలియుచున్నది. (స్వ. వి.)

పశ్చిమగోదావరిజిల్లా ప్రతినిధులు

పశ్చిమగోదావరిజిల్లా, తణుకు పెదవలివేయోజకవర్గంవారు రామఘర్ కాంగ్రెసుకు ప్రతినిధులుగా నీక్రిందివారిని ఎన్నుకొన్నారు. శ్రీ జంధ్యాల ప్రకాశరావు తణుకు శ్రీ జనాబ్ మహమ్మద్‌గౌస్ మొహిద్దీన్ సాహెబు తణుకు.

(ఉ. వి.)

నెల్లూరునుండి కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలు

నెల్లూరు, జనవరి 27:—

నెల్లూరుజిల్లానుండి రామఘర్ కాంగ్రెసుకు 15 స్థానములు కలవు. వాటిలో 11 కు పోటీ లేకుండా ఎన్నుకొనబడిరి. పోటీ కల మిగతా నాలుగుస్థానములకు ఎన్నికలు జరిగి నేడు ఎన్నికాధికారి ఓట్లను లెక్కించిరి. ఆ స్థానములకి క్రిందివా రెన్నుకొనబడిరి.

శ్రీ గోపాలరెడ్డిగారు ఎన్నుకొనిరి.

జెన్నెలకంటి రాఘవయ్య, యానాటి వెంకటరెడ్డిగారు, కందుకూరు మిట్టపల్లి రాధాకృష్ణయ్యగార్లు అధికసంఖ్యాకులచే ఎన్నుకోబడిరి.

(స్వ. వి.)

రాంఘర్ డెలిగేట్ల బాలట్ పెట్టెలు పోవుట

భీమవరం, జనవరి 27—

రాంఘర్ డెలిగేట్ల ఎన్నికలు మొన్నటిరోజున జరిగినవి. బాలట్ పెట్టెలు క్రమప్రకారం భీమవరం తాలూకా కాంగ్రెసు ఆఫీసుకు మొన్న రాత్రికే చేర్చబడినవి. నిన్న స్వాతంత్ర్యదినం అవడంవల్ల ఓట్లు లెక్కించుటకు ఈనాటికి పాయిదా వేశారు. గతరాత్రి పెట్టెలుగల గదిని ఎన్నికకు నిలబడిన అభ్యర్థులు, అభ్యర్థుల తాలూకు వ్యక్తులు కాపలాకోసం అక్కడ పగటివున్నారు. మొత్తం 12 పెట్టెలు; ఆ పెట్టెలనుండి ఒక సంచిలోను, 7 మరియొక సంచిలోను వేసి కట్టి కట్టి పుంచినారట. రాత్రి 8 గంటల ప్రాంతములయందు అయిదు పెట్టెలగల సంచిని ఎవరో దొంగిలించినారట. తిరిగి ఈపెట్టెలు గల సంచిని తీసుకుపోవుటకు ప్రయత్నం చేసినసమయమందు అక్కడున్నవారిలో ఎవరికో మెలకువ వచ్చినందున, రెండవది పోనట్టున్నూ తెలుస్తున్నది. జువ్వలపాలెం కాళ్లకూరు, కాళ్ల అయి భీమవరం, కోరుకొల్లు ఈ అయిదు గ్రామముల పెట్టెలు పోయినవి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్య నిర్వాహక సభ్యులున్ను, పశ్చిమగోదావరిజిల్లా ఎలెక్షనుఆఫీసరున్ను అయిన శ్రీ భూపతిరాజు రామమూర్తిరాజుగారు దీనినిగూర్చి విచారణ చేస్తున్నారు.

(స్వ. వి.)

చిక్కులేని ఆలోచన

విజయత్వమునకు రహస్యమైన కారణము!

ఈగుమాస్తా తన కంపెనీకి పేలకాది రూపాయలు లాభము కలుగజేసెను...





తీర్థపుసుటకు సంబంధించిన అవయవములు, పెందడు ఈ రెండు రెక్కల పరములతోనే, రక్తకణములతోనే నిండియున్నవి. మా ఈనాస్ ఎక్కువ శ్రమయైన, శిత్తేరయిన చుచుకొనగా పెక్కను మా పెందడు పాడవ్యర్థము గలిగియుండకాలదు. ఈనాస్ "ఫ్రూట్ సాల్ట్" విష పదార్థములను బయటికి త్రోసి, అవయవములు యథా ప్రకారముగా పని చేయుటకు తేలు చురుకైన బుద్ధిని కలుగ చేయును.

ఈనాస్
"ఫ్రూట్ సాల్ట్"

ఈనాస్ "ఫ్రూట్ సాల్ట్" గాలి జొరకుండ లేయు సీసాలలో అమ్ముట తలుగల పేపాలలో అమ్ముట చేత మూత తీసినను పెడిపోకుండ క్రొత్తదాగనే వుండును. డబ్బాలలో ఎప్పుడూ అమ్ముట లేదు. అన్నపైజాలు నాలుగు అణాలు మాత్రమే.



స్త్రీలకు సమానహక్కులు, స్వాతంత్ర్యము

బేగమ్ హమీదాలీ సతి ఉద్బోధము

అ. భా. మహిళాసభలో ఉపన్యాసములు

అలహాబాదు, జనవరి 27:—

అన్ని రాజకీయాభిప్రాయములు కలవారితోడనూ, అన్ని తరగతులవారితోనూ, దీనకార్మిక స్త్రీలతోను, హరిజనస్త్రీలతోను పరిచయము చేసుకొని వారి యిబ్బందులను నివారింప ప్రయత్నింపవలెనని అఖిలభారత మహిళాసభలో నధ్యక్షతవహించుచు బేగమ్ హమీదాలీసతి చెప్పెను. స్త్రీల నిరక్షరాస్యతను తొలగింపవలెన నియు, విచక్షణలేకుండ నందరి స్త్రీలకు సేవ చేయవలెననియు ఆమె కోరెను.

సభ అలహాబాదు విశ్వవిద్యాలయ సెనేటు భవనమునందు జరిగెను. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సతి అధ్యక్షోపన్యాస మొసంగెను. సభకు గాంధి మహాత్ముడు, శ్రీమతి కస్తూరీ బాయ్ గాంధి, రవీంద్రనాథ ఠాగూర్, డా॥ రాజేంద్ర ప్రసాదు మున్నగు పెద్ద లనేకులు సందేశము లంపిరి.

స్త్రీ లందరికిని మహిళాసభవారు సేవచేయవలసినచో హిందూస్థానీ భాష నేర్చుకొనుట అత్యావశ్యకమనియు, ఈ భాషను ఉర్దూ లిపిలోగాని, నాగరి లిపిలోగాని నేర్చుకొనవచ్చునని యు ఆమె చెప్పెను.

ప్రపంచస్త్రీలందరు ఒక్క ఉద్దేశ్యముతో పనిచేయుటకు బిరోపాఖండమునం నేర్పరుపబడిన కమిటీవిషయమై ప్రస్తావించుచు (లెయిసన్ కమిటీ) ఈసభయెదల జనీవామంత్రులకును అమెరిక, ఫ్రాంసు మున్నగు అనేక దేశములవారికిని అభిమానము కలదనియు ప్రపంచశాంతి నెలకొల్పుట కందరును గాంధిమహాత్ముని పై ఆశలు పెట్టుకొని యుండిరనియు ఆమె చెప్పెను. సదరు లెయిసన్ కమిటీ వివిధదేశములందలి స్త్రీల న్యాయసమ్మతమగు హక్కులవిషయము విచారించి లోపములను సవరించునని ఆమె చెప్పెను. శాసనసభలలో సభ్యులుగా స్త్రీలున్నను భారతదేశమునందు స్త్రీలకు యెక్కువహక్కులు సంక్రమింపకపోయెనని ఆమె చెప్పెను. స్త్రీని స్వతంత్రురాలుగానూ, సమాన భాగస్తురాలుగాను చూచినప్పుడే ఆమెకు ఉన్నతి చేకూరెననియు స్త్రీలకు తగినహక్కు లాసంగినగాని భారత దేశమునకు స్వరాజ్యము చేకూరదనియు ఆమె చెప్పెను. స్త్రీలకు హక్కు లివ్వవలసినదని ఆమె తనభారత సోదరులను కోరెను.

యుద్ధము ప్రారంభ మయినప్పటినుండియు, ప్రపంచములో నేర్పడిన అనిశ్చితత్వము, ఘోరమారణాస్త్ర ప్రయోగములను గూర్చి ఆమె వివరించి భారతదేశము విషయమై ఆంగ్లేయులు తమ ఉద్దేశ్యములను ప్రకటింపవలెనని కోరెను.

కాంగ్రెస్ మంత్రుల రాజీనామా

అధికారములో నుండగా కాంగ్రెస్ మంత్రులు దేశాభివృద్ధికిగాను, చేసిన కృషిని ఆమె ప్రశంసించి కాంగ్రెసు మంత్రుల పరిపాలనవలన భారతీయులు తమ్ముదాను పరిపాలించుకొనుటకు తగియున్నారని ఋజువయ్యెనని ఆమె చెప్పెను. రెండు దేశములకు రాజీ కుదుర్చుటకల నాయకులను తాము నమ్మి, ఓరిమితో వేచియుండవలెననియు, ఈ విషయ సమయమున స్త్రీలందరును ఏకమత్యము కలిగియుండి దేశహితమునే ప్రధానలక్ష్యముగా నెంచవలెనని ఆమె చెప్పెను.

శ్రీమతి విజయలక్ష్మి ఆహ్వానోపన్యాసము

అన్యోన్య సహనభావముపై నాధారపడుచుండెడి సత్భావమును వివిధ మతములవారి మధ్య నేర్పరుపవలెనని ప్రతినిధులు నాహ్వానించుచు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సతి చెప్పెను. ప్రజలలో పౌరస్వత్వభావమును వృద్ధిచేయవలెననియు, ఇందుకై సహన మవసరమనియు ఆమె చెప్పెను. ప్రత్యేక నియోజకవర్గములను ఆమె తీవ్రముగా ఖండించి, ఈ ప్రత్యేకత్వమున్నవరకు పరస్పర అవిశ్వాసము, అపనమ్మకము చెలరేగుచుండునని ఆమె చెప్పెను.

నేమల్ ప్లానింగు కమిటీయొక్క స్త్రీల ఉపసంఘము రాణీలక్ష్మీబాయ్‌రాజే వారి అధ్యక్షతను చాల ఉపయోగకరమగుపని చేసియుండెననియూ, నికేదిక త్వరలో వెలువడుననియు ఆమె చెప్పెను. సదరు కమిటీవారు సాంఘిక, ఆర్థిక, న్యాయసంబంధమగు విషయములయందు స్త్రీలకగు యిబ్బందులను విచారించి ప్రతిక్రియలు చూపిరని ఆమె చెప్పెను.

సభవారికిని స్త్రీ జనసామాన్యమునకును సంబంధము లేకుండెననియు, సభవారు కార్మికస్త్రీల విషయము, దీనస్త్రీల విషయము, హరిజన స్త్రీల విషయము శ్రద్ధవహించి పనిచేయవలెననియు ఆమె చెప్పెను. స్త్రీలకు విద్యచెప్పుట, గ్రామాభివృద్ధి మొదలగు పనులలో స్త్రీల అభిరుచి కలుగజేసికొనవలెనని ఆమె చెప్పెను. ఆంగ్లములో జరుగుచుండుటచే చాలయంది స్త్రీలు సభలకు రాజాలకపోయిరనియు ఏ రాష్ట్రము వారు ఆరాష్ట్రభాషలో సభా కార్యక్రమము జరుపుట అవసరమనియు ఆమె చెప్పెను.

స్త్రీల చేతిపనుల ప్రదర్శనము

మధ్యాహ్నసమయమున రాణీ లక్ష్మీబాయ్ రాజ్యాధిపతి స్త్రీలచేతి పనులప్రదర్శనమును ప్రారంభించెను.

సందేశములు

సభకు మహాత్ముడు సందేశమంపుచు స్వరాజ్యమునకై స్త్రీలకలంబింపవలసినమార్గమును తానది వరకే సూచించియుండెననియు, ఈ మార్గమున నడుచుటవల్ల స్త్రీలు పురుషులకంటె ముందు నడువగలుగుదురనియు, సంపూర్ణఫలితము కలుగుననియు చెప్పెను.

రాజేంద్రప్రసాదు సందేశము

ఈ 20 సంవత్సరములనుండియు స్త్రీలు జాతీయపోరాటమున చేసినకృషిని కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు ప్రస్తుతించియుండెనని యు స్త్రీలు పురుషులతోబాటు స్వరాజ్యసిద్ధికై పాటుబడెదరు గాకయని కోరెను.

రవీంద్రుని సందేశము

దేశాభివృద్ధి స్త్రీలపై నాధారపడుచుండెననియు, స్త్రీలు భారతదేశాభివృద్ధికి శక్తివంచనలేక పాటుబడెదరు గాకయనియు సభకు సందేశమంపుచు రవీంద్ర కవిచంద్రుడు కోరెను.

సభా తీర్మానములు

సభవారు వార్షికనివేదిక సంగీకరించిరి. తరువాత 5 సంఘము లేర్పరుపబడెను. ఈ 5 సంఘములను విద్యాసంస్కరణము, సంఘసంస్కరణము, ఆర్థిక పునర్నిర్మాణము విషయమై ఆలోచించి సభలో ఎట్టితీర్మానములు గావింపవలెనో విచారింతురు.

గత సంవత్సరము చనిపోయిన బరోడా మహారాణి, జీలీపాలిమాఫియిజ్ తయాబ్జీపతి, శిరిన్ కర్సెట్‌జా శ్రీమతి లక్ష్మీదాస్ రెజాటియల్‌పిగారల మరణమునకు సభవారు సంతాపము వెలిబుచ్చిరి. (అ. ప్రె)

మహారాణి లక్ష్మీబాయికి స్మారకచిహ్న మేర్పరుపదలచుట

అలహాబాదు, జనవరి 29:—

భారతదేశపు వీరమాతలలో నగ్రగణ్యయైన సాధ్వీరత్నాన్నీ మహారాణి లక్ష్మీబాయికి అర్హమగు స్మారకచిహ్న మేర్పరుపవలెనని నేను అ. భా. మహిళాసభవారు తీర్మానించిరి. జేడీ ఇర్విను కళాశాలకు రాష్ట్రీయ ప్రభుత్వములును సంస్థానములవారును విరాళము లివ్వవలెనని సభవారు మరియొక తీర్మానము గావించిరి. ఈకళాశాలను వార్షిక చందాలనిచ్చుచున్న బొంబాయి సింధు ప్రభుత్వములవారిని సభవారు కొనియాడిరి.

మందుల దినుసుతి నియమించుటకును ఉత్పత్తి సరఫరాలను నియమించుటకును శాసనము సంకల్పింపబడియుండెను గాని సింధు, బెంగాలు ప్రభుత్వముల జానువంత అది ఆగియున్నందులకు సభవారు చింతిస్తిని ఆ రెండు ప్రభుత్వములవారును వెంటనే చర్య గైకొనవలెనని కోరిరి.

భారతదేశమునకు త్వరగా స్వాతంత్ర్యము చేకూర గలందులకై అన్ని మతములవారును సఖ్య భావమున నుండవలెనని సభవారు తీర్మానించిరి

సభవారు సైనీ వ్యవసాయ పరిశోధనా శ్రమమునకును, మాఘ మేళకును వెళ్లి వచ్చిరి.

సభాధ్యక్షురాలికి మునిసిపల్ సన్మానము

నిన్న సాయంత్రము అలహాబాదు మునిసిపల్ బోర్డువారు సభాధ్యక్షురాలికిని, ప్రతినిధులకును ఆహ్వానపత్రము సమర్పించిరి. మునిసిపల్ బోర్డులలో స్త్రీలకు సగము ప్రాతినిధ్య ముండవలెననియు, ఆరోగ్య ఉపసంఘములలో నందరు స్త్రీలే యుండవలెననియు ఆహ్వాన పత్రమునకు ప్రత్యుత్తర మొసంగుచు హమీదాలీ సతి చెప్పెను. అ. ప్రె.

చీనా - భారతదేశ సంబంధములు

పండిత నెహ్రూగారి ప్రసంగము

అలహాబాదు, జనవరి 29:—

చీనా - జపానుయుద్ధము ప్రారంభమైనప్పటి నుండియు గత 2 లేక 3 సంవత్సరములనుండి చీనా దృష్టి పశ్చిమదిక్కునకును, ముఖ్యముగా భారతదేశమువైపునకును మరలెననియు, చీనా తూర్పు వైపును జపానువారు ఆరికట్టియుండుటచే మనదేశముతో చీనా సంబంధము లిరువైపు యెక్కువకొనగలవనియు, అఖిల భారత మహిళా సభ్యులంసభలో పండిత జవహర్లాల్ గారు చెప్పిరి. ఆయన ఉపన్యాసము 'చీనా చీనాప్రజలు' అను విషయమైయుండెను.

భూమిమీదను, సముద్రముమీదను, వాయువులోను ప్రయాణమార్గము లేర్పరుపబడుటచేత గూడ ఈ సంబంధములు సుకరమగునని ఆయన చెప్పెను. చీనాప్రజల నిరుపమాన శక్తిసామర్థ్యములను, సాధనసంపత్తిని ఆయన ప్రశంసించెను. చీనానుండి యిటీవల వచ్చిన రాయబారము మత సంబంధమైనదికాదనియు, సుహృద్భావము పెంపొందింపవచ్చిన రాయబారమనియు, రాయబార వర్గమువారితో తాను రేపు కాఫీలో మాట్లాడగలవనియూ ఆయన చెప్పెను. మరియు రాయబార వర్గమువారు భారతదేశనాయకులను పలువురిని చూడగలరని ఆయన చెప్పెను. త్వరలో చీనానుండి ఆటగాండ్రు, విద్యార్థులు, విశ్వవిద్యాలయ పండితులు, విద్యార్థులు ఈ దేశమునకు వచ్చి రెండు దేశములవారికిని సుహృద్భావము పెంపొందింపగలరని ఆయన చెప్పెను. (యు. ప్రె.)

ఇండో - జపాను వర్తక సంభాషణలు

ఉభయపక్షముల సూచనలు

అమెరికాతో జపాను సంధి రద్దుచేసుకొనుట పర్యవసాన మేమి?

(అ. ప్రె.)

న్యూఢిల్లీ, జనవరి 29:—

జపానుకు అమెరికాకు 29 ఏండ్లనుండి అమలులోనున్న వర్తకఒడంబడిక ముగించుటవల్ల ఇండో జపాను వర్తకసంబంధము లేవిధంగానైన మారగలవా అనే విషయము వర్తకబృందములలో ఇప్పుడు ఊహలకు తావలముగా నున్నది. ఇప్పుడు ఇండో జపాను వర్తక సంభాషణలలో కొంత విరామము కలిగినందున అవి నవంబరులో ప్రారంభమైన తర్వాత జరిగిన సంభవములను ఇప్పటిస్థితిని ఈ బృందము వారు పరిశీలించుచున్నారు. ఇండియా, జపానుప్రతినిధులు చేసిన సూచనల వివరములు సరించి అధికారయుతంగా ఏమీ తెలియకలేదు అనధికారంగా ప్రధానాంశములు బోధపడుచున్నవి. అయినా, అమెరికాతో తన ఒడంబడిక ముగినినందున జపాను ఇంతవరకు చేసిన సూచనలను తీవ్రంగా మార్చుకొనవలసి యుండునని భావింపబడుచున్నది.

ఆ ఒడంబడిక రద్దు అయిన సందర్భములు వాతావరణము జపానువైఖరి ఇండియాలో వ్యాపారసంబంధం పట్ల కొంతమార్పు తెండగలదని భావింపబడుచున్నది

ఇండియాప్రభుత్వ సూచనలు

ఉభయపక్షములు ఇప్పటివరకు చేసిన సూచనలు ఈ క్రిందివిధముగ నున్నట్లు తెలుస్తున్నది:-

ఇండియాప్రభుత్వము అడిగిన దేమనగా:—

1. భారతదేశప్రత్తిని ఇంతకు తగ్గకుండ కొంటానని జపాను గారంటీ చేయుట, గత మూడు సంవత్సరముల కొనగోలు పరాసరిబట్టి ఆసంఖ్య 1,500,000 బస్తాలుండును.

2. ఇప్పుడు జపానునుండి ఇండియా తీసుకొనేబట్టలు 40 కోట్ల గజములలో 5 కోట్లు తగ్గించవలెను. మిగిలినది పొడుగుగజాలు గాక చదరపుగజాలు చేయవలెను. షీటింగులవెడల్పు 63 అంగుళములే ఉండవలెను.

3. జపానునుండి ప్రత్తిరూలుదిగుమతులు గత 5 సంవత్సరముల పరాసరికి నియమితం కావలెను. ఈ నిర్ణయం కాబోయే మొత్తములో జపాను స్వాధీనంలోనున్న చైనానుండి వచ్చేనూలుగూడ చేరవలెను.

4 కోటాపద్ధతి ఇప్పుడు అమలులేనట్టిస్థితిలో ఉండియుండి; రియాయితుపై, ఇండియాలోని చిన్న పరిశ్రమలతో పోటీచేయు ఇతర చిల్లరవస్తువులకు అమలు జరుపవలెను.

5. ఇండియా-జపాను మధ్యసముద్రంమీద జరిగే వ్యాపారంలో న్యాయమైన భాగం పొందుటకుగాను ఇండియను నౌకావ్యాపారమువారు జపాను- బ్రిటిషునౌకా సమాలోచనసభలో చేరవలెను.

జపాను ప్రతినిధి సూచనలు.

జపాను ప్రతినిధి-ఈ క్రింది సూచనలను చేసినట్లు తెలుస్తున్నది:—

1. ఇండో-బ్రిటిషు వర్తక ఒడంబడిక క్రింద యుగైనెడు కింగ్డం ఉత్పత్తులపై నూటికి 15 గ రేవుసుంకము తగ్గించినది దృష్టిలో నుంచుకొని జపాను దూది షీటింగులమీద దిగుమతి సుంకము తగ్గించవలెను.

2. ప్రత్తి, ప్రతి షీటింగులకు వస్తుమూరకపు కోటా మార్చవలెను. ఇప్పటినుండే ఒడంబడిక ప్రకారము, జపాను సంవత్సరానికి 10 లక్షల బస్తాల ఇండియను ప్రత్తి తీసుకొంటే, అందుకు బదులుగా 2880 లక్షల గజాల ప్రత్తి షీటింగులు అనుమతింపబడుచున్నవి. ఈ దామాషా, పది లక్షల బస్తాల ప్రత్తికిబదులు 3250 లక్షల గజాల షీటింగులుగా మార్చవలెను.

3. ఇప్పటినుండే కోటా కొన్నిరకముల ప్రత్తి షీటింగుల విషయంలో పరిష్కరింపవలెను. జపాను తక్కువరకం ఇండియను ప్రత్తికి డబ్బిచ్చి తీసుకొంటున్నను, కొన్ని మంచిరకం ప్రత్తి షీటింగులు ఇతరములకంటె చాలా తక్కువగానున్నాయని జపానువాదన.

యుద్ధము : భారతదేశము

సమగ్రచరిత్ర వ్రాయబడనుండుట

న్యూ ఢిల్లీ, జనవరి 29:—

యుద్ధములో భారతదేశము చేసిన సహాయము విషయమై సమగ్రచరిత్ర వ్రాయుటకు ఇండియా ప్రభుత్వమువారు యేర్పాటులు చేయుచున్నారు. ప్రభుత్వశాఖలు యిందువిషయమై విషయజాలమును పంపుచున్నారు. రాష్ట్రములవారు కోరబడిరిగాని వారికంను విషయములను పంపినట్లు కనబడదు. ఈ విషయములు నన్నిటిని పరిశీలించి చరిత్ర వ్రాసెదరు. ఎవరు చరిత్రవ్రాయుదురో యింకను నిర్ణయము కాలేదు. (అ. ప్రె.)

న్యా॥ హార్విల్ గారు

ఉద్యోగము ఖాయమగుట

న్యూఢిల్లీ, జనవరి 29:—

ప్రస్తుతము మదరాసు హైకోర్టులో తాత్కాలిక న్యాయమూర్తినుండే న్యా॥ యల్. సి. హార్విల్ ఐ. సి. యస్. గారిని ఫిబ్రవరి నుండి ఉద్యోగమునుండి విరమించు న్యాస్టోడార్జిగారి స్థానమున మదరాసు హైకోర్టు భాగమున జడ్జీగా నియమించుటకు సార్వభౌముడు అనుమతించెను. (అ. ప్రె)

హిట్లరిజమును నాశనముచేయవలెను

మలయా భారతనాయకుని ప్రసంగము

న్యూఢిల్లీ, జనవరి 29:—

హిట్లరిజము అను ఘోర దురాక్రమణవిధానమును అణంపి భారతనాయకు డొక్కడును లేడు. ఆస్ట్రియా, జెకోస్లోవేకియా, పోలెండు దేశములయెడల సామధూని దెలుపనివా డొక్కడును లేడు. భారతదేశముయొక్కముక్తి ఆంగ్లదేశముమీదను, బ్రిటిష్ సామ్రాజ్యము మీదను ఆధారపడియున్నదని గ్రహింపనివాడును లేదని మలయా భారత నాయకుడు ఎన్, యం. శర్మగారు సింగపూరు బ్రాడ్‌కాస్టింగ్ స్టేషనునుండి మాట్లాడుచు చెప్పెను. ఈయన చాల పలుకుబడి కల నాయకుడు. మలయా సెంట్రల్ ఇండియన్ అసోసియేషను ఉపాధ్యక్షుడు. మలయాలో పన్నులభారము వలన ప్రజలు తిరుగబాటు గావించిరని బర్లిన్ రేడియోవారు ప్రకటించిన వార్త శుద్ధ అబద్ధమని ఆయన చెప్పెను. యుద్ధములో భారతదేశము ఆంగ్లదేశముతో చేరవలెనని ఆయన చెప్పెను. మహాత్ముడు ఆంగ్లదేశమునకు మిత్రులనియు, హిట్లరిజమును ఆయన నిర్ద్వంద్వముగా నిరసించెననియు ఆయన చెప్పెను. (అ. ప్రె.)

బొంబాయి స్థిరాస్తిపన్ను

ఫెడరల్ కోర్టులో అపీలుకు అనుమతి

బొంబాయి, జనవరి 29:—

మద్యపాననిషేధ కార్యక్రమమును కొనసాగించుటకుగాను కాంగ్రెస్ ప్రభుత్వమువారు బొంబాయి నగరమునందు బొంబాయి అర్బన్ ఇమ్యూవబిల్ ప్రాపర్టీటాక్సు అను పన్ను విధించియుండిరి. ఇది న్యాయసమ్మతమైనదా కాదా యనువిషయమును నిర్ణయించుటకై సర్ జైరాంజీ జిజిభాయ్‌గారు హైకోర్టులో దావా వేయగా నట్టిపన్ను విధించుటకు రాష్ట్రీయ ప్రభుత్వమునకు అధికారము కలదని హైకోర్టువారు తీర్పు చెప్పిరి హైకోర్టునుండి ఆయన ఫెడరలుకోర్టుకు అపీలు చేయుగోరగా అందుకు కోర్టువారు అనుమతి యిచ్చిరి. (అ. ప్రె.)

మైసూరు రైల్వే కర్మాగారములు

మూసివేయుటకు ఉత్తరువు

వేయిమందికి పనిపోవుట

మైసూరు, జనవరి 29:—

పనివారు సరిగా పనిచేయక అనేకహక్కులు సౌకర్యములు కోరుటచేత కర్మాగారములయందలి ఆస్తికే ఎప్పుడు వచ్చునోమోయని భయపడి అధికారులు మైసూరు రైల్వే కర్మాగారములను మూసివేయ ఉత్తరువు గావించియున్నారు. ఇందువలన వేయిమందికి పనిపోయినది. గడబిడలు జరుగకుండ అధికారులు కనిపెట్టియున్నారు. (అ. ప్రె.)

మహమ్మదీయ విద్య

ఉపసంఘమువారి విచారణ

హైదరాబాదు, జనవరి 29:—

కలకత్తాలో జరిగియుండిన అ. భా. ముస్లిమ్ విద్యావిషయకసభ మహమ్మదీయుల విద్య విషయమై విచారణ గావించుట కొక ఉపసంఘము నేర్పరిచియుండెను. ఈ ఉపసంఘము నేడు నవాబ్ కమల్ యార్‌జంగ్ బహద్దూర్ గారి అధ్యక్షతను సమావేశమై తాము అవలంబింపవలిన కార్యక్రమమును విచారించిరి. ఒక ప్రశ్నావలినిగూడ ప్రకటించుటకు సభవారు తీర్మానించిరి. కేంద్రసంఘమునకు తోడ్పడుటకు స్థానిక సంఘములు యేర్పరుపబడును. దేశములో పర్యటనము గావించి మహమ్మదీయులవిద్య విషయమై విచారించుట కొక ఉపసంఘము యేర్పరుపబడెను. (అ. ప్రె.)

లండనులో భారత విద్యార్థులు

మెకానికల్ ఇంజనీరింగులో చాలామంది యుండుట

న్యూఢిల్లీ, జనవరి 29:—

మెకానికల్ ఇంజనీరింగు చాలాలాభమని లండనునందలి భారతవిద్యార్థులు తలచుచున్నట్లు కనబడుచున్నది. 1938-39 సం॥లో ఆంగ్లదేశములో 97 మంది విద్యార్థులకు అవకాశ మేర్పరుపబడగా అందులో 39 మంది మెకానికల్ ఇంజనీరింగు 11 మంది ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, 7 మంది మంది వైర్‌లెస్ శాస్త్రము, 2 స్టరు సివిల్ ఇంజనీరింగులో చేరిరి. ఇంటర్నల్ కంబస్టిన్ ఇంజనులను నడుపు తరగతులలోను, ఇనపపనులలోను గాజు పనులలోను, మందులపనులలోను, గౌండు ఇంజనీరు తరగతులలోగూడ కొందరుచేరిరి. (అ. ప్రె.)

రూ. 150 బహుమతి

యోగిరాజ కవచము

మీరు కోరిన స్త్రీ గాని శేక పురుషుడు గాని మీ పట్ల ఎంత నిర్లక్ష్య భావముతో మెలగుచుండినను దీనిని ధరించిన పక్షమున మనస్వాధీనిగా మిమ్ము ప్రేమించి మీదరి చేరెనను. ఖరీదు రాగిది రూ 1-14-0; వెండిది రూ 2-12-0; బంగారపుది రూ 6-10-0.

లక్ష్మీ యంత్రము:-దీనిని ధరించినవారికి గ్రహకోపములు తొలగిపోవును. కొలువు, వాహ్యారము, పరీక్ష, దావాలు, లాటరీలు, పోటీలు మున్నగు వాటిలో విజయము కలుగును. ఖరీదు రాగిది రూ 1-14-0; వెండిది రూ 2-12-0; బంగారపుది రూ 7-10-0. ప్రయోజనము లేకున్నచో ఖరీదు వాపసు చేయుచో కాకుండా రూ 150 బహుమతి గూడ యొసంగబడును.

SRI SWAMIJI, YOGIRAJ KUTIR, Post Box No. 12 (A. P. D.) AMRITSAR.....India.

ఈ దేశమునందు జనులకు నోటిదుర్గంధ మున్నదని ఋజువుచేయబడినది. తెలియకుండానే సంఘవ్యవహారమునందు బాధలు, విద్రోహులకు కష్టము కలిగించి మీరు నష్టపడుచున్న సంగతిని మీరు గుర్తించియున్నారా?

నోటిదుర్గంధమును మీరు పోగొట్టుకొనవచ్చును. కోల్‌గేట్స్ నురుగు—దానిలో చేరిన నోటిని శుభ్రపరచు వస్తువులు—పండ్లసందులలోనికి పోయి దంతములను శుభ్రపరచి, నోటిదుర్గంధమును పోగొట్టి చిగుళ్లకు ఆరోగ్యమును కలిగించుచున్నది.

ట్యూబుమీదను, డబ్బామీదను కోల్‌గేట్ పద్ధతి సలహాలను చదివి మీ దంతములను శుభ్రపరచుకొనుడు.

కోల్‌గేట్ టూత్ పౌడరు అ 8/-
కోల్‌గేట్స్ రిబ్బన్ డెంటల్ క్రీం-
రెండింతలసైజు అ 14/-
మామూలుసైజు అ 8/-
మీడియంసైజు అ 4/-

మైనరుబాలికను ఎత్తుకొనిపోవుట

ముద్దాయికి 6 నెలల కఠినశిక్ష

బాపట్ల, జనవరి 27:—

నిన్నటిరోజున, బాపట్ల అడిషనల్ సెషన్సు కోర్టు జడ్జిగారయిన శ్రీ ఆర్. రాజగోపాల అయ్యంగారు, సుంకర రాఘవులు అను గుజ్జంవారిపాలెం కౌపురస్థుని, 10 యేండ్ల ఒక మైనరు బాలికను పెండ్లిచేసుకొనవలెనను వుద్దేశ్యముతో, బలాత్కారముగా ఎత్తుకొని పోయి నందుకు 6 నెలలు కఠినఖయిదును విధించి, ఆకేసులో రెండవముద్దాయిగానున్న యినగంటి లక్ష్మీరెడ్డి మీద కేసు త్రోసివేసి, విడుదలజేసిరి. అసెసర్లు, ముద్దాయిలు యిద్దరు నిర్దోషులని అభిప్రాయమును తెలిపిరి.

మొదటిముద్దాయి తన ప్రతివాదనలో, తాను తన పెదతల్లియింట్లో, పెదతల్లికుమారుడు చనిపోయినప్పటినుండియు నివసించుచుంటిననియు, ఆమె వ్యవహారములన్నియు తానే చూచుచుంటిననియు, తన మొదటిభార్య చనిపోయినపుడు తనపెదతల్లి యీపిల్లను తనకిచ్చివివాహము చేసెదనని ఓదార్చెననియు, పిమ్మట కొంతకాలమునకు అవిధముగా ఆపిల్లను తనకిచ్చి వివాహము జేసియుండెననియు, కాని తనకు దండా రామరెడ్డికి మధ్య కలిగిన భేదాభిప్రాయములవల్ల యీకేసు తనమీద జేబడెననియు, తాను నిర్దోషిననియు తెల్పెను. రెండవముద్దాయి యీకేసు తనమీద అన్యాయముగా బనాయింపు చేయబడెననియు తెల్పెను.

పందికి ఏనుగుపిల్లపుట్టుట

నేటివుదయము ఒకపంది మా పట్టణములో యీనెను. దానికిపుట్టిన ఒకపిల్లకు చెవులు ఏనుగు చెవులుమోస్తరుగావుండి, ఏనుగువలె తొండము కలిగి వుండెను. పుట్టినపుడు ఆపందిపిల్ల ప్రాణము కలిగియుండెను. కొంతరువాత కొంతసేపటికి చచ్చిపోయెను. ఆ పంది యజమాని ఆ వింతను జూపుటకుగాను పట్టణములోనికి ఆ చచ్చినపిల్లను తీసుకొనివచ్చెను. పురజనులుపలువురు యీ వింతనుజూచి ఆశ్చర్యపడుచుండిరి. (స్వ. వి.)

గుంటూరు పురపాలక సంఘ ఉపఎన్నిక

గుంటూరు, జనవరి 26:—

కాంగ్రెసువారి ఉత్తర్వుల ప్రకారం తన పురపాలక సంఘ సభ్యత్వమునకు రాజీనామా ఇచ్చిన కె. సంపత్‌కుమారాచారిగారి అగ్రహారం వార్డుకు నిన్నటిదినం పోటీలేకుండ యెన్నుకొనబడిరి. (స్వ. వి.)

గంజాం రైతుల ఆందోళన

విశ్వనాథదాసుగారి గంభీరోపన్యాసము

(స్వకీయనిలేఖిని)

బరంపురం, జనవరి 27:—

నిన్న గురండి అను గ్రామములో మహాంకాళిపాత్రోగారి అధ్యక్షతక్రింద జమీందారీ రైతులసభ జరుపబడెను. పర్లాకిమిడితాలూకా రైతులు భూలామంది మనూరు 2000 వరకు వచ్చిరి.

మాజీప్రధాని విశ్వనాథదాసుగారు ప్రీడ్రము లో ఉపన్యసించుచు స్వాతంత్ర్యదినోత్సవము యొక్క పవిత్రతను వివరించి ప్రజల నెల్లర సంపూర్ణస్వాతంత్ర్య ప్రమాణమును గైకొనవలసినదని కోరిరి. సభికులెల్లరు లేచి స్వాతంత్ర్య ప్రమాణమును గైకొనిరి.

పిమ్మట విశ్వనాథదాసుగారు రాజప్రతినిధి జమీందిల్లుకు అంగీకారమివ్వక వుపేక్షించుటను నిరసించుచు, మీరంతా రెండు కార్యములు చేయవలసియున్నది. సభలుచేసి తీర్మానములు ప్రభుత్వకార్యాలయ కార్యదర్శి (పూరె)గారికి పంపవలెను. ఛత్రపురంలో జరుగు సభకు హాజరుకావాలి. జమీందారులకు విరోధంగా మనం ఏమీ చెప్పము, చెయ్యము. మేము గావించిన శాసనము వైస్ రాయి అంగీకరించకపోవుట బరిస్సా రైతులకొనికంతా అవమానకరము. అది అంగీకరించేటట్లు చెయ్యాలి. అందుకు మనం సర్వసిద్ధము కావాలి- అని ప్రబోధించిరి.

కీ॥ శే॥ రావుబహదూరు నందగిరి లక్ష్మణరావుగారు

నెల్లూరు, జనవరి 26:—

శ్రీయుత రావుబహదూరు నందగిరి లక్ష్మణరావుపంతులుగారు నిన్నరాత్రి 7-45 గంటలకు ఇచ్చట స్వగృహమున కీర్తిశేషులైరని తెలుపుటకు చింతిల్లుచున్నాము.

నందగిరి లక్ష్మణరావుపంతులుగారు నుదరాసు హైకోర్టులోను, హైకోర్టులోను ఉద్యోగము చేసి సబ్‌జెడ్జి పదవిచేసిన పిమ్మట రిటైరు అయినారు.

వీరికి రావుబహదూరు బిరుదును 1914 సంవత్సరము ప్రభుత్వమువారు యిచ్చిరి. ఆంధ్రభీష్ముడు వ్యాపతి సుబ్బారావుపంతులు గారికి వియ్యంకుడు, వీరు ఘనము ఆఫీసునకు అధ్యక్షుడుగా నుండిరి. (స్వ. వి.)

బెంగుళూరు
చందాదారుల కొక మనవి

మా ఆంధ్ర దైనికపత్రిక - సచిత్రవారపత్రిక - మరి భారతి మాసపత్రికలను పైస్థలమందు వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీయుత ఏ. వి. రమణమూర్తి గారిని (c/o సరస్వతి టాకీస్ లిమిటెడ్, గాంధీనగరం, బెంగుళూరుసిటీ) మా న్యూస్-వెండరుగ 1-2-1940 తేది మొదలు నియమించినారనని తెలియ చేయుచైనది.

* * *

గణపవరం
చందాదారుల కొక మనవి

మా ఆంధ్రదైనికపత్రిక- సచిత్రవారపత్రిక- మరి భారతి మాసపత్రికలను పైస్థలమున వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు ప్రస్తుతము మా న్యూస్ - వెండరుగా నుండు శ్రీయుత తిరి. సత్యనారాయణ గారి స్థానే శ్రీయుత మాచెల్ల కామేశ్వరరావుగారిని 1-2-1940 తేది నుండి నియమించినారనని తెలియగోరెదము.

మేనేజరు.

ఆంధ్రపత్రిక

1940-వ సం॥ జనవరి నెల 30-వ తేది
మంగళవారము

యుద్ధలాభాలపన్ను

క్రిందటి శనివారం భారత ప్రభుత్వం వారు "ఎక్సెసు ప్రాఫిట్సు టాక్సుబిల్లు" ను ప్రచురించిరి. ఇది అసాధారణయుద్ధపరిస్థితు. లేర్పడటంవల్ల వచ్చిన బిల్లు. యుద్ధంవల్ల వ్యాపారపరిశ్రమలందు యెక్కువగా లాభములు వచ్చునని ఉద్దేశించి యీబిల్లు తయారుచేయబడ్డది. ఇది క్రొత్తదికాదు. అదివరలో 1918-19 లో యిటువంటి చట్టమే చేయబడినది. కాని 1935 చట్టం ఆచరణలోకి వచ్చినతరువాత యిటువంటి బిల్లును ప్రవేశపెట్టబంలో కొన్ని రాజ్యాంగ ఆక్షేపణలు బయలుదేరినవి. ఈ చట్టం షెడ్యూళ్లప్రకారం కేంద్ర ప్రభుత్వానికి యెటువంటిపన్ను విధించడానికైనా అధికారం కలదు. అట్టి సందర్భంలో యీమధ్య పార్లమెంటులో అంగీకరింపబడ్డ ఇండియా బర్మాచట్టపు సవరణబిల్లులో క్లాజు 1 లో "ఇంగ్లాండులో ప్రవేశపెట్టబడిన ఎక్సెసుప్రాఫిట్సు టాక్సువంటిది అవసరమైన ప్రవేశపెట్టుటకు భారతప్రభుత్వమునకు అధికారము నిచ్చుచు" ఒక నిబంధన చేర్చబడినట్లు తెలియుచున్నది. కేంద్ర ప్రభుత్వమునకు గవర్నరు జెనరలుకు యెట్టిపన్నుల విధించు చట్టములైనను ప్రవేశపెట్టుట కధికారము ఉండగా, పన్నుల విధించుటలో రాష్ట్ర ప్రభుత్వములకును కేంద్రప్రభుత్వమునకును గల అధికారములగూర్చి తగాదా వచ్చినయెడల విచారించుటకు ఫెడరలు కోర్టుండగా చట్టమును సవరించి ప్రత్యేకముగా నీ బిల్లువిషయమున భారత ప్రభుత్వమున కధికారము నొసంగుచు నిబంధన జేయవలసిన అవసరములేదు. ఇది ఫెడరలుకోర్టు అభిప్రాయముతో నవసరములేకుండ పార్లమెంటు స్వయముగ సం. రా. ప్రభుత్వపు వృత్తిపన్నులచట్టముపైఅట్టి పన్ను విధించు అధికారము కేంద్ర ప్రభుత్వమునకే గలదనుచు చట్టమును మార్చ సంకల్పించినట్లే యున్నది.

ఈ చట్ట సవరణ లన్నింటియందును భారత ప్రజాభిప్రాయమును గాని, రాష్ట్ర ప్రభుత్వాభిప్రాయమును గాని గమనించుటలేదు. ఈబిల్లు శాసనమైన యెడల నిమియదు అవార్డుప్రకారము రాష్ట్రములకు ఇంకంబాక్సుక్రింద వచ్చు నాదాయము తగ్గిపోవచ్చును. కేంద్ర ప్రభుత్వము సహజముగా నీ క్రొత్త చట్టముతో దమకు వచ్చెడి ఆదాయము నెక్కువ జేసుకొనుటకు ప్రయత్నించును. బిల్లునిబంధనల జూచినను ఆ యంశమే స్పష్టము కాగలదు. రాష్ట్రములందు ప్రజా ప్రభుత్వములు లేని సమయమున రాష్ట్రములకును కేంద్ర ప్రభుత్వమునకును యీ విషయమున నేదైన అభిప్రాయభేదమున్న యెడల ఫెడరలుకోర్టు నిర్ణయమును గోరుట కవకాశము లేకుండ గూడ పార్లమెంటు యీ శాసనమును త్వరపడి చేయుట ఆక్షేపణీయాంశమై యున్నది.

ఈ రాజ్యాంగ ఆక్షేపణలే కాకుండ యీ సమయమున నీ బిల్లును దెచ్చుటను వర్తక వాణిజ్యములందు పాల్గొనుచున్న వ్యక్తులును సంస్థలునుగూడ ఆక్షేపించుచున్నటుల దెలియును. అనేక కారణములచేత ఏర్పడుచున్నవి. ప్రప్రథమమున ప్రభుత్వమువారు భారతప్రభుత్వ ఆయవ్యయములను సరిచేసుకొనుట కీచట్టమును జేయవలెనాయను ఆక్షేపణ కలదు. యుద్ధకారణములచేత భారతదేశ రక్షణవ్యయము యెక్కువ కావచ్చును. దానిని సామాన్యముగ నితరమార్గముల నెదుర్కొనుటకు వీలు లేదాయని ఆలోచించుట కింకను వ్యవధి కలదు. ఇంకను వ్యాపారము పరిశ్రమలు సాగుటలేదు. అప్పుడే 1939 ఏప్రిలు 1 నుండి లెక్కలలో 'స్టాండర్డు లాభముల' మించి లాభములు వచ్చుచున్నయెడల వానిపై నూటికి 50 వంతున పన్ను విధింపవలెనని చట్టము జేయబూనినటుల ప్రకటించినతోడనే దానిని పరిశ్రమలందు పాల్గొనుచున్నవారు గొడ్డలిపెట్టుగా భావించెదరనుటకు సందియము లేదు. లాభముల ప్రమాణమును నిర్ణయించుటకు గొన్ని నిబంధనలు చేయబడినను అవి సరియైన నిర్ణయమునకు దోడ్పడునని చెప్పవీలులేదు. పారిశ్రామికులు ప్రభుత్వోద్యోగులు నిర్ణయించిన లాభప్రమాణము సరిగా లేదని తలంచినయెడల మధ్యవర్తుల నిర్ణయమును గోరవచ్చునని కలదు. అప్పటికిని సరియైన నిర్ణయము జరుగుట కవకాశముండునని తలంపజాలము. ఇకను నూటికి 50 వంతున విధించుపన్ను యెక్కువనియు ఆక్షేపింపబడుచున్నది. ఈ రేటును అన్నిపరిశ్రమలును భరింపజాలవు. కొన్నిపరిశ్రమలు యిప్పుడే ప్రారంభమగుచున్నవి. కొన్ని యింకను అభివృద్ధి కాలేదు. వానికి పెట్టినపెట్టుబడియైనను మళ్లనివెన్నియో గలవు. అందుచేత పరిశ్రమలను బట్టియు, వాని స్థిరత్వమునుబట్టియు, కొన్నింటికి గల ఒడుదుడుకులబట్టియు యీ పన్నును విధించుటలో వేరు వేరు పద్ధతుల ననుసరింపవలసియుండును. రేటు గూడా మారవలెను.

పరిశ్రమలు యీ యుద్ధసమయమున నభివృద్ధి కావలెననియు అందుకు ప్రభుత్వము తోడ్పడవలెననియు గోరుచున్న సమయమున నిట్టి పన్నును విధించుటవలన అందుకు వలయు ప్రోత్సాహము లేకుండునని ప్రత్యేకముగా జెప్పనక్కరలేదు. స్వయముగా పరిశ్రమలందు ధనమును పెట్టుబడిపెట్టి పనిజేయవలెనని తలంచినవారును యీ బిల్లును జూచి భయపడి యూరకుండగలరు. అందుచేత భారత ప్రభుత్వమువారు యీ బిల్లును తప్పనిసరిగా శాసనము జేయవలెననే అభిప్రాయములో నున్నయెడల దేశము నందేర్పడిన అసమ్మతిని ఆక్షేపణాంశములను గమనించి తగిన మార్పుల జేసెదరని తలంచెదము. అంతేగాక యీ బిల్లు యుద్దేశములను గూడ సంపూర్ణముగ ప్రకటింపవలసియుండును. ఇప్పుడు దెల్పినటుల యీ బిల్లును దెచ్చుటలోనుద్దేశము "యుద్ధసమయమున నేర్పడినపరిస్థితుల మూలమున వ్యాపారమునం దెక్కువ లాభములు వచ్చుననియు వానియందు చాలవరకు భాగము ప్రభుత్వమునకు రావలెననియు నైనయెడల ముఖ్యముగా పరిశ్రమ లెటుల నీ సమయమున జరుగుచున్నవో పర్యాలోచించి యీ చట్టమును జేయవలసియుండును. అందుకు తొందరపడవలసిన పనిలేదు. 1918-19 లో వలె ప్రత్యేకముగా భారతదేశ మిచ్చిన పదికోట్ల విరాళమును వసూలుచేసి యియ్యవలసిన అవసరము లేదు. ఈ పన్ను పరిశ్రమలకు నష్టము గలిగించునని పారిశ్రామికుల అభిప్రాయమైనపుడు దానివిషయమై తొందరపడకుండుట ప్రభుత్వకర్తవ్యమై యున్నది.

ఆంధ్రమహమ్మదీయులు

మొన్న సామల్కోటలో ఆంధ్ర మహమ్మదీయ రాజకీయ సభ జరిగినది. ఆ సభకు బళ్లారి మ్యునిసిపలు చైర్మను అబ్దుల్ రవూఫుగారు (మద్రాసు అసెంబ్లీసభ్యులు) అధ్యక్షతవహించిరి. వారు తమ ఉపన్యాసంలో కాంగ్రెసువైఖరి యెటువంటిదో, ముస్లింలీగువైఖరి ఎటువంటిదో చెప్పి, కాంగ్రెసు ముస్లింలీగు యేకాశయంతోటే పనిచేస్తున్నవి కాబట్టి యేకం కావలెనని యుద్బోధించిరి. ఈ ఆశయం మంచిదనటానికి సందేహమేమిన్నీ లేదు. అయితే కాంగ్రెసు దంతా తప్పైనట్లు చెప్పి, ముస్లింలీగు చేస్తున్నదంతా మంచిదనటం యేమీ సబబుగాలేదు. ఆంధ్రదేశంలో మహమ్మదీయులు తమవిజ్ఞానాన్ని కాపాడుకుంటూ ఆంధ్రభాషయందు పాండిత్యం సంపాదించుకున్నవారున్నారు. అందుచేత మహమ్మదీయ విజ్ఞానం చెడిపోనట్లే, హిందీ నేర్చుకొన్నప్పటికి చెడిపోదని యెందుకు చెప్పరాదని అడిగెదము.

ఆంధ్రదేశంలో రాజకీయంగా నైనా మహమ్మదీయులు తమహక్కులకు భంగం కలుగుతుందనుకోటానికవకాశంలేదు. ప్రత్యేకాంధ్రరాష్ట్రం వచ్చినట్లైతే ఆంధ్రదేశం సర్వవిధాలా అభివృద్ధి అవుతుందని ఆంధ్రు లేవిధంగా కోరుతున్నారో, అదేవిధంగా భారత భవిష్యద్రాజ్యాంగంలో అన్ని మతాలవారికి గల హక్కులను రక్షించేయేర్పాట్లు చేయవలెనని ముస్లింలీగు కోరుతున్నట్లు రవూఫుగారు చెప్పిరి. ఈ సామ్యమునే దీసుకొన్న యెడల ఆంధ్రరాష్ట్రం యేర్పడితే యిక్కడున్న వివిధమతస్థులు తమకు నష్టం కలుగుతుందని యేవిధంగా సందేహాలు తెలుపలేదో అట్లాగే స్వపరిపాలనం వచ్చినప్పటికి మహమ్మదీయులకుగాని మరియితర అల్పసంఖ్యాక జాతులవారికిగాని యే విధంగాను నష్టం కలుగదని, కాంగ్రెసు అధికసంఖ్యాకనిర్ణయానికి బద్ధమై ఉండవలెనని కోరినప్పటికి అందరహక్కులను కాపాడే ఉద్దేశముతోనే ఉందని వారు తెలుసుకొని ఉండవలసినది. ఆంధ్రరాష్ట్రం తుంగభద్రప్రాజెక్టు వగైరా లేర్పడి రాయలసీమ ఆర్థికంగా అభివృద్ధి అయిన తరువాత యేర్పడవలెననే భావాన్ని వీరు తెలుపుచుండుటచేత స్వపరిపాలనవిషయంలో గూడా ముస్లింలీగు కోర్కెలను దెలిపియుండవచ్చును. కాని ఆంధ్రరాష్ట్ర నిర్మాణాని కేవిధంగా అనవసరమైన ఆక్షేపణ చేయబడుతున్నదో అట్లాగే భారత రాజ్యాంగాభివృద్ధికి గూడ అనవసరమైన ఆక్షేపణ చేయబడుతున్నది. ఈ ఆక్షేపణలన్నీ సత్యం గోచరించినట్లైతే పోయితీరును. ఆంధ్రరాష్ట్రం వస్తే ఆంధ్రదేశమంతా యేవిధంగా ఆర్థికంగా బాగుపడుతుందో అదేవిధంగా భారతస్వాతంత్ర్యం వస్తే దేశమంతా సర్వవిధాలా బాగుపడుతుంది. అందుకు తోడ్పడుటే అన్నిమతాలవారివిధి. ఆంధ్ర మహమ్మదీయ సోదరులు భిన్నభావములతో నుండక కాంగ్రెసు విధానమునే బలపరుపవలెనని కోరుచున్నాము.

సింధు అసెంబ్లీ సమావేశం

సక్కరు అల్లరుల గురించిన ప్రశ్నలు

ఇప్పటికి 977 అరెస్టులని మంత్రి తెలుపుట

(అ. ప్రె. స్పెషలు)

కరాచి, జనవరి 29:—

శనివారంనాడు సింధు అసెంబ్లీ సమావేశమున, న్యాయక్రమశాఖామంత్రి సర్ గులాం హుసేను హిదాయతుల్లాగారు యుద్ధంవల్ల రూ 59000 లు సింధు ప్రభుత్వము ఖర్చుపెట్టారని సభకు చెప్పారు. ఇందులో 24 వేలు ఏ. ఆర్. పి. స్కీములకు, 31 వేలు స్పెషలు పోలీసుకు ఆయుధములు బట్టలకు, తక్కినది రాష్ట్ర పెన్షనుఖర్చు, పోలీసు బత్తెములకు ఖర్చయినది.

భగత్ కున్వరురాం హత్య పరిశోధన

ఆర్. కె. సిధ్వాగారి ప్రశ్నకు జవాబిస్తూ, గత సెప్టెంబరు 2-వ తేదీన జరిగిన భగత్ కున్వరు రాంగారి హత్య గురించి ఇంకా సింధు సి. ఐ. డి. పరిశోధనలు సాగిస్తున్నారని సర్ గులాం హుసేను గారు తెలిపిరి. ఈ విషయంలో స్థానిక ప్రభుత్వమునకు పోలీసుకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరముల సారాంశము బయటపెట్టుట ప్రజాక్షేమానుకూల్యం కాదని వారు విచారించిరి.

సక్కరు అల్లరుల సందర్భమున 977 అరెస్టులు

సింధు అసెంబ్లీ బడ్జెటు సమావేశం యొక్క ప్రథమ అనధికార దినమున 29 అనధికారబిల్లులు ప్రవేశపెట్టడం, మూడు ఉపసంహరించడం (అందులో సింధుదేశంలో కట్నాలపద్ధతి రద్దుచేయ నెంచినది ఒకటి), గమ్మత్తుగానున్న ప్రశ్నకాలము ప్రస్తావింపదగిన గొప్పసంగతులు.

అనేక ఉపప్రశ్నాపరంపరకు సర్ గులాం హుసేనుగారు జవాబిస్తూ, సక్కరు అల్లరుల సందర్భమున ఇంతవరకు 977 మంది అరెస్టుచేయబడినారనీన్నీ, అందులో 919 గ్రామాలకు చెందినవారనీన్నీ చెప్పినారు. కొన్నిదినాలక్రిందట ఈ సందర్భమున చేయబడిన అధికారప్రకటనలోని వివరములను దృష్టపరుస్తు, వివరంగా విచారణజరిపిన కొంతమంది ప్రభుత్వోద్యోగులు సాంఘికపక్షపాతం కలిగి వర్తించారని ఫిర్యాదులువచ్చుట నిజమని ఒప్పుకొంటూ నేరస్థులను గట్టిగా శిక్షిస్తామని సర్ గులాంహుసేనుగారు సభకు నచ్చజెప్పారు. ఇద్దరు సబిన్‌స్పెక్టరులు, అయిదుగురు, హెడ్ కాన్‌స్టేబిలులు, 7 మంది కాన్‌స్టేబిలులు సస్పెండుచేయబడిరి. ఒక హెడ్ కాన్‌స్టేబిలు, 9 మంది కాన్‌స్టేబిలులు ప్రాసిక్యూటు చెయబడుచున్నారనిరి.

అసెంబ్లీ హాలు

అసెంబ్లీహాలును కట్టడానికి టెండర్లు ఆంగీకరింపబడినదనీన్నీ, అందుకు 9,97,000 రూపాయలు ఖర్చు అంచనా చేయబడెననీన్నీ శంకుస్థాపన ఫిబ్రవరి ఆఖరులోగా ఏర్పాటుచేయబడునన్నీ, భవననిర్మాణము 18 మాసములు పట్టునన్నీ మంత్రి నిచ్చద్దాసు వజీరానీగారు తెలిపిరి.

బిల్లులు

29 బిల్లులు ప్రవేశపెట్టబడినవి. ఆ తర్వాత, డా॥ హేమన్‌దాసుగారు, జేటిలేటి బిల్లును ఉపసంహరించారు. శ్రీ. ఘనశ్యాంగాను రివ్యూకోడు సవరణ బిల్లును, సిధ్వాగారు కరాచి మునిసిపలు చట్టసవరణబిల్లును ఉపసంహరించుకున్నారు.

1932 సం॥పు క్రిమినలులా సవరణ చట్టమును రద్దుచేయాలని సిధ్వాగారు తెచ్చిన బిల్లుపై చర్చ ప్రారంభమైనది. సభ లేచునప్పటికి ముగియలేదు.

ముస్లింలీగుపార్టీ సమావేశము

సింధు అసెంబ్లీలోని ముస్లింలీగుపార్టీ కరాచిలో సమావేశమై సక్కరు అల్లరులనురించి విచారణసంఘమును నియమించుటనురించి ప్రభుత్వంచేసిన ప్రకటనలు గతవారపు అధికారలెక్కలు పరిశీలించిరి. కాని ఏ నిర్ణయము చేయలేదు. హిందూమంత్రులు రాజీనామాయిచ్చిన తర్వాత ఏమి జరుగగలవో కాచియున్నారు.

కాంగ్రెసుపార్టీ హిందూపార్టీ కలిసి పనిచేయవలెను

నిచలదాసు వజీరానీగారి యింటిలో జరిగిన హిందూ సమాలోచనసభలో, హిందూ సంఘక్షేమముకొరకు, కాంగ్రెసు అసెంబ్లీపార్టీ, సింధు అసెంబ్లీలోని ఇతర హిందూసభ్యులు హిందూ స్వతంత్రపక్షంతో కలసి పనిచేయవలెనని కోరుచూ ఒక తీర్మానము చేయబడినది.

హిందూ పంచాయతుల ఫెడరేషను

సింధు అసెంబ్లీలోని హిందూ స్వతంత్రపక్ష సభ్యులకు హితము నిచ్చుటకుగాను రాష్ట్రములోని హిందూ పంచాయతుల ఫెడరేషను ఒకటి ఏర్పాటు చేయబడినది. సింధులోని హిందూ అభిప్రాయము శాసనసభ్యులందరికీ తెలియపరచుటకుగాను ఒక పలుకుబడిగల సంఘము నియమింపబడినది.

సింధు మంత్రివర్గమున విశ్వాసములేదు

హిందూ పంచాయతీ అధ్యక్షుడు గాంధీ పటేలుగార్లకు తెలుపుట

అల్లాబక్సు మంత్రి వర్గమునందు తమకువిశ్వాసము లేదనీన్నీ, అందులోని ఇద్దరు హిందూమంత్రులను ఉపసంహరిస్తున్నామనీన్నీ హిందూ స్వతంత్ర పార్టీ సభ్యులను మంత్రిపక్షమునుండి తీసివేస్తున్నామనీన్నీ సింధు హిందూ పంచాయతుల ఫెడరేషను నిర్ణయమును తెలుపుచూ, ఒకరు తప్ప తక్కిన కాంగ్రెసు పార్టీ సభ్యులందరును హిందూ నియోజక వర్గములనుండి ఎన్నుకొనబడినారు. గాబట్టి వారిని విశ్వాస రాహిత్య తీర్మానమును బలపరచవలసినదని కోరుచూ పంచాయతుల ఫెడరేషను అధ్యక్షుడు వి. టి. కాకూరుగారు గాంధీ మహాత్మునికి, సర్దారు పటేలుగారికి తంతి నిచ్చినారు.

"ఇటీవల సింధు దేశంలో జరిగినసంఘటనలు ప్రస్తుత మంత్రివర్గము హిందూక్షేమం రక్షించేటందుకు శక్తియోగ్యత లేకున్నదని రుజువు చేసినవి" కాబట్టి హిందూ క్షేమ రక్షణ శాస్త్రీతలను గవర్నరు వహించవలసిందని కోరుచూ ఫెడరేషను కార్య నిర్వాహకవర్గము అంతకుముందు తీర్మానించినిది.

గాంధి-రాజప్రతినిధి సంభాషణలు

బొంబాయి ప్రసంగమును స్పష్టపరుపవలెనని మహాత్ముడు కోరును

(మా ప్రత్యేక నిలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 30:—

ఇదివరకువలె ఈమాటు రాజప్రతినిధిగృహమునందు కాంగ్రెసు, ముస్లిమ్‌లీగు నాయకుల సమావేశము జరుగదనియు, గాంధికిని, రాజప్రతినిధికిని సంభాషణలు జరుగుననియు తలంపబడుచున్నది. రాజప్రతినిధి, బొంబాయిలో గావించియుండిన ఉపన్యాసమును స్పష్టపరుపవలెననియు, ఎంత కాలములో భారతదేశమునకు అధినివేశప్రతిపత్తి యొసంగదలచు చున్నారో చెప్పవలసినదనియు మహాత్ము డడుగును. కాంగ్రెసువారును, లీగువారును ఒడంబడికకువచ్చినప్పుడే అధినివేశప్రతిపత్తి యొసంగెదరా యని ఆయన కనుగొనును. రాజప్రతినిధి బొంబాయిలో జిన్నాగారితో మాట్లాడియుండుటనేది ఆయన అభిప్రాయములు రాజప్రతినిధికి తెలిసియేయున్నది. ఆయలు కమిషను కోర్కె నిరాకరింపబడినవిషయమై లీగు వర్కింగు కమిటీవా రేమి తలతురో, తమ అభ్యర్థనకు యే అధికారముల నిత్తురో చూడవలసియున్నది. గాంధి రాజప్రతినిధి సంభాషణల వలన తృప్తికరమగు ఫలితము కలుగునో రాజప్రతినిధి అన్నిపార్టీల నాయకులసభను సమావేశపరచి తాత్కాలికముగానైనను లీగు కాంగ్రెసువారికి ఒడంబడిక కలుగజేయ ప్రయత్నించును. రాష్ట్రపరిపాలనములోను, కేంద్రప్రభుత్వమునందును లీగు కాంగ్రెసు సమష్టి బాధ్యతపై నాధారపడు పరిష్కారము ఆయన కలిగింప ప్రయత్నించును. సంభాషణలు గాంధీగారికి సంతృప్తికలిగింపనిచో రాజ్యాంగ సంబంధములగు సంభాషణలు ప్రస్తుతం ఆపియుంచబడును. యుద్ధసమయమున గొప్ప రాజ్యాంగ సూర్పులే వియు జరుగవనియు, యుద్ధసమయమున కాంగ్రెసుకును, లీగుకును ఒడంబడిక కలిగించుటకు ప్రయత్నములు జరుగుననియు తలపవచ్చును. యుద్ధసమయమున ఈ రెండు గొప్ప సంస్థలకు ఒడంబడికకురురుచో నది స్థిరముగా నుండవచ్చును. ఢిల్లి సంభాషణఫలితము తేలువరకు, గవర్నరుజనరలు కార్యనిర్వాహకవర్గమునందలి భాగీలకు ఎవ్వరిని నియమింపరు. గాంధిగారు ఢిల్లీలో నుండు 10 రోజులలోను గాంధి రాజప్రతినిధిగారలకు చాల సమావేశములు జరుగునని తెలియుచున్నది. (తంతి)

రిజర్వు బాంకు చట్టము

రెండు ముఖ్య సవరణలు చేయబడునట

న్యూఢిల్లీ, జనవరి 29:—

జరుగనున్న కేంద్ర అసెంబ్లీ సమావేశములో రిజర్వుబాంకు చట్టమునందు రెండుముఖ్యసవరణలు చేయబడునని యూనైటెడు ప్రెస్సుకు తెలుస్తున్నది.

బాంకు లెక్కల సంవత్సరము జనవరినుండి డిసెంబరు వరకుగాక, జూలైనుండి జూనువరకు చేయవలెనేది ఒకసవరణ. చట్టరీత్యా బ్యాంకు తయారుచేయవలసిన నివేదికను సిద్ధపరచుటకు తగువ్యవధి పొందుటకుగాను ఈ మార్పు చేయబడవలచినారు. ఇప్పుడు బాంకుకు పనితొందర కాలములో ఈ నివేదిక తయారు చేయవలసి వచ్చుచున్నది.

త్వరలో ఏర్పరచబడనున్న సింహళ ప్రభుత్వపు కరెన్సీబోర్డునకు రిజర్వుబాంకు ఏజెంటుగా పనిచేయుటకు అధికార మిచ్చుటకు రెండవ సవరణ ఉద్దేశింపబడినది. ఇండియాలోను కరెన్సీలకు గల సంబంధమును సాగించుటకు ఇది ఉద్దేశింపబడినది.

మౌలానా నవురుద్దీనుగారి రాజీనామాను రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘంవా రంగీకరించుట

ఢిల్లీ, జనవరి 29:—

భారత కాంగ్రెసు కార్యసంఘంవారు ఢిల్లీలో ప్రత్యేకంగా వక ఎలెక్షను ట్రిబ్యునలు నేర్పరచడంవల్ల తన ఆత్మ గౌరవానికి భంగం కలిగిందని ఢిల్లీ రాష్ట్రీయ కాంగ్రెసు సంఘపుపాధ్యక్షుడుగా వున్న మౌలానా నౌరుద్దీను విహారిగారు ఆ పదవికి రాజీనామా నిచ్చారు. రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘంవారు మౌలానాగారి రాజీనామా నంగీకరించారు.

(అ. ప్రె.)

స్వతంత్ర పార్టీ సభ్యులను మంత్రిపక్షమునుండి తీసివేస్తున్నామనీన్నీ సింధు హిందూ పంచాయతుల ఫెడరేషను నిర్ణయమును తెలుపుచూ, ఒకరు తప్ప తక్కిన కాంగ్రెసు పార్టీ సభ్యులందరును హిందూ నియోజక వర్గములనుండి ఎన్నుకొనబడినారు. గాబట్టి వారిని విశ్వాస రాహిత్య తీర్మానమును బలపరచవలసినదని కోరుచూ పంచాయతుల ఫెడరేషను అధ్యక్షుడు వి. టి. కాకూరుగారు గాంధీ మహాత్మునికి, సర్దారు పటేలుగారికి తంతి నిచ్చినారు.

"ఇటీవల సింధు దేశంలో జరిగినసంఘటనలు ప్రస్తుత మంత్రివర్గము హిందూక్షేమం రక్షించేటందుకు శక్తియోగ్యత లేకున్నదని రుజువు చేసినవి" కాబట్టి హిందూ క్షేమ రక్షణ శాస్త్రీతలను గవర్నరు వహించవలసిందని కోరుచూ ఫెడరేషను కార్య నిర్వాహకవర్గము అంతకుముందు తీర్మానించినిది.

యుద్ధ లాభములు

ఇండియా ప్రభుత్వంవారి పన్ను

బిల్లుపై వరములు

న్యూఢిల్లీ, జనవరి 27:—

యుద్ధము మూలముగా ఇండియా ప్రభుత్వంవారి ఖర్చు ఎక్కువగనుచున్నది గనుకను యుద్ధము మూలముగా ధరలు హెచ్చి వర్తకులకు పారిశ్రామికులకు ఎక్కువ లాభములు లభించుచున్నవి గనుకను ఈ అదనపు లాభములమీద పన్ను విధించు నిమిత్తం ఇండియా ప్రభుత్వంవారొక బిల్లును భారతశాసనసభలో ఫిబ్రవరి 6 వ తేదిని ప్రవేశపెట్టనున్నారు. బిల్లును ఎక్సెసు ప్రాఫిట్సుబిల్లు అనగా అదనపు లాభములమీద పన్ను విధించు బిల్లు అని పేరు.

ప్రమాణమును లాభమును నిర్ణయించి, ఆలాభముకన్న, ఏ సంవత్సరమున కీ పన్ను విధించుచున్నారో ఆ సంవత్సరమునకు వచ్చిన లాభమెంత హెచ్చో ఆ హెచ్చుదలను అదనపు లాభముగా పరిగణించి వానిలో సగమును పన్నుగా వసూలుచేయుటకు బిల్లు ఏర్పాటుచేయుచున్నది. ఇండియా ప్రభుత్వం నిర్ణయించు తేదీనుండి బిల్లు అమలుకు వచ్చును. రద్దు చేయునంతవరకు అమలులో నుండును.

బిల్లు ఎవరికి వర్తించును?

1922 వ సంవత్సరములో చేయబడిన ఆదాయపు పన్ను చట్టములోని 4 వ సెక్షనుయొక్క మూడవ సబ్ సెక్షను ప్రకారం ఏలాభ మొత్తములమీద ఆదాయపుపన్ను విధించకుండ మినహాయించిరో ఆ లాభ మొత్తములమీద ఈ పన్ను విధించకుండ ఈ బిల్లులోని 4 వ క్లాజు మినహాయించుచున్నది.

1922 సంవత్సరములో చేయబడిన ఆదాయపు పన్ను చట్టములోని 4 వ సెక్షను మొదటి సబ్-సెక్షను (బి) క్లాజు యొక్క ఒకటవ రెండవ సబ్ క్లాజుల ప్రకారం లాభంలోని కొంత భాగమునుమీద మాత్రం ఆదాయపు పన్ను చెల్లించవలసియున్నచో లాభంలో ఆ భాగముమీద మాత్రమే ఈ బిల్లు పన్ను విధించుచున్నది. వ్యవహారనిర్ణయస్థాన మిండియాలో లేక, యావత్తు లాభము బ్రిటిషిండియా బయటచేయు వ్యవహారము మూలముగానే లభించి లాభాధికారులు బ్రిటిషిండియాలో సామాన్యముగ కాపురస్థులుగాక కేవలము కాపురస్థులు మాత్రమగుచో ఈ పన్ను విధింపరు. లాభాధికారులు బ్రిటిషిండియాలో కాపురస్థులు గాకపోయినగాని, అట్టివారి లాభములో కొంతభాగము, బ్రిటిషిండియాలో లభించినను, బ్రిటిషిండియాలో లభించినట్లుగా భావించుటకు 1922 వ సంవత్సరపు ఆదాయపు పన్ను చట్టముప్రకారము వీలున్నను, అట్టి భాగము మీదమాత్రమే ఈ పన్ను విధించబడును. బ్రిటిషిండియాలో కాపురస్థులు మాత్రము సామాన్యముగ కాపురస్థులు గాక ఇండియాలో వ్యవహార నిర్ణయస్థాన మున్నచో అట్టివారికి ఈమాత్రము వర్తించను.

ఈవిధముగా, బిల్లుప్రకార మెవరిమీదపన్ను పడునో ఎవరిమీదపడదో బిల్లులోని నాలుగవదు క్లాజులు వివరించుచున్నవి.

ప్రమాణమగు లాభము

1935 నుండి 1938 వరకు వచ్చిన లాభములను బట్టి ప్రమాణలాభము నిర్ణయింపబడును. అది ఈ క్రిందివిధముగ :-

(1) 1937 మార్చి 31 తో అంతమొందిన సంవత్సరమునకు ఆదాయపు పన్ను విధించు నిమిత్తం 1922 సంవత్సరపు ఆదాయపు పన్ను చట్టములోని రెండవ సెక్షను ప్రకారం తత్పూర్వ సంవత్సరముగా పరిగణింపబడిన సంవత్సరం గాని 1938 మార్చి 31 తో ఆఖరైన సంవత్సరమునకు ఆదాయపుపన్ను విధించునిమిత్తము తత్పూర్వ సంవత్సరముగా పరిగణింపబడిన సంవత్సరం గాని, (2) 1937 మార్చి 31 తో ఆఖరైన సంవత్సరమునకు ఆదాయపుపన్ను విధించునిమిత్తం తత్పూర్వ వత్సరముగా భావింపబడిన వత్సరమును 1939 మార్చి 31 తో ఆఖరైన సంవత్సరమునకు ఆదాయపుపన్ను విధించునిమిత్తం తత్పూర్వ వత్సరముగా భావింపబడిన వత్సరమును,

(3) 1938 మార్చి 31 ఆఖరైన సంవత్సరమునకును 1939 మార్చి 31 తో ఆఖరైన వత్సరమునకును పైవిధముగ పూర్వవత్సరములుగ భావింపబడిన వత్సరములు.

పైన తెలిపిన మూడు కాలపరిమితులలో దేనిపైన పన్ను చెల్లించునతము వర్తించవచ్చును.

అట్లు వర్తించిన కాలపరిమితిబట్టి ప్రమాణ లాభము నిర్ణయింపబడును.

(1) 1936 మార్చి 31 కి పూర్వమే స్థాపితమై జరుగుచున్న వ్యవహారములో ఏసంవత్సరమునకు పన్ను విధించుటో ఆసంవత్సరమునకును, వర్తించినట్టి కాలపరిమితిని కాలములో ఏ దామాషాయున్నదో ఆదామాషాయే వర్తించిన కాలపరిమితిలో లభించిన లాభమునకును, ప్రమాణలాభమునకునుఉండును. ఐతే పన్ను విధింపబడు సంవత్సరములోకన్న, వర్తించిన కాలపరిమితిలో ఎక్కువ పెట్టుబడిగాని, తక్కువ పెట్టుబడిగాని వినియోగించియున్నచో, ఆ హెచ్చు తగ్గులకు స్టాట్యూటరీ పర్సెంటేజిని వర్తింపచేయుటవల్ల తేలుఫలితమునుబట్టి ప్రమాణలాభము హెచ్చుగా గాని తక్కువగా గాని నిర్ణయింపబడును. (ప్రమేయమ్ము

పెద్ద జర్మను విమానదండయాత్ర

ఇంగ్లాండు కోస్తాపై 400 మైళ్లవరకు

చాలా నావలపై బాంబులు వేయబడెను

2 నావలు జలాంతర్గాములచే ముంచబడెను. 1 నావ మందుగనిచే మునిగెను.

లండను, జనవరి 29:—

నేటి యుదయము 9 గంటలు మొదలు మధ్యాహ్నం 12 గంటలవరకు జర్మనువిమానములు ఒక పెద్ద దండుగా ఇంగ్లాండు కోస్తానొదకు దండెత్తివచ్చెను. కోస్తావెంటనున్న బ్రిటిషు నావలపై బాంబులను వేసెను. ఇంగ్లాండు యొక్క తూర్పుకోస్తావెంట దక్షిణమునున్న కెంటుమండలతీరము మొదలుకొని ఉత్తరమున టేవదీ ముఖద్వారము వరకును 400 మైళ్లవరకు జర్మను విమానములు విస్తరించి దండయాత్ర సల్పెను. క్రిందనుండి విమానప్రతిఘటన ఫిరంగులు కొల్చబడెను. బ్రిటిషువిమానములు జర్మను విమానముల నెదిరించుటకు పైకి ఎగిరెను. పొగమంచు ఆవరించియుండుటవల్ల చూపు బాగా కన్పింపకపోయినను బ్రిటిషువిమానములు జర్మను విమానములను ఎదిరించి వెంటాడి తరిమివేయుచున్నవి.

లండను, జనవరి 29:—

ఇంగ్లాండు తూర్పు కోస్తా వెంటనున్న పట్టణములలోను, కొంచెం లోపట్టుగానున్న పట్టణములలోను నేటిఉదయము 9 గం॥ 10 గం॥ మధ్య శత్రువిమాన ప్రబోధనాదములు చేయబడెను. ప్రజలు భద్రమైనచోట్లకు వెళ్లి దాగుకొనిరి. ఫిరంగిమోతలు లోతట్టుగా నున్న పట్టణములలో వినిపించలేదు. ఒక గంట నేపైన తర్వాత శత్రువిమానభయము తొలగినట్లుగా హెచ్చరిక ధ్వనులు చేయబడెను. పైచుట్టిల్లలో క్రిందనుండి ఫిరంగులు కాల్చబడెను. జర్మను విమానములు సముద్రతీరమును దాటి దేశములోనికి పోలేదు. ఉత్తర ప్రాంతములోని గ్రామాలలో శత్రువిమానములు వచ్చుచున్నవని హెచ్చరించుటకు పాదిరేసుల్లలోని గంటలు జేగంటలు మ్రోగింపబడెను. పోలీసులు యీలలు వేసిరి. పైపింగులోను, యార్కుషైరులోను యిట్టి శత్రుప్రమాదప్రబోధము చేయుట కిదియే మొదటి పర్యాయము. యార్కుషైరులో చేయబడిన హెచ్చరిక 40 మైళ్లు దూరము వరకు విస్తరింపజేయబడెను. బడిపిల్లలు, ఉపాధ్యాయులు భద్రమైన మరుగు ప్రదేశములలో దాగుకొనిరి. ఒక లోతట్టు పట్టణములో మేజర్టైటు కోర్టులోని ముద్దాయిలు అసమయంలోనే కోర్టులో హాజరైరి. శత్రువిమాన ప్రబోధనాశబ్దములు మ్రోగుచుండెను కోర్టులో వారు హాజరైరి.

యార్కుషైరు కోస్తా వెంట శత్రువిమానములు వచ్చుచున్నవను హెచ్చరిక నాదములు చేయబడుచుండగానే, శత్రువిమానములను ఎదిరించుటకై బ్రిటిషు విమానములు ఆతీరము మీదుగా పోవుచుండెను. సముద్రములో పెద్ద బాంబులు ప్రేలినట్లుగా ధ్వనులు వినిపించెను. అట్టి ప్రేలుడు ధ్వనులు 9 వినిపించెనని ఒకడు చెప్పెను.

లండను, జనవరి 29:—

ఉత్తరమునస్కాట్లండువద్దనున్న షెట్లండు దీవుల మీద నేటిసాయంకాలము విదేశీయవిమానములు ఎగిరెను. వాటిని తరుముటకు బ్రిటిషువిమానములు పైకెగిరెను. 40 నిమిషములయినపిమ్మట శత్రువిమాన ప్రమాదం తొలగినదని భద్రనాదము చేయబడెను.

నావలపై బాంబులువేయబడుట

పైనుపైనుప్రాంతంలో (1) 'లా సు వెర్సు' అనునావమీద జర్మనువిమానముచే 7 బాంబులు వేయబడెను. కాని ఆబాంబులలో ఒక్కటియును దానికి తగులలేదు. బ్రిటిషువిమానాలు వచ్చి ఆ జర్మనువిమానమును పారదోలెను.

మరొక జర్మనువిమానము (2) 'ఇంపీరియలు మారూక్కు' అను స్టీమరుమీద (స్కాట్లండు కోస్తాకు దగ్గరలో) బాంబులువేసెను. బ్రిటిషు విమానములు రాగానే ఆ జర్మనువిమానము పారిపోయెను. దానిమీద బ్రిటిషువిమానములు ఫిరంగులు కాల్చెను. అటుపిమ్మట పైనుపైనుకు జర్మనువిమానములు వచ్చెను. ఇంకను దక్షిణముగా నొక జర్మనువిమానమురాగా, బ్రిటిషువిమానములు దానిని వెంటాడెను. బ్రిటిషువిమానమునకు ఒక్కతోటాడెబ్బలగిలెనుగాని బ్రిటిషువిమానమునకు యేమీ నష్టము కలుగలేదు.

అటుపిమ్మట యార్కుషైరు తీరమువద్దకు కొన్ని జర్మనువిమానములు వచ్చెను. 2 చిన్న నావలపై బాంబులువేసెను.

అటుపిమ్మట ఉదయము బాగా ప్రొద్దెక్కిన తర్వాత జర్మనువిమానములు ఇంకను ఇంగ్లాండు తూర్పుకోస్తావెంట చాలాదక్షిణమునకు అనగా కెంటుజిల్లా కోస్తాకు వచ్చెను. ఈక్రిందినావలపై బాంబులను వేసెను (5) మిరియం (6) బ్రిటిషు ఆఫీసరు (7) అల్బెర్టామారూక్కు (8) డానీ బ్రిన్ ఇవిగాక ఇంకను మరికొన్ని నావలపై యీ దినమున వేయబడిన వానిమీద గూడ బాంబులువేయబడెను. (9) స్టాన్ బర్న్ (10) ఓటర్పూలు (11) నిట్యూలీ (12) వెల్వాక్కు.

ఇంగ్లాండు తూర్పు కోస్తామీద నేటి యుదయము 18 జర్మను విమానములు దండెత్తెనని అంచనా వేయబడెను. ఉత్తరమున షెట్లండు దీవులకద్ద సముద్రప్రాంతములో నేటి మధ్యాహ్నము చాలా బాంబులు వేయబడెనట. కాని నష్టమేమియు కలుగలేదు. అచట బ్రిటిష్‌విమానములు వచ్చెగాని బ్రిటిషువిమానములకు యేమీ నష్టము కలుగలేదు.

మందుగని సముద్రతీరంవద్ద ప్రేలుట

ఒకమందుగని ఇంగ్లాండు ఆగ్నేయ సముద్రతీరమువద్దకు కొట్టుకొనివచ్చి ఒడ్డునప్రేలెను. సముద్రతీరపు ఒడ్డుననున్న ఒకకట్టడముయొక్క ముందుభాగము ఆ ప్రచండమైన ధ్వనికి విరిగిపడిపోయెను. ఇనుము సిమెంటు కంకరతో కట్టిన భాగమైనను విరిగిపడెను. ఆ సిమెంటు కంకరగోడ 3 అడుగుల ఘనమైనది ఆ మందుగని ప్రేలినది. ఆ మందుగని ప్రేలినప్రదేశము నుండి చుట్టుప్రక్కల రెండు ఫర్లాంగుల ప్రదేశములోనున్న భవనములయొక్క వందలకొలది కిటికీల అద్దములు తుత్తునియలయ్యెను.

మూడురోజులక్రింద ముంచబడిన రెండు నావలు

లండను, జనవరి 29:—

26-1-40 తేదీని "ఎవరిని" అను లట్వియా దేశపు స్టీమరు జర్మను జలాంతర్గామిచే ఉత్తర సముద్రంలో ముంచబడెను. దానిలో 30 మంది నావికులు నేడు స్కాట్లండులోని తూర్పుకోస్తాలోని ఒక రేవుకు చేరిరి రక్షితులలో ఇద్దరు స్త్రీజనులరు. ఆ నావ జలాంతర్గామిచే ముంచబడెనని వారు చెప్పిరి. ఆ నావికులు 3½ రోజులు సముద్రమునిమీదనే అల్లాడుచుండిన పిమ్మట రక్షింపబడిరి. ఒక్క యిట్వియనుమాత్రం కన్పించలేదు. అప్పుడే ఆనాడే (26-1-40 తేదీని) "పుడ్ పీను" అను నార్వే దేశపు స్టీమరుకూడా జర్మను జలాంతర్గామిచే ముంచబడెను. ఈ నావలోని 8 మంది నార్వే దేశస్థులు క్షేమంగా ఒడ్డుకు చేర్చబడిరి. 10 మంది మాత్రము కన్పించుటలేదు.

"ఎక్సుమవుతు"లోని శవములు ఒడ్డుకు కొట్టుకొనివచ్చుట

ఇదివరలో "ఎక్సుమవుతు" అను బ్రిటిషు యుద్ధనావ జర్మనులచే ముంచబడెను. దానిలోని నౌకాదళోద్యోగియులు 15 మంది శవములు నేడు ఒడ్డుకు కొట్టుకొని వచ్చినవి. ఆ శవములకు ఒడిలివిండా చుమురు పట్టియున్నది. ఒక చిన్న పడవ తాలూకు కొయ్యముక్క కూడా ఒకటి కొట్టుకొని వచ్చినది. ఆ కొయ్య ముక్కమీద "ఎక్సుమవుతు" అను మాటలు రంగుతో వ్రాయబడియున్నవి. ఆ శవములు ఎక్సుమవుతులో నుండిన వారివే అని యూహింపబడుచున్నవి.



బ్రిటిషు, ఫ్రెంచి నౌకాదళాధికారులు లండనులో సమావేశమై యుద్ధ ప్రతిక్రియలగూర్చి ఆలోచించుచున్నారు.

బ్రిటనులో అపరిమితమగు మంచుగాలి

రైల్వేసర్వీసులు ఆగిపోవుట

లండను, జనవరి 29:—

నిన్నరాత్రి బ్రిటనుయందంతయు విపరీతముగ గాలివీయుటచేతను, మంచు పడుటచేతను రైలు బండ్లు బస్సులు ప్రయాణమొనర్చుటకు వీలులేక పోయెను. కడచిన 10 సంవత్సరములలో ఇంకటి గాలి మంచు కురియలేదనియే చెప్పవచ్చును. లండనునుండి ప్రయాణమైన ఎక్స్‌ప్రెస్ బండ్లు ఎంతో కష్టముపైన గంటకు పదిమైళ్ల చొప్పున ప్రయాణమొనర్చినవి. కాని కొంతకాలము ప్రయాణమొనర్చిన పిమ్మట విపరీతమగు గాలివల్లను, దట్టముగ మంచు కురియుచుండుటచేతను ఎచ్చటనున్న రైలుబండ్లు అచ్చట నిలచిపోయినవి. మోటారుబస్సులు కూడ నడచుటలేదు. దీనివల్ల పరిస్థితులన్నియు తారుమారైనవి. శీతవాతము ఆదివారము విశ్రాంతితీసికొనుటకై గ్రామాంతరములకు వెళ్లినవారు మరలతమ పనులయందు వచ్చి చేరుటకు వీలులేనివిధమున చిక్కుకొనిపోయిరి. రైలుబండియందు మార్గమధ్యమున కొన్ని గంటలకొలదు నిలచియుండవలసివచ్చుటచే రైళ్లయందున్న వారందరు ఉపవాస మొనర్చవలసివచ్చెను. మామూలుప్రకారము బండ్లుకదుచుటకు వీలులేదనియు, రెండు మూడుబండ్లు మాత్రమే నడుచునని యును, కొవుత మిగుల ముఖ్యమగు పనులున్నవారుతప్ప ఇతరులు తమ ప్రయాణములను మానుకొనవలయునని కోరుచూ రైల్వేకంపెనీలు ప్రకటనలు గావించినవి. ఎలెక్ట్రిక్ బండ్లకు బదులు, స్టీము ఇంజను బండ్లను నడుపవలెనని అధికారులు ప్రయత్నించుచున్నారు.

స్కాట్లండులోను, ఉత్తర ఐర్లాండులోను, గాలి మరింతవిపరీతముగా నుండుటచే రయిల్వే సర్వీసులు పూర్తిగా ఆగిపోయినవి. ఎచటనున్న రైళ్లు అచ్చటనే నిలచిపోయినవి. ఒక డైరెక్టరుల మీటింగుకు వెళ్లుచున్న గ్రేట్ వెస్టరన్ రైల్వేకంపెనీ చైర్మన్ హారన్ ప్రభువు గారు రైలుబండి నిలచిపోవుటచే మీటింగుకు హాజరు కాలేకపోయిరి.

జర్మను ప్రకటన

7 జర్మను దీవులు యుద్ధరంగములని గ్రహింపవలెను

బర్లిను, జనవరి 29:—

(1) బోర్కుం (2) జాయిస్టు (3) నార్డ్నీ (4) లాంగిరూను (5) స్పీర్కెరూను (6) మంగిరూను (7) సిల్టు అను యీ 7 జర్మను దీవులును బ్రిటియను ద్వీపసమూహంలోని చేరియున్నవి. ఇవి జర్మనీకి చెందినవై ఉత్తర సముద్రములోనున్నవి. ఈ దీవులున్న ప్రాంతము యుద్ధ రంగంగా పరిగణించవలసి యున్నదని జర్మను ప్రభుత్వం నేడు ప్రకటించెను. (రూటరు)

జపాను పట్టుదల

21 జర్మనులను విడిచిపెట్టవలెను

టోకియోలో బ్రిటిషు మకాముల ముట్టడి

టోకియో, జనవరి 29:—

"ఆసామారూరు" అను జపాను స్టీమరులో అమెరికానుండి జపానుకు ప్రయాణంచేయుచున్న జర్మనులలో 21 మందిని బ్రిటిష్‌వారు పట్టుకొని తీసికొనిపోయిరి. ఆ జపానునావ రెండు తటస్థరాజ్యాలమధ్య (అనగా అమెరికా జపాను దేశాలమధ్య) ప్రయాణం చేయుచుండగా బ్రిటిష్‌వారిట్టిపని చేయరాదనియు నదరు 21 మంది జర్మనులను బ్రిటిష్‌వారు విడిచిపెట్టవలసినదిగా ఇంగ్లాండును జపాను కోరదలంచియున్నదనియు, జపాను విదేశాంగ కార్యాలయోద్యోగి పత్రికాప్రతినిధులతో చెప్పెను. టోకియో నగరంలోఉన్న బ్రిటిష్‌వారి కోటను జపాను సేనలు తీవ్రంగా ముట్టడించుచున్నవనే సంగతి నిజమేనా అని ప్రశ్నింపగా, ఆ సంగతి నాకు తెలియదని ఆ విదేశాంగ కార్యాలయోద్యోగి చెప్పెను. ఫ్రెంచివారి ఇండోచైనామీదుగా చైనావారికి ఆయుధసామగ్రిని రవాణా చేయనిచ్చుట అక్రమమని జపాను అనేకమార్లు అభిప్రాయపడియుండెను. జపానుస్టీమర్లమీద జర్మనులను జర్మనీకి రవాణా చేయుచుండగా ఫ్రెంచివారి ఇండోచైనాసుండా చైనాకు ఆయుధసామగ్రులను రవాణా చేయుట అక్రమమని జపాను అభిప్రాయపడుట సర్వథాగా లేదని ఒక తటస్థరాజ్యపు పత్రికాప్రతినిధి పలికెను. అందుకు ఆ జపాను విదేశాంగ కార్యాలయోద్యోగి జవాబు చెప్పలేదు. (రూటరు)

పశ్చిమరంగం

కొలది విమాన సంచలనం

15 రోజులవరకు యుద్ధం సాగదు

మంచుగడ్డలు కరగిపోవుచున్నవి

ప్యారిస్, జనవరి 29:—

పశ్చిమరంగంలో మంచుగడ్డలు కరగుచున్నవి. కాని, మంచు ఆవరించియుండుటవల్ల వైమానికులకు చూపు కన్పించడంలేదు. అందువల్ల విమాన సంచలనం అంతగాలేదు. పోస్లేకు పడమరగా మాత్రం జర్మనుసైనికులు కొందరు దండెత్తివచ్చిరి. కాని వెనుకకు తరిమివేయబడిరి. రైనునదికి అటు యిటు ఉన్న ఉభయపక్షముల ఫిరంగులు కాల్చబడుచునే యున్నవి.

ఇంకొక 15 రోజులవరకు యుద్ధసంచలనం ఉభయపక్షములలోను ఉండజాలదు. రస్తాలన్నియు మంచుచే కప్పబడి రవాణాకి సాధనపరచి లేకుండా ఉన్నది. మంచుకరగి రస్తాలు బాగుపడేవరకు యుద్ధసంచలనం ఉండజాలదు.

వానజల్లు కురియుటవల్ల విమానాలకు చూపు కన్పించడంలేదు. వేసవిలోనే సైనిక దళములు మాత్రం తిరుగుచున్నవి. (రూటరు)

ఇటలీ సంరక్షణపు తేర్పాటులు

సైనికాధికారులతో మనులోని సంప్రదించుట

రోము, జనవరి 29:—

సైనికశాఖ సహాయమంత్రి తెవరలు సోదుగారితోను, మరికొంతమంది సైనికాధికారులతోను నేటిదినము సీనరు ముసులోనిగారు ఒక గంటకాలము సంభాషణ జరిపిరి. ఇటలీ సరిహద్దులవద్ద గావింపబడుచున్న సంరక్షణపుతేర్పాటుల గురించి అన్నివివరములను ముసులోనిగారు తెలిసికొనిరి. ఇంకను జరుపవలసిన సంరక్షణపు తేర్పాటుల గురించియు, సైనికుల సంఖ్యను వృద్ధి చేయుటను గురించియు సంభాషణలు జరిగెనని తెలియుచున్నది.

జర్మనీతో క్రొత్తవర్తకపత్రములు

జర్మనీతో బాల్కను రాజ్యాలు వ్రాసికోవలెను

జర్మనీ - రుమేనియా వ్యాపారపు కంట్రోలరుగా క్రొత్త జర్మను అధికారి

ప్రాత వర్తకపత్రములు మార్చినెలలో అంత్యమగును

రుమేనియాలోని కిరసనాయిలుగనులను నిర్వహించుటకు జర్మనులు రుమేనియనులు కలిసిన జాయింటు వర్తకసంఘము లుండవలె నని జర్మనీపట్టుదల

లండను, జనవరి 29:—

రుమేనియానుండి జర్మనీకి సప్లయి కావలసిన కిరసనాయిలునుగూర్చి ఇటీవల అనేక వదంతులు వ్యాపించెను. ఈవిషయమును గూర్చిన నిజమందర్భము లెవ్వియనగా:—

జర్మనీకి తన యుద్ధావసరములకై ఎక్కువ కిరసనాయిలును సప్లయిచేయవలసినదిగా రుమేనియాను జర్మనుప్రభుత్వం అంతకంతకు ఒత్తిడిచేసి అడుగుచున్నది. రుమేనియాలోని కిరసనాయిలు గనులలో ఉత్పత్తిచేయబడు యావత్తు కిరసనాయిలు ఎక్కడెక్కడకు ఎంతెంత రవాణాకావలెనో కంట్రోలుచేయుటకయి ఒక కిరసనాయిలు బోర్డును (అధికారవర్గమును) రుమేనియాప్రభుత్వం ఇటీవల నియమించెను. రుమేనియాలోని కిరసనాయిలు గనులలో చాలాభాగము బ్రిటిషువర్తక సంఘములచేతను ఫ్రెంచి వర్తక సంఘములచేతను నిర్వహింప బడుచున్నవి. కనుక యీ బ్రిటిషు ఫ్రెంచి వ్యాపారపుకంపెనీల చేతులలోనున్న రుమేనియను కిరసనాయిలు గనులలోని కిరసనాయిలు జర్మనీకి సప్లయిచేయబడగూడదని ఫ్రెంచివారును బ్రిటిషు వారును అభ్యంతర పరచుచున్నారు. ఫ్రాన్సు ఇంగ్లాండులకు యెంత కిరసనాయిలు సప్లయి చేయుటకు రుమేనియా తన వర్తకపు ఒడంబడికల ప్రకారం ఒప్పుకొనియున్నదో అంత కిరసనాయిలును సప్లయిచేయకుండా ఆటంకములను కల్పించుట మా ఉద్దేశం కానని రుమేనియాప్రభుత్వం మిత్రమండలివారితో చెప్పుచున్నది. కాని, జర్మనీతో రుమేనియాకుగల వర్తకవ్యాపారము రుమేనియా యొక్క ఆర్థికసౌభాగ్యమునకు చాలా ముఖ్యమైనదనియు, కనుక జర్మనీతో గల లావాదేవీల విషయమై కూడా రుమేనియా శ్రద్ధగా ఆలోచించవలసియున్నదనియు మిత్రమండలితో రుమేనియా చెప్పుచున్నది. ఈవ్యవహారసందర్భములో ఫ్రాన్సు ఇంగ్లాండుల ప్రతినిధులు రుమేనియాకు వెళ్లి రుమేనియా ప్రభుత్వంతో సంప్రతించుచున్నారు. రుమేనియాను ఫ్రాన్సు ఇంగ్లాండులు ఎంతమాత్రమును బెదరించుట లేదు.

మిత్రమండలి రాజ్యాలు రుమేనియాతో స్నేహభావమును వదలుకొనదలంచినట్లుగా బెదరించుచున్నారనే వదంతి అసత్యమని నేటి యుదయము లండనులోని అధికారులు ఖండించిరి.

జర్మనీ-రుమేనియా వర్తకసంబంధములు

బుఖారెస్టు, జనవరి 30:—

రుమేనియా - జర్మనీలకు గల పరస్పర వ్యాపారమును కంట్రోలు చేయుటకై క్రొత్తగా జర్మనుప్రభుత్వమువారు డా॥ న్యూబాకరుగారిని జనరలు కంట్రోలరుగా నియమించిరి. ఇతడు ఇదివరలో ఆస్ట్రియాలో వియ్నా నగర పరిపాలకాధ్యక్షుడుగా నుండెను.

జర్మనీ-రుమేనియాకు మధ్య గతసంవత్సరం మార్చినెలలో ఒక వర్తకపు ఒడంబడిక వ్రాసికొనబడియుండెను. ఆ ఒడంబడికలో ప్రత్యేకంగా ఒక భాగం కలదు. రుమేనియాలో కిరసనాయిలు గనులను నిర్వహించుటకును రుమేనియాలోని మ్రానుల కలపను ఇతర వస్తు సామగ్రులను వ్యాపారపు సరకులుగా అమ్ముచుటకును జర్మనులు, రుమేనియనులు కలిసిన జాయింటు వర్తకపుకంపెనీలను ఉత్తరోత్తర ఏర్పాటుచేయవలయునని ఆ ఒడంబడికలోని ఆ ప్రత్యేకభాగంలో సంకల్పింపబడియుండెను. కాని, ఆ సంకల్పమును అమలుపరచుటకు వీలులేకుండా రుమేనియా ప్రభుత్వం ఇంతవరకును ఆటంకపరచుచున్నది. ఇకముందు యీ సంకల్పము అమలులోనికి రావలెనని జర్మను కంట్రోలరు అను డా॥ న్యూబాకరుగారు బహుశః రుమేనియా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసెదరు. ఇందుకు రుమేనియా సమ్మతించేయెడల ఇకముందు నుండియు రుమేనియాలోనుంచి జర్మనీకి పోవలసిన సరకులన్నియు రుమేనియను వాగన్లలోనే సులభంగా రవాణా కాగలవు. ఈ విధముగా రుమేనియా సరకులు సమృద్ధిగా జర్మనీకి సప్లయిచేయబడినయెడల అందుకు ప్రతిఫలంగా రుమేనియాకు జర్మనీ ఒక సహాయము చేసెదనుచున్నది. రుమేనియావద్దనుండి ట్రాన్సిల్వేనియా తనకు రావలెనని హంగరీదేశము రుమేనియాను ఒత్తిడిచేయకుండా హంగరీని ఎదిరించెదనని జర్మనీ చెప్పదలంచియున్నది. రుమేనియాలో చేరిన బెస్సరాబియాను తనకు యిచ్చివేయవలెనని రుమేనియాను రష్యాప్రభుత్వము ఒత్తిడిచేయకుండునట్లుగా తన పలుకుబడివల్ల రష్యాను ఒప్పించెదనని రుమేనియాతో జర్మనీ చెప్పదలచియున్నది.

బాల్కనురాజ్యాలు క్రొత్తవర్తకపత్రములు వ్రాసికోవలెను

ప్యారిస్, జనవరి 30:—

యుగోస్లావియాలోని బెల్గ్రేడు నగరము నుండి ఫ్రాన్సు యీ క్రిందిరీతిగా వార్తనుచ్చెను:

జెకోస్లోవేకియాలో చేరియుండిన బొహీమియా, మొరేవియా అనునవి జర్మనుప్రభుత్వ రక్షిత రాజ్యములుగా నున్నవి. జర్మను ప్రభుత్వము ఇతర రాజ్యాల పరకులకు ఏవిధమైన సుంకనిర్ణయ పద్ధతిని వర్తింపజేయుచున్నదో ఆ సుంక నిర్ణయ పద్ధతియే బొహీమియా, మొరేవియా పరగణాలకుకూడా ఇకముందు వర్తించును. కనుక జర్మను వ్యాపార నిర్ణయముచే యీ రక్షిత రాజ్యమునకు కూడా వర్తించును. ఈవిధముగా జర్మనీలో వ్యాపారపద్ధతిలో యిమార్చి మాసాంతమునగాని, ఏప్రిలులోగాని ఐక్యమగును. ఇప్పటివరకును అమలులోనున్న వర్తకపు ఒడంబడికలన్నియు ఏప్రిలు 1 తేదీనుండి చెల్లవు; రద్దుఅగును. కనుక, యీ జర్మను పరిరక్షిత రాజ్యంతో క్రొత్త వర్తకపు ఒడంబడికలను బాల్కను రాజ్యాలవారు వ్రాసికొను విషయమై రాయబారములు సాగింపబడును. కనుక యీ సంప్రతింపులలో బాల్కనురాజ్యాల ప్రభుత్వములు పాల్గొనవలసినదిగా కోరబడుచున్నారు. అని జర్మనుప్రభుత్వం రుమేనియా ప్రభుత్వానికి తెలియజేసినది. (రూటరు)

జర్మను దౌష్ట్యము

ఫ్రెంచి ప్రధాని యుపన్యాసము

"ఓడినజాతిని నాశనంచేయుట హిట్లరుపద్ధతి"

ప్యారిస్, జనవరి 29:—

ఫ్రెంచి ప్రధాని డెలాడీరుగారు ఫ్రెంచిరేడియోలో ఉపన్యసిస్తూ ఇట్లు చెప్పిరి:—

ఓడిన జాతివారిని సర్వనాశనంచేయడం హిట్లరుయొక్క పద్ధతిగా నున్నది. మానవులు హిట్లరుకు పశువులమందగా కన్పించుచున్నారు. ప్రజలు తిరుగబడకుండా ముందుగా వారిలో శ్రేష్ఠులైనవారినందరిని హిట్లరు నాశనంచేస్తాడు. జెకోస్లోవేకియాలోను పోలండులోను నున్న శ్రేష్ఠులు బానిసలవలె ఉంటున్నారు. ఇటువంటి జర్మను క్రూరులమాలంగా యూరోపులోని రాజ్యాలన్నియు గడగడలాడుచున్నవి. కాని పశ్చిమరంగంలో నిలువబడియున్న సేనలను చూస్తే ఆభయం పోయింది. ఇచటి సోల్జర్లు మహాత్మ్యగములకు సిద్ధపడియున్నారు ఇండ్లలో సుఖంగా కూర్చోవచ్చు నని మిగిలినప్రజలు భ్రమించకూడదు. ఇండ్లలోను దేశమధ్యలోను ఉన్నవారుకూడా అనేక సౌఖ్యములను సౌకర్యములను వర్జించి యుద్ధవిజయమునకై ప్రభుత్వమువారికి అనేక విధములుగా కష్టించి పనిచేయవలెను. సోమరితనంగా ఉండకోరినవారు యీ వరకే చాలమంది రంపింపబడుచున్నారు. (రూటరు)

200 విమానాలు కావలెను

బ్రిటిషువారి క్రొత్త ఆర్డరు

180 లక్షల డాలరులు

బర్మింఘాం, జనవరి 30:—

బ్రిటిషువారు 200 క్రొత్తరకం విమానాల కొరకును విమాన యంత్రభాగములకొరకును వెరసి 180 లక్షల డాలరుల కమ్మకపుదరకుకొరకై అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న లాకహీడ్ ఎయిరుక్రాఫ్టు కంపెనీవారికి ఆర్డరు యిచ్చిరి. వెనుకటి ఆర్డరుబాపసు విమానాలకన్న యివి పెద్దవి, చాలా వేగంగా నడిచేవి (రూటరు)

జపానులో గొప్ప రైల్వేప్రమాదము

ఒసాకా, జనవరి 29:—

నేడు అబికారప్రాంత్యమున పెట్రోలు చేసనడుపబడుచున్న రైలుబండిపట్టాలు తొలగుటచే ఇంజను మరికొన్నిబండ్లు క్రిందపడినవి. ప్రయాణికులున్న బండ్లు కొన్ని తునలబడెనియు, 167 మంది మరణించిరనియు 69 మందికి బలమగు గాయములు తగిలినవనియు వార్తవచ్చినది.

నాజీపార్టి వ్యయము

సంవత్సరమునకు 14 కోట్ల పౌనులు

పారిసు, జనవరి 29:—

సంవత్సరమున సగటున 14 కోట్ల పౌనులు నాజీపార్టి నిర్మాణమునకు వ్యయపరుపబడుచున్నదని పెటిట్ పరిసియను పత్రిక ఒకవార్త ప్రకటించినది. నాజీపార్టి కోశాధికారి హార్ స్వార్ట్జుగారి సంతకముపై ప్రకటింపబడిన జమాఖర్చు పట్టికలను ఆధారముగ గైకొని ఈలెక్కలు నేకరింపబడినవని ఈపత్రిక తెలుపుచున్నది.

నిర్ణయ పద్ధతియే బొహీమియా, మొరేవియా పరగణాలకుకూడా ఇకముందు వర్తించును. కనుక జర్మను వ్యాపార నిర్ణయముచే యీ రక్షిత రాజ్యమునకు కూడా వర్తించును. ఈవిధముగా జర్మనీలో వ్యాపారపద్ధతిలో యిమార్చి మాసాంతమునగాని, ఏప్రిలులోగాని ఐక్యమగును. ఇప్పటివరకును అమలులోనున్న వర్తకపు ఒడంబడికలన్నియు ఏప్రిలు 1 తేదీనుండి చెల్లవు; రద్దుఅగును. కనుక, యీ జర్మను పరిరక్షిత రాజ్యంతో క్రొత్త వర్తకపు ఒడంబడికలను బాల్కను రాజ్యాలవారు వ్రాసికొను విషయమై రాయబారములు సాగింపబడును. కనుక యీ సంప్రతింపులలో బాల్కనురాజ్యాల ప్రభుత్వములు పాల్గొనవలసినదిగా కోరబడుచున్నారు. అని జర్మనుప్రభుత్వం రుమేనియా ప్రభుత్వానికి తెలియజేసినది. (రూటరు)

వ్యాయామక్రీడలు

ఇట్టికార్‌కు వనార్సె పోరునొసగుట

శాస్త్రిసతి ఆకర్షణీయమగు ఆట

ఆంధ్ర మహాసభ టెన్నిసు పందెములు

మదరాసు, జనవరి 30 —

నిన్న సాయంకాలము చెన్నపురి ఆంధ్ర మహాసభవారి టెన్నిసు పందెములలో ఆటలు ప్రకృష్టముగా నుండి 5 పోటీల ఫలితములు చేకూరెను. అఖిలభారత టెన్నిసు ఆటకాడు ఇట్టికార్ అహ్మద్, మిస్ ఉడ్‌బ్రిడ్జి, టి. కే. రామనాథన్, యన్. కృష్ణస్వామి, వనార్సె, శాస్త్రిసతి, పోలార్డుసతిగార్లు నిన్నటి ఆటలందు పాల్గొని ఆకర్షణీయముగా ఆడిరి. శాస్త్రిసతి, యన్. కృష్ణస్వామిగార్లు పోలార్డుసతి నారాయణరావు జట్టును ఓడించిన పోటీలో ఆట ఉత్కృష్టముగా నుండి ప్రేక్షకులకు అత్యంత ఉత్సాహము కలుగజేసెను. ఈ పోటీలో శాస్త్రిసతి యన్. కృష్ణస్వామిగార్లు పోలార్డుసతి నారాయణరావుగార్లు చాలా పోటీ నొసగుటవల్ల ఆట చీకటిపడేవరకు జరిగెను.

పురుషుల సింగిల్సులో ఇట్టికార్ అహ్మద్ అనే 20 యేండ్ల దిట్టమయిన యువకుడు మదరాసులో మొదటి పర్యాయము వనార్సెతో ఆడెను. అతడు అన్నిరకముల ఆటలలో సమర్థుడు జూపెను, అతని సర్వీసులు డ్రైవులు చాలవరకు అప్రతిహతములుగా నుండెను. ఆటఖర్చు మాత్రము నింపుగా నుండెను. కాని అతడు అంతఎక్కువ పట్టుదలతో ఆడలేదని తోచెను.

వనార్సె ఎప్పటివలె నిలుకడతో శక్తికొలది భాగా ఆడి అఖిలభారత యోధునకు మంచి పోటీ నొసగెను. ఇతడుకూడా కొన్ని మారులు తప్పుజేయుచూ పాయింట్లను గోల్పోయెను. ఈ ఆట మూడు సెట్లవరకు సాగెను.

ఇట్టికార్ మొదటి సెట్టును 6-2 తో సులభముగా గెలిచెను. కాని రెండవసెట్టులో వనార్సె 2-0 తో త్వరలో పైచేయి అయ్యెను. ఇట్టికార్ యీ సెట్టులో నిలుకడతో ఆడకపోవుటవల్ల 3-6 సెట్టులో సెట్టును గోల్పోయెను. మరి సెట్టులో మాత్రము ఇట్టికార్ పట్టుదలతో నిపుణతకొలదిఆడి ప్రత్యర్థికి రెండుగేములు మాత్రమే ఒసగి 6-2 తో సెట్టును గెలిచి పోటీయందు విజయముగాంచెను. ఇట్టికార్ ఆటలో అతలేలన ప్రావీణ్యము గోచరించెను.

దక్షిణ ఇండియా ఛాంపియను టి. కే రామనాథన్, యన్. కృష్ణస్వామిని సులభముగా ఓడించెను. రెండు సెట్లలోకలిసి ఒకగేము మాత్రమె కృష్ణస్వామి గెలువగల్గెను. ఇంతసామాన్యమైన ఆట కృష్ణస్వామి ఎప్పుడు ఆడియుండలేదు. మొదటి సెట్టులో ఒక గేముకూడా కృష్ణస్వామి గెలువజాలక పోయెను.

మిక్సెడు డబుల్సు

మిక్సెడు డబుల్సులో మిస్ ఉడ్‌బ్రిడ్జి, ఇట్టికార్ గార్లకు మహాంఫ్రేస్ సతి టి. ఏ. రామరావు గార్లకును జరిగిన మొదటి ఆటలో ఇట్టికార్ మంచి డబుల్సు ఆటకాడని కనపరచెను. వారి స్మాషులు బలమైయుండి అప్రతిహతములుగా నుండెను. వాలీలు వలకు ఆవల దూసుకొని పోవునట్లుగా నుండి ప్రత్యర్థులచేత జిక్కకనుండెను. మిస్ ఉడ్‌బ్రిడ్జి బాగా వాలీలు డ్రైవులు కొట్టెను. హంఫ్రేస్ సతి శక్తికొలది నిలుకడగా ఆడెను. రామరావు బలముగా కొట్టుచూ కొన్ని పాయింట్లు గెలువగల్గెను గాని ఆతని లో నిలుకడ లోపించెను. ఆటలో ఓడిన హంఫ్రేస్ సతి, రామరావుగార్లు రెండవ సెట్టులో 3-1 గేములతో పైచేయిగా నుండి కూడా తరువాత సరిగా ఆడక పోవుటవల్ల గోల్పోయిరి.

నిన్న జరిగిన ఆటలన్నిటిలో మిక్కిలి ఆకర్షణీయముగా నుండి ప్రేక్షకులలో ఎక్కువ ఉత్సాహము పురికొల్పిన ఆట శాస్త్రి సతి ఎన్. కృష్ణస్వామిగార్లకును, పోలార్డు సతి నారాయణరావు జట్లమధ్య జరిగెను. శాస్త్రి సతి అత్యద్భుత సామర్థ్యముతో కడు బాగుగా ఆడి యన్. కృష్ణస్వామి సహాయముతో పోలార్డు సతి నారాయణరావుగార్లను ఓడించగలిగెను. ఈ పోటీలో ఆడినవారందరూ అత్యంత నిపుణతతో ఆడి ప్రేక్షకులకు చాలవరకు ఎక్కువ పోటీ నిచ్చిరి. శాస్త్రిసతి బాగా డ్రైవులను కొట్టెను. ఆమె చమత్కారముతో బంతిని నారాయణరావుచేతికి అందివ్వగ ఎల్లప్పుడు పోలార్డుసతిపై పాయింట్లు గెలువజాలెను. పోలార్డుసతికూడా అవసరము తగినట్లు బాగా బంతులను ప్రతిఘటింపగలిగెను. నారాయణరావు చక్కగా స్మాషులు వాలీలు కొట్టి అతి బాగా ఆడెను. యన్. కృష్ణస్వామి అవకాశమునకు కొంచెమాచూచూ పాయింట్లను గెలిచేదృష్టితో చక్కని ప్రత్యర్థులచేతికి బంతి అందనట్లు కొట్టి పాయింట్లను గెలిచెను. ఈ పోటీలో ఆట ప్రారంభ ముండి చివరవరకు మిక్కిలి ప్రకృష్టముగా నుండి ప్రేక్షకులకు విస్మయము కలిగించెను. శాస్త్రిసతి అనేక పర్యాయములు బంతిని నారాయణరావుకే కొట్టి పాయింటు గెలిచినపుడెల్ల ప్రేక్షకులు ఉత్సాహముతో కరతాళధ్వనితో అభినందించిరి.

మొదటిసెట్టులో ఉభయజట్టు 2-2 గేములతో సమానముగా నుండిరి. కాని తరువాత శాస్త్రిసతి కృష్ణస్వామిగారు చక్కగా ఆడి 6-2 తో సెట్టును గైకొనిరి. రెండవ సెట్టులో పోలార్డుసతి నారాయణరావుగార్లు 5-2 తో పైచేయి అయిరి. ఆటను శాస్త్రిసతి పట్టుదలతో తమ నిపుణత కొలది ఉత్కృష్టముగా ఆడుచూ కృష్ణస్వామి చక్కగా తోడ్పాటు నొసగుటతో ప్రత్యర్థులకు సమానమై తుదకు 8-6 తో సెట్టును గెలిచి పోటీని గెలువగల్గిరి. ఈ సెట్టులో ఆట మిక్కిలి ఆకర్షణీయముగా నుండెను. ఒక పాయింటు గెలుచుటకు ఉభయులు చాలాసేపు పోరాడిరి.

ఫలితములు యీవిధముగా నుండెను.

పురుషుల సింగిల్సు:—ఇట్టికార్ అహ్మద్ వనార్సెను ఓడించెను. 6-4; 3-6; 6-2. టి. కే. రామనాథన్, యన్. కృష్ణస్వామిని ఓడించెను. 6-0; 6-1.

పురుషుల డబుల్సు:-ఇట్టికార్ యన్. కృష్ణస్వామిగార్లు. (డబ్ల్యూ. ఓ.) "యక్సు" జట్టు

శ్రీ" డబుల్సు:—శ్రీమతి యన్. ఆర్. కృష్ణమ్మ, హంఫ్రేస్ సతిగార్లు రడీసతి, వాట్సన్ సతివార్లను ఓడించిరి. 6-0, 6-2 హోలెండు సతి, స్మిత్ కన్య (డబ్ల్యూ. 2) మిస్ జడ్ జట్టు.

మిక్సెడు డబుల్సు:—మిస్. ఉడ్‌బ్రిడ్జి ఇట్టికార్ గార్లు హంఫ్రేస్ సతి, టి. ఏ. రామరావు గార్లను ఓడించిరి. 6-4, 6-3. శాస్త్రిసతి యన్. కృష్ణస్వామిగార్లు పోలార్డు సతి యన్. నారాయణరావుగార్ల నోడించిరి. 6-2, 8-6. సి. కే విల్లసతి, పూర్ణచంద్రరావుగార్లు (డబ్ల్యూ. ఓ) పంగిడిమూడెం కుమారరాజాజట్టు.

టెన్నిసు పోటీపందెములు

31 వ తేది బుధవారమునాడు చెన్నపురి ఆంధ్ర మహాసభ టెన్నిసుపోటీ పందెముల సందర్భమున ఈక్రింది ఆటలు జరుగునని కార్యదర్శి తెలుపుచున్నాడు:—

పురుషుల సింగిల్సు:—ఇట్టికరు మహమదు, డాక్టరు మోహనరంగంగార్ల పోటీలో గెలిచినవారు యం. కొలచంద్రరావుగారితో ఆడెదరు.

మిక్సెడు డబుల్సు పైచెల్సు:— ఇట్టికరు అహమదు వుడ్‌బ్రిడ్జి కన్యగార్లు పూర్ణచంద్రరావు పి. ఇ. విల్లసతిగార్లలో గెలిచినవారు, కృష్ణమూర్తి రామరావు, కృష్ణస్వామి-శాస్త్రి సతిగార్లలో గెలిచినవారితో ఆడెదరు.

స్త్రీలడబుల్సు - పైచెల్సు:— సి. వి. యన్. శాస్త్రి సతి, పోలార్డు సతిగార్లు హోలండు సతి స్మిత్ కన్యలతో ఆడెదరు.

పురుషుల డబుల్సు:— ఇట్టికరు అహమదు కృష్ణస్వామిగార్లు టి. అబ్దుల్ రహీం-బోర స్వామిగార్లలో గెలిచినవారు రామరావు శివస్వాములగార్లతో ఆడెదరు.

రంగూను హిందూ - ముస్లిము కొట్లాట

205 మంది అరెస్టు చేయబడుట

రంగూను, జనవరి 29:—

రంగూనులో జనవరి 27 వ తేదీని జరిగిన హిందూ ముస్లిము సంఘర్షణవల్ల 205 మందిని అరెస్టు చేసినట్లు పోలీసు కమిషనరు గావించిన ప్రకటన దెలుపుచున్నది. పరిస్థితులు శాంతిపొందుచున్నట్లుకూడా ప్రకటన దెలుపుచున్నది. ఈ సంఘటనవల్ల యిప్పటివరకు 6 గురు మరణించినటును, 107 మంది గాయపడినట్లును లెక్కతేలుచున్నది. గాయపడినవారిలో 33 మంది తీవ్ర గాయములతో ఆసుపత్రిలో చికిత్సపొందుచున్నారు.

ఉభయపక్షములలో పలుకుబడిగలవారు యథాప్రకార పరిస్థితులు కలుగజేయుటకు యత్నించుచున్నారు. ఇండియా గవర్నమెంటు ఏజెంటు కార్యాలయమున అనేకులు హాజరైన సభ యిందుకుగాను జరుపబడెను. ఉభయసంఘములవారు స్నేహభావముతో కలహించుక శాంతిని నెలకొల్పవలెననియు, అట్లు జేయుటే ఉభయుల శ్రేయస్సుననియు విన్నపము ప్రకటించబడెను.

శాంతి ప్రబోధకమైన విన్నపము నిన్న వెలువడి నప్పటికిని ఆవిన్నపము జేసిన నాయకులును, పోలీసులును జాగ్రత్తతో ఆల్లరి సంభవింపకుండా జూడయత్నించినప్పటికిని నేటిదినమున పరిస్థితి అంతగా సహాయకారిగా నోచలేదు. నేడుదియమున స్థితి ఆందోళనకరముగానే యుండెను. బియ్యపు మార్కెటులో వ్యాపారము సాన్యము కాలేదు. శనివారము జరిగిన స్థలమునకు సుమారు ఒక మైలు దూరమున సాయంకాలమయ్యేసరికి మిశాయి దుకాణములలోని మనిషిపై దౌర్జన్యము జూపబడెను. ఈ సభవలు ఆక్కడి జనులనుఆందోళనపరచెను. కొన్ని ఫ్లాంగులదూరముండిన ముస్లిము వ్రణాలయముపై దాడి గావింపబడెను. అల్లరిజరిగినస్థలములలో నుండి నొక్క స్కూలులో పోలీసులుదూరి 12 మందిని హెడ్ మాష్టరు మాల్యితో సహా అరెస్టు జేసిరి. (అ. ప్రె.)

8 మంది మరణించిరి

44 గురు తీవ్రముగా గాయపడిరి

రంగూన్, జనవరి 30:—

బర్మాలో జరిగిన కొట్లాటలలో 8 మంది మరణించిరి. 44 మంది బలమగు గాయములు పొందిరి. వీరు ఆసుపత్రులలో చేర్చుకొనబడిరి ఇంక 72 మంది స్వల్పగాయములు పొందిరి. మొత్తముమీద 124 మందికి గాయములు తగిలెను. 205 మంది అరెస్టు చేయబడిరి. నిన్నటికంటె నేడు కొట్లాటలు తగ్గినవి. సాధ్యమైనంత త్వరలో శాంతి యేర్పరచుటకుగాను పోలీసు మిలిటరీ బలము హెచ్చింపబడినది. (యు. ప్రె.)

పోలార్డుసతి నారాయణరావుగార్లు 5-2 తో పైచేయి అయిరి. ఆటను శాస్త్రిసతి పట్టుదలతో తమ నిపుణత కొలది ఉత్కృష్టముగా ఆడుచూ కృష్ణస్వామి చక్కగా తోడ్పాటు నొసగుటతో ప్రత్యర్థులకు సమానమై తుదకు 8-6 తో సెట్టును గెలిచి పోటీని గెలువగల్గిరి. ఈ సెట్టులో ఆట మిక్కిలి ఆకర్షణీయముగా నుండెను. ఒక పాయింటు గెలుచుటకు ఉభయులు చాలాసేపు పోరాడిరి.

ఫలితములు యీవిధముగా నుండెను.

పురుషుల సింగిల్సు:—ఇట్టికార్ అహ్మద్ వనార్సెను ఓడించెను. 6-4; 3-6; 6-2. టి. కే. రామనాథన్, యన్. కృష్ణస్వామిని ఓడించెను. 6-0; 6-1.

పురుషుల డబుల్సు:-ఇట్టికార్ యన్. కృష్ణస్వామిగార్లు. (డబ్ల్యూ. ఓ.) "యక్సు" జట్టు

శ్రీ" డబుల్సు:—శ్రీమతి యన్. ఆర్. కృష్ణమ్మ, హంఫ్రేస్ సతిగార్లు రడీసతి, వాట్సన్ సతివార్లను ఓడించిరి. 6-0, 6-2 హోలెండు సతి, స్మిత్ కన్య (డబ్ల్యూ. 2) మిస్ జడ్ జట్టు.

మిక్సెడు డబుల్సు:—మిస్. ఉడ్‌బ్రిడ్జి ఇట్టికార్ గార్లు హంఫ్రేస్ సతి, టి. ఏ. రామరావు గార్లను ఓడించిరి. 6-4, 6-3. శాస్త్రిసతి యన్. కృష్ణస్వామిగార్లు పోలార్డు సతి యన్. నారాయణరావుగార్ల నోడించిరి. 6-2, 8-6. సి. కే విల్లసతి, పూర్ణచంద్రరావుగార్లు (డబ్ల్యూ. ఓ) పంగిడిమూడెం కుమారరాజాజట్టు.

టెన్నిసు పోటీపందెములు

31 వ తేది బుధవారమునాడు చెన్నపురి ఆంధ్ర మహాసభ టెన్నిసుపోటీ పందెముల సందర్భమున ఈక్రింది ఆటలు జరుగునని కార్యదర్శి తెలుపుచున్నాడు:—

పురుషుల సింగిల్సు:—ఇట్టికరు మహమదు, డాక్టరు మోహనరంగంగార్ల పోటీలో గెలిచినవారు యం. కొలచంద్రరావుగారితో ఆడెదరు.

మిక్సెడు డబుల్సు పైచెల్సు:— ఇట్టికరు అహమదు వుడ్‌బ్రిడ్జి కన్యగార్లు పూర్ణచంద్రరావు పి. ఇ. విల్లసతిగార్లలో గెలిచినవారు, కృష్ణమూర్తి రామరావు, కృష్ణస్వామి-శాస్త్రి సతిగార్లలో గెలిచినవారితో ఆడెదరు.

స్త్రీలడబుల్సు - పైచెల్సు:— సి. వి. యన్. శాస్త్రి సతి, పోలార్డు సతిగార్లు హోలండు సతి స్మిత్ కన్యలతో ఆడెదరు.

పురుషుల డబుల్సు:— ఇట్టికరు అహమదు కృష్ణస్వామిగార్లు టి. అబ్దుల్ రహీం-బోర స్వామిగార్లలో గెలిచినవారు రామరావు శివస్వాములగార్లతో ఆడెదరు.



చెన్నపురి ఆంధ్రమహాసభ టెన్నిసుపందెములు:— చెన్నపురి ఆంధ్ర మహాసభవారు ఇన్ని సంవత్సరములుగ మొట్టమొదటిసారి ఈ యేడు టెన్నిసు టోర్నమెంటు జరుపుచున్నారు. విక్టోరియా పురమందిరము, రిప్పన్ భవనముల మధ్యనుండు టెన్నిసుకోర్టుల కిరువైపులను వేలకొలది ప్రేక్షకులు కూర్చుండుటకు అనువైన ఎత్తుగుగ్యాలరీలు అమర్చబడినవి. హైకోర్టున్యాయమూర్తులు లక్ష్మణరావు, బరన్‌గార్లు ఈ పోటీలందు పాల్గొనిరి. వారిరువురును ఈ చిత్రమునందున్నారు.

కడపలో విమానము విరిగిపడుట

విమానము నడుపువారికిని, ఒక ప్రయాణీకునికి గాయములు తగులుట

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

కడప, జనవరి 29:—

చెన్నపురి ప్లయింగుక్లబ్బుకుచేరిన VI-ACU అనువిమానము చెన్నపురి ఈదినం ఉదయము 8-30 గంటలకు వదలి ఇచ్చట విమాన విశ్రాంతిశాలకు 9-15 గంటలకు చేరెను.

సాయంకాలము మరల 4 గంటలకు బయలుదేరి చెన్నపట్టణమునకు పోవు సమయమున విమాన విశ్రాంతిశాలనుండి సుమారు 100 అడుగులు పైకిపోయిన తర్వాత ఏకారణమువల్లనో తలక్రిందై క్రిందికి పడెను.

ఇంజను చాలా చెడిపోయినది. విమానమును నడుపుచుండినపైలటు శ్రీ ఆ. యం. పిళ్లెగారికి కొద్దిగా గాయములు తగిలినవి. ఇంజను దగ్గర కూర్చొనియుండిన ప్రయాణీకుడైన శ్రీ సి. వి. గోపినాథు అనునతనికి తీవ్రమైన గాయములు తగిలినవి.

వీరిద్దరిని వెంటనే ఆస్పత్రికి పిలుచుకొని పోయిరి. జిల్లా డాక్టరుగారును, ఆర్. యం. ఓ. గారునువారి గాయములకు కట్లుకట్టిరి.

విశదములు వారిని అడిగివిచారించుటకు పోగా వారు ఏలాటి విశదములు చెప్పలేని స్థితియందుండిరి.

పోలీసువారు విచారించుచున్నారు. సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారు, సబ్ మేజస్ట్రేటుగారు ఏరూపోయుదగ్గఱకి వెళ్లిచూచిరి.

స్థానికవార్తలు

టర్కీ భూకంప బాధితులకు తోళ్ళ వ్యాపారుల సహాయనిధి

మదరాసు, జనవరి 27:—

టర్కీ భూకంప బాధితుల సహాయార్థము మదరాసు తోళ్ల వ్యాపారులు ప్రారంభించిన నిధికి యిప్పటికి రు 12050-0-0 వసూలైనదని కార్యదర్శి తెలుపుచున్నాడు.

శ్రీ స్వామి సత్యదేవుగారు

మదరాసు, జనవరి 29:—

శ్రీ స్వామి సత్యదేవుగారు నిన్న ఉదయము కలకత్తా మెయిలులో చెన్నపురికి వచ్చిరి. హిందీవారులు చాలామంది వారికి స్టేషనులో స్వాగతమొసగిరి. వారు హిందీ ప్రచారసభ అతిథులు — మదరాసులో ఒక వారముండి తరువాత దక్షిణ దేశమునకు పర్యటనార్థము వెళ్లెదరు.

వై. యం. ఐ. ఏ. ఉపన్యాసం

"వెస్టుమినిస్టరు శాసనరీత్యా అధినివేశ ప్రతిపత్తి" అను విషయము గూర్చి రేపు 31 వ తేదీ సాయం 5-45 గం గోఖలేహాలులో శ్రీమాన్ యన్. శ్రీనివాస అయ్యంగారు ఉపన్యసింతురు. శ్రీ యం. రత్నస్వామిగారు అధ్యక్షత వహింతురు.

నేటి ప్రత్తిధర

బొంబాయి, జనవరి 30:—

బొంబాయి ప్రత్తి మార్కెటులో నేటి మధ్యాహ్నము 2.50 గంటకు ప్రత్తిధర లీక్రింది విధముగా నున్నవి:—

బ్రోచ్	ఏప్రిల్-మే	1940	254-0-0
ఉమ్రా	మార్చి		263-0-0
	మే		266 0 0
బెంగాలు	మార్చి		229-8-0
	మే		186 8 0
బ్రోచ్	(జూలై-ఆగస్టు)		189-8-0

(అ. ప్రె.)

జనోపకార కేంద్రస్థాపన

ఆంధ్ర చెన్నపురిజిల్లా కాంగ్రెసు సంఘము

చెన్నపురి, జనవరి 30:—

27-1-40 తేది శనివారము సాయంకాలము 4 గంటలకు ఆంధ్ర కాంగ్రెసుసంఘమువారి చేవయోజన విద్యకై జనోపకార కేంద్రమును పారిజనుల నివాసము స్ట్రాత్రీనగరు చూళ 17 డి జిలులో స్థాపింపబడినది. ఆ మహోత్సవ స్థలము పచ్చని తోరణములతో అలంకరింపబడినది. దైవప్రార్థన ముగించినదే త్రియుతులు టంగుటూరి ప్రకాశం పంతులుగారు అధ్యక్షత వహించిరి. ఇంకను శ్రీ హరిసర్వోత్తమరావుగారు బి. యల్. శాస్త్రిగారు ఆంధ్ర చెన్నపురి జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు కార్యదర్శిగార్లయిన శ్రీ సామి వెంకటాచలంశెట్టి, తిట్టా వెంకటరాఘవాచార్యులు, శ్రీరామచంద్రుని వెంకటప్పగారు, శ్రీ పేదాల వరదాచార్యులు హాజరైయుండిరి.

శ్రీ. టంగుటూరి ప్రకాశం పంతులుగారు అచ్చట హరిజన స్త్రీలచే రాట్నము వడుకుట చూచి చాల సంతసించిరి. శ్రీ పంతులుగారికి హరిజనులు తమ నివాసమునకు విచ్చేసినందుకు కృతజ్ఞతాపూర్వకముగా పాదరక్షలు బహూకరించిరి. వానిని అద్భుత నివసించువారిలో నొకరు స్వయముగా చేసిరి. శ్రీపంతులుగారు వారివారి కులవృత్తులనుసరించియు, రాబోవు సెన్‌సస్‌సరించియు "దేశముయొక్క దురవస్థలనుసరించియు చాలనేపు వుపన్యసించిరి. శ్రీ వెంకటప్పగారు పత్రికలు చదివి వాటిఅర్థము హరిజనులకు విశదీకరించిరి. శ్రీ హరిసర్వోత్తమరావు పెద్దవారికి చదువు సులభముగ నేర్పుటకు కొన్ని పద్ధతుల బోధించిరి.

అనుదినము సదరు జనోపకార కేంద్రమునకు పత్రికలు వచ్చుట, వాటిని చదివి అర్థము చెప్పుట కును, చదువురానివారికి చదువు నేర్పించుటకు శ్రీ పేదాల వరదాచార్యులుగారిని, నియమించిరి. జయజయధ్వనులచే మీటింగు రాత్రి 7½ గంటలకు ముగిసెను.

బల్గేరియా పార్లమెంటు ఎన్నికలు

ప్రభుత్వపక్షమునకు అఖండవిజయము

సోఫియా, జనవరి 29:—

బల్గేరియాలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ప్రభుత్వపక్షమునకు అఖండమగు విజయము కలిగినది. ఎన్నికలకు పూర్వము పార్లమెంటులో ప్రభుత్వపక్షమునకు 90 స్థానములు మాత్రమే యుండెను. ఈఎన్నికలలో పార్లమెంటువందలి 160 స్థానములలో 140స్థానములు ప్రభుత్వపక్షమువారి స్వాధీనమైనవి. బల్గేరియా తాటస్థ్యమును ప్రధాన సమస్యగ గైకొని ఈఎన్నికలు జరుపబడినవి.

కొత్త ఆంటీకమింటరిను ఒడంబడిక

జపాను అధికారి ప్రకటన

టోకియో, జనవరి 29:—

జర్మని ప్రభుత్వమువారు రష్యాతో ఒడంబడిక గావించుకొనుటచే ఆంటీక మింటరిను ఒడింబడిక నిరుపయోగమైనదని జపాను ప్రభుత్వమువారు అభిప్రాయపడినదోబోల్షివిజమ్ వ్యాప్తిని నిరోధింప సంకల్పించుకొనిన ఇతర రాజ్యములు మరియొక ఆంటీకమింటరిను ఒడంబడిక గావించుకొనవచ్చునని ఇటీవల కౌంటు కెయినోగారు రోము నగరమునందలి జపాను రాయబారికి సూచించినట్లు అసాహినింభుపత్రిక ఒక వార్త ప్రకటించినది. ఈవిషయమై జపానుని దేశాంతరశాఖాధికారి పత్రికాప్రతినిధులతో మాట్లాడుచు కొత్త ఆంటీకమింటరను ఒడంబడిక గావించుకొనవలయునను ఉద్దేశముజపాను ప్రభుత్వము వారికిగాని, ఐరోపా ఖండమునందలి జపాను రాయబారులకు గాని లేదని తెలిపిరి.

రాంఘరు కాంగ్రెసు మహాసభ యేర్పాట్లు

సన్మానసంఘం ఆఫీసరు అంబికాకాంతసింహాగారి ప్రకటన

రాంఘరు, జనవరి 29:—

"ప్రతినిధులకూ ప్రేక్షకులకూ బసలను సన్మానసంఘంవారు రాంఘరులో కట్టిస్తున్నారు. వలంటీరులకూ, వర్కరులకూ కూడా బసలను కట్టిస్తున్నారు. ప్రతినిధులకూ, ప్రేక్షకులకూ బసలు వక్కలాగే వుంటాయి.

ఒక్కొక్క బసలో కనీసం 8 మందికి తక్కువగాకుండాను, 24 మందికి మించకుండాను వుండడానికి వసతి వుంటుంది. ఇటువంటి బసలలో వక్కొక్కరు 5 రూపాయిలు యియ్యవలెను. ప్రేక్షకులు ప్రతినిధుల బసలలో వుండగూడదు. ప్రేక్షకులు ప్రేక్షకులకు యేర్పరచబడిన బసలలోనే వుండాలి.

ప్రత్యేకంగా బసలు కావలసినవారికి బసలు యియ్యబడును. వాటిలో వారు కుటుంబాలతోగాని, వంటరిగాగాని వుండవచ్చును. మొదటిరకం బసలో రెండుగదులు, ఒక స్నానాలగది, ఒక వంటగది, ఒకవసారా వుంటాయి. ఈ బసకు అద్దె 100 రూపాయలు. రెండవరకం బసలో కూడా యీ యేర్పాటులన్నీ వుంటాయి గాని మొదటి దానికంటే యిది కొంచెం చిన్నదిగా వుంటుంది. దీనికి అద్దె 75 రూపాయిలు. మూడవరకం బసలో ఒక్కగదిమాత్రమే వుంటుంది. దీనికి అద్దె 25 రూపాయిలు. ఈ మూడురకాలబసలలో దేనిలోనైనా వుండగోరేవారు ముందుగా అద్దె రూపాయిలను పంపుతూ వెంటనే సన్మానసంఘ కార్యదర్శికి వ్రాయవలెను. అద్దె రూపాయలు కార్యదర్శికి 15-2-40 వ తేదీలోగా చేరవలెను. ఈలాగు ముందుగా రూపాయలు పంపకుండా రాంఘరు వచ్చినతరువాత బసలు కావాలంటే యీలాటి బసలు దొరకవు. ముందుగా వ్రాసిన వారికి మాత్రమే సన్మానసంఘంవారు బసలను కట్టిస్తారుగాని లేకపోతే కట్టించరు. రాంఘరుకు 50 మైళ్లలో పున పట్టణాలేవి లేవు. ఇది ఒక చిన్న గ్రామం. ఈ గ్రామంలో బసలు దొరకవు. కాబట్టి రాంఘరు కాంగ్రెసు మహాసభకు రాగోరినవారందరూ బసల కోసం ఫిబ్రవరి 15 వ తేదీకి పూర్వమే తమకు కావలసినబస తాలూకు అద్దెరూపాయలు ఆ తేదీలోగా చేరేలాగు పంపుతూ సన్మానసంఘ కార్యదర్శికి వ్రాయవలెను. లేకపోతే అవకల బసలు దొరకక చాలా కష్టపడవలసి వస్తుంది. అని సన్మానసంఘం అధికారి అంబికాకాంతసింహాగారు ప్రకటించారు. (యు. ప్రె.)

18 వేలమంది చంపబడిరి

లక్షమంది దేశమునుండి వెడలగొట్టబడిరి

పోలాండులో జర్మని అధికారుల దారుణవిధానము

పారిసు, జనవరి 29:—

పోలాండులో జర్మనివారు ఆక్రమించుకొనిన రాజ్యభాగమున 18 వేలమంది పోలాండు ప్రజలు చంపబడిరనియూ, దాదాపు 20 వేల కుటుంబములు అనగా దాదాపు ఒక లక్షమంది పోలాండు ప్రజలు దేశమునుండి వెడలగొట్టబడిరనియూ ప్రాన్సునందలి పోలాండు ప్రభుత్వమువారొక ప్రకటన గావించిరి. తాము స్వాధీనపరచుకొనిన పోలాండు రాజ్యభాగమునందున్న పోలాండు ప్రజలనందరిని నిర్మూలన మొనర్పవలయునని జర్మని అధికారులు దీక్షతో పనిచేయుచున్నారు. పోలాండుయుద్ధము ప్రారంభమగుటకు పూర్వము గిడ్నియారేవు నగరములో 13 వేల మంది పోలాండు ప్రజలుండిరి. నేటిదినము ఒక్క పోలాండు పౌరుడుకూడ ఈ నగరమునలేడు. బొహీమియా మొరేలియా రాష్ట్రములందుకూడ జర్మనివారు ఇట్టివిధానమునే అనుసరించుచున్నారని యు, రషియా పోలీసువారు ఈనెలలో 5 వేల మంది పోలాండుప్రజలను అరెస్టుచేసి దేశమునుండి వెడలగొట్టిరని పోలాండు న్యూస్ ఏజన్సి వారొకవార్త ప్రకటించుచున్నారు.

నాటికనుపత్రిక ప్రకటన

రోము, జనవరి 29: —

పోలాండులో జర్మని అధికారులు జరుపుచున్న దారుణచర్యల గురించి నాటికను నగరమునుండి బ్రాడ్‌కాస్టు చేయబడిన వివరములు నిరాధారమైనవని జర్మని ప్రభుత్వము వారొక ప్రకటన గావించియుండిరి. నాటికలకు రోమనుకాతలిక్కులకు తగాదా ఏర్పడినప్పుడు దారుణచర్యలకు గడంగుట నాజీప్రభుత్వమువారి ఆచారమైయున్నదనియు, ఈ సందర్భమున జర్మని ప్రభుత్వమువారి ప్రకటనల నెంతమాత్రము నమ్ముటకు వీలులేదని ఆజెనీరుపత్రిక వ్రాసినది.

జర్మనీలో మోటారు కొనుటకు లైసెన్సు పొందనలెను

టోకెన్ హేగెన్, జనవరి 29:—

మోటారుబండ్ల క్రయవిక్రయముల విషయమై కొన్ని నియమములనేర్పరుచు చు జర్మనీ ప్రభుత్వము వారు ఉత్తరువులను ప్రకటించిరనియు ప్రభుత్వము వారివద్దనుండి లైసెన్సుపొందినవారే మోటారుబండిని కొనవచ్చుననియు, ఈ ఉత్తరువులు ఫిబ్రవరి 1 వ తేదినుండి అమలునకు వచ్చుననియు నేమనలు టిడెండిపత్రిక బర్లినునిలేఖరి ఒక వార్త పంపుచున్నాడు.

నవాబ్‌పంజిలో హిందూ మహమ్మదీయ కలహము

1 డు మరణించెను; 35 మంది గాయపడిరి

పోలీసులు తుపాకులుకాల్చిరి

గుండా-ఢిల్లీసమీపము, జనవరి 30:—

గోహత్య మూలకముగా నిచ్చటికి 24 మైళ్ల దూరమునవున్న నవాబ్‌పంజిపట్టణములో హిందూ మహమ్మదీయ కొట్లాట జరిగెను. పోలీసులు తుపాకులు కాల్చుటచే 15 మంది గాయపడిరి. మొత్తము 36 మంది గాయపడిరనియూ, వీరిలో ఒకడు హెడుకానిస్టేబిలనియు తెలియుచున్నది. 9 గృహములు తగులబెట్టబడెననియు, 4 ఆవులు ఎత్తుకొనిపోబడెననియు తెలియుచున్నది. తంతి మూలకంగా వార్త రాగానే పోలీసు సూపరింటెండెంటు, డెప్యుటీకలెక్టరు, అచ్చటికి వెళ్లిరి. 144 సెక్షను అమలుచేయబడెను. నేటి ఉదయం తిరిగి డిప్యుటీకలెక్టరు నవాబ్‌పంజికి వెళ్లెను. వైద్యసహాయము గూడ పంపబడెను. గాయపడినవారిలో ఒకడు మరణించెనని అనధికార రీత్యా తెలియుచున్నది. (అ. ప్రె.)

చర్చిలుగారి ప్రసంగం

పత్రికల వ్యాఖ్యలు

లండను, జనవరి 29:—

గత శనివారంనాడు చర్చిలుగారు చేసిన ప్రసంగంవల్ల ప్రజలలో వేడి పుట్టింది. 10 లక్షల మంది స్త్రీలు దేశంలో ఇరువరకు పురుషులు చేయుచున్న పనులను తదితర పనులను చేయుటకు కావలసియున్నారని చెప్పిరి. ఈవారంలో సేమనలు అధ్వయిజరీ కమిట్టీలు సమావేశమగును. దేశంలోఉన్న జనాంగబలమును యుద్ధానంతర కార్యములకు ఇతర పనులకు ఏవిధంగా వినియోగించవలెననే విషయమై ఆ సమావేశంలో చర్చింపబడెను.

జర్మనీలోకంటె ఫ్రాన్సు ఇంగ్లాండులందు స్త్రీలు అనేక ప్రభుత్వ వ్యవహారకార్యములను నిర్వహించుటకు పూనుకోగలరు. జర్మనీలోకంటె ఫ్రాన్సులో ఇంగ్లాండులో స్త్రీజనాంగబలము చాలా తక్కువగా కలదు.

స్త్రీలు సంసిద్ధంగానే ఉన్నారు. వీరికి అనేక డిపార్టుమెంట్లలో అనేక పనిపాటుల ప్రావీణ్యంలో శిక్షణ మొదలుపెట్ట ప్రారంభించవలెను (రూటరు)

19 సంవత్సరముల యువకునకు మరణదండన

లోపెజుహోగెను, జనవరి 29:—

కనికీర్చుకొనవలయునను ఉద్దేశముతో క్విటుబోరనువగరమున ఒక యంత్రాగారమునకు నిప్పుంటించె ననుసేరముపై ఆర్జెంటువాలకు అను 19 సంవత్సరముల యువకునకు కీలు మిలిటరికోర్టువారు మరణదండన విధించిరని ఒకవార్త వచ్చినది.

బ్రిటనులో తేయాకు సప్లయి

లండను, జనవరి 29:—

నేటిదినము ఆహారపదార్థములమంత్రి లెనాక్సుగారు పత్రికాప్రతినిధులతో మాట్లాడుచు ఇక మీద ప్రభుత్వము వారే

లండను మార్కెట్టు

(యూ. ప్రె. కేబిల్)

లండను, జనవరి 29:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో వాటాలధరలు ముందటి నందుగా ప్రారంభమై తరువాతి గిల్టు ఎడ్జీలు, రైలుపట్టాల వెల అభివృద్ధి గాంచెను. పారిశ్రామిక వాటాల వెల అస్థిరముగా నుండెను. ఇండియన్ బరన్ ధర తగ్గుచుండెను. వాల్ స్ట్రీటు వ్యాపారము నిలుకడతో ప్రారంభమయ్యెను.

నిదేశ ధరలు

(రూటరు ప్రత్యేకపర్విస్)

లండను వెండి బంగారు

	లండను, జనవరి 29	
	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	21.15/16	21-13/16
వాయిదా	21-7/8	21-3/4
కొనుగోలు బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

	లండను, జనవరి 29		
		కడపటిధర	నేటిధర
రూపాయి పత్రములు	3½%	పౌ 65/-	65/-
కాన్సోల్స్	2½%	పౌ 73 5/8	73¾
కన్వర్షనులోను	3½%	1961 99⅛	99¾
యుద్ధపత్రములు	3½	1952 పౌ 98⅜	98⅝
ఫండింగులోన్	4%	1960/90 111 7/8	111⅞
బ్రిటిష్ బాండ్లు	4%	పౌ 1 /-	1 0 3/8
చార్టర్డుబ్యాంకి ఐ.ఎ. అండ్ సి.		8-7/8	8-7/8
కాస్టరన్ బ్యాంకు		పౌ 4½	4½
హాంగ్ కాంగ్ షాంగేబ్యాంకు		పౌ 87/-	87/-
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా		పౌ 30/-	30/-

లండను మారకము

	లండను, జనవరి 29	
ఆంతెయిదు	కడపటిధర	నేటిధర
లండను- న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4.03½	టు -4.03½
లండను - పారిసుకు	176-1/2	176-1/2
	టు -176¾	టు -176¾
,, బర్లినుకు	—	—
,, మాడ్రిడ్	39.00	39 00
,, మంత్రియల్	4.48/4.47	4.48/4.47
,, ఆమ్స్టర్డమ్	7.58/7.58	7.58/7.58
,, బ్రస్సెల్సుకు	28.70/28.85	28.70/28.85
,, మిలాన్	78.50	78.50
,, జురిచ్	17.85/17.95	17.85/17.95
,, బొంబాయి (బా)	1/6-31/32	1/6.31/32
,, బొంబాయి (వి)	1/6 1/32	1/6-1/32

వేరుసెనగ

(రూటరు) లండను, జనవరి 29 —

కోరమాండల్ తీరపు	కడపటిధర	నేటిధర
వేరుసెనగ టన్ను 1-కి		
	14-17-6 ఫిబ్రవరి	14-17-6
	Quoted	Quoted
	14-15-0 మార్చి	14-15-0
	Quoted	Quoted

న్యూయార్కుదూది

	న్యూయార్కు, జనవరి 29	
	కడపటిధర	నేటిధర
మార్చి ,,	10.77	10.61
మే	10.47	10.30
జూలై ,,	10.13	9 96
మధ్యరకము హాజరు	10.90	10.75

(నామకము)

అపిసెనూసె

	లండను, జనవరి 29	
	కడపటిధర	నేటిధర
పాట్టుతీసినది లండన్-హాంబ్రిడ్జి వైటు		
అపికనూసె	40/6	40/6

లండన్ ధాన్యాదులు

(రూటరు) లండను, జనవరి 29 ...

ఉన్నవి	కడపటి	నేటిధర
గోధుమ టోరియా		
కెనడీయన్	16 12-9 ఫిబ్రవరి-మార్చి	16-12-6
	Quoted	Quoted
ఆముదపుగింజలు బొంబాయి టన్ను		
పౌ॥	21-15-0 ఫిబ్రవరి-మార్చి	21-12-6
	Quoted	Quoted
ప్రత్తిగింజలు		
ఈజిప్టు సల్లనివి	8-1 3 మార్చి-ఏప్రిల్	8 1 3
	నామకము	నామకము

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, జనవరి 29:—

కలకత్తా షేర్ మార్కెటులో ధరలు చాలా అస్థిరముగా నుండెను. నేడు కొద్దిగా జరిగెను.

బొంబయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 29.....

బొంబాయి షేర్ మార్కెటులో వాటాల వెలలు మరింత పడిపోయెను. కాని తరువాతి కొద్ది గిరాకి కలిగినందున, కొంత పెరిగెను. తాతాడిఫర్డు రు 1920 వెల కలిగియుండెను. ఈ ధర నిలుకడగా తుదివరకు యుండలేదు. పేపరు నిలుకడతో నుండెను.

మారకము

తంతిద్వారా (తక్షణము)	పి 1/5-31/32
డిమాండు డ్రాఫ్టు	పి 1/5-31/32
న్యూయార్కు టి. టి.	1/6-7/32
నిలుకడ	333

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ 1¼%

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 29:—

వెండి 100 తులములకు	తగూరు	56 12 0
మొదటి వాయిదా (డ్యూటితో)		56 12.0
రెండవ వాయిదా ,,		56-15-0
బంగారు బంగారు తగూరు రు 1-కి		42 4 6
మొదటి వాయిదా (డ్యూటితో)		42-4-6
రెండవ వాయిదా ,,		42-5-6
పరగడ	1-కి	27-0-6

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జనవరి 29:—

బొంబాయి ప్రత్తిమార్కెటు ధరలు కడపటగా ఉండెను. ముగింపుధర క్రింది విధముగా ఉన్నవి:— గ్రు. అ. పై

బ్రోచ్ ఏప్రిల్-మే	(1940)	262 4-0
,, జూలై-ఆగస్టు		271-12 0
ఉప్రా మార్చి	,,	234-4.0
,, మే	,,	238-0-0
బెంగాల్ మార్చి	,,	195 0-0
,, మే	,,	198-4-0
బ్రోచ్ (ఏప్రిల్-మే)	అత్యధికధర	264-0-0
,,	అత్యల్పధర	258-8-0

కొలంబో రబ్బరు

కొలంబో, జనవరి 29:—

రబ్బరుపెల యీ విధముగా నుండెను.

చాప క్రేప్ 55 సెంట్లు. (నామకము)

శనివారపు ముగింపుధర అదే

సింహళపు పంటలు

కొబ్బరి చూరలు 1-కి రూ. 42/50

కొబ్బరినూనె. (యఫ్. ఓ. బి.) కి. 285 00

(విక్రేతలు) (అ. ప్రె.)

మదరాసు

వెండి బంగారు ధరలు

చెన్నపురి, జనవరి 30:—

నవరసు 1-కి (బోడధర)	27.1 6
నవరసు 1-కి (చిల్లరధర)	27.2 0
మింటుబార్ గోల్డుతులము 1-కి (రెడి)	42 2 6
,, ,, (వా)	42.4 0
గోల్డుసూసా తులము 1-కి	41-11 0
కిలో వెండి తులము 100-కి (రెడి)	56 12.0
వెండి ,, (వాయి)	55 12.0
వెండితులము 1-కి	0 9-3

వేరుసెనగలు

చెన్నపురి, జనవరి 30 —

కోరమాండల్ సెమిక్ పప్పు (ఫ్రెంచి	
,, క్రొత్తది సెమిక్	29-12.0 30-4-0
వేరుసెనగగింజ (ఇంగ్లీషు కాండి 500	
పౌనులు కలది 1-కి) పాండిచ్చేరి	
ఇండు కడపటారు	
కడప్ప బొర్డుబారు	రెడి 65-8-0 66-0-0
పర్పుపూరు	రెడి రు. 65-8-0 66-0-0
కొచ్చాయిపూరు కాండి కొబ్బరికము	
500 పౌనులు కలది వెల	
కొలంబో	81-0-0
పప్పులగింజ (శిష్ట పౌనులు కూడం	
కల డబ్బా పరంగల్ రకము)	7-8-0
ఆముదము (మిల్ డెలివరి)	ఎక్సు సెల్లుతు
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు	
కలది	105.0-0

చక్కెర ధరలు

చెన్నపురి, జనవరి 30:—

చక్కెర (2 కాండ్రెడ్ పైకి బస్తా 1-కి)	
స్వదేశి కృష్టల్ పంచదార	
జావా రెడి	35 10 9
ప్యారీస్ క్యుబ్స్ షుగర్ బస్తా	35 10-9
మౌండేయా ఇండియన్ షుగర్	32-8-9
కిలోకు బ్రిటిష్ పంచదార	37.12-9

రాంఘరు కాంగ్రెసు మహాసభ

ధనమును సమకూర్చుట

శివనుపోరులు బొంకినోట్లదండను సమకూర్చుట

పాట్నా, జనవరి 28:—

రాంఘరు కాంగ్రెసు సభకు ధనమును సమకూర్చడానికి మాజీకాంగ్రెసు మంత్రి అనుగ్రహనారాయణ సింహగారు శరణుజిల్లాలో సంచారంచేస్తున్నారు. సింహగారు నిన్న శివను వచ్చారు. శివనుపౌరులు మూడు రూపాయిల నోట్లను పుష్పదండలనుకలిపి దండకట్టి ఆ దండను సింహగారికి సమర్పించారు. హుస్సేనుగంజిలో పౌరులు సింహగారికి 125 రూపాయి లిచ్చారు. మాజీ కాంగ్రెసుమంత్రి సయ్యదు మహమ్మదుగారు తన స్వగ్రామమైన ఆందరునుంచి ఇవను వచ్చి అనుగ్రహనారాయణసింహగారితో మాట్లాడారు. (అ. ప్రె)

పంజాబు కాంగ్రెసు నాయకుడు

చౌదరి కృష్ణగోపాలదత్తుగారి గౌరవార్థం విందు

బొంబాయి, జనవరి 27:—

పంజాబు కాంగ్రెసునాయకుడు చౌదరికృష్ణగోపాలదత్తుగారు బొంబాయి వచ్చారు. పంజాబు క్లబ్బువారున్ను, ఉత్తర హిందూస్థాను సంఘంవారున్ను దత్తుగారి గౌరవార్థం మితాహారవిందు చేశారు. బొంబాయి కాంగ్రెసు మాజీ ప్రధాన మంత్రి బి. జి. ఖేరుగారు మొదలయినవారు సభలో మాట్లాడారు.

"మతరాజకీయం యేలాగు జాతీయ రాజకీయమో ఆలాగే రాష్ట్రీయ దురభిమానం కూడా హానికరమే. నేను భారతీయుడను అనేభావంతోనే యీవిందును వచ్చానుగాని మహారాష్ట్రీయనే భావంతో రాలేదు. పంజాబురాష్ట్రంవారు కాంగ్రెసుకు చెయవలసినంటె చాలా అధికమైన సహాయం చెయ్యవలెను. మద్యపానమును నిర్మూలించటం ముఖ్యకర్తవ్యమని పంజాబువారుకూడా గుర్తించగలిగినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. తక్కిన రాష్ట్రాలవారితో సమంగా పంజాబురాష్ట్రంవారు కూడా స్వరాజ్యంకోసం పనిచెయ్యవలెను" అని బి. జి. ఖేరుగారన్నారు.

"బొంబాయిలో నివసిస్తున్న పంజాబీలందరూ అయికమత్యముగ కలిగివుండవలెను. పంజాబుకు అప్రఖ్యాతి కలిగించే యేపనినీ చెయ్యకూడదు" అని దత్తుగారన్నారు.

"అసహకార స్థితిలో వున్న పంజాబీలకు సహాయం చెయ్యడానికి యీసంఘంవారు ప్రయత్నిస్తున్నారు" అని జగన్నాథజయిను గారన్నారు.

"స్వరాజ్యంకోసం పనిచెయ్యడంలో పంజాబీలు యితరరాష్ట్రాలవారికి తీసిపోరు" అని శ్రీమతి సరోజినీదేవిగారన్నారు.

ఈవాళ రాత్రి దత్తుగారు లాహోరువెళ్లారు. సరోజినీదేవిగారు కాశీవెళ్లారు. కాశీనుంచి లాహోరువెళతారు. (అ. ప్రె.)

బర్మా భారతీయనాయకుడు

సర్దారు గంగాసింగుగారిరాక

బొంబాయి, జనవరి 27:—

సర్దారు గంగాసింగుగారు బర్మాలో భారతీయ నాయకులలో ప్రకరు. వీరిప్పుడు బర్మాప్రజాప్రతినిధిసంఘంలో సభ్యుడుగా వున్నారు. మరుక భారతశాసనసభలో (అసెంబ్లీ) సభ్యుడుగా పనిచేశారు. సింహగారు వార్ధా నాగపూరు కలకత్తా నగరాలకువెళ్లి బొంబాయి వచ్చారు. బొంబాయి నుంచి ఢిల్లీ వెళతారు.

విదేశీయుల రిజిస్ట్రేషనుచట్టమునకు సవరణ బిల్లును భారతశాసనసభలో ప్రవేశపెడతానని అసెంబ్లీ ప్రధానకార్యదర్శియైన అఖిలచంద్రదత్తుగారు నోటీసు యిచ్చారు. ఈబిల్లునుగురించే సింహగారిప్పుడు యిండియాకువచ్చారు. వీరు యిండియాకు వచ్చివెళ్లగలవాళ్ల దీనినిగురించి మహాత్మా గాంధి, భూలాభాయి దేశాయి, జవహర్‌లాలు, ఎం. ఎన్. ఆసఫ్, సర్ ఏ. రామస్వామి, సర్. హెచ్. మోడీ, సర్ కాస్టీ జహాంగీరు, అఖిలచంద్ర దత్తాగార్లతోను భారత శాసనసభల సభ్యులతోను మాట్లాడారు. బొంబాయిలో జిన్నాగారితోను ఎం. ఎన్. జోషీగారితోను యీవాళ మాట్లాడారు. బ్రిటిషు బర్మా ప్రజలను ఇండియాలో విదేశీయులనుగా భావిస్తే బర్మాలో వున్న భారతీయులను బర్మావాడు విదేశీయులనుగా చూస్తారు గనుక బర్మాప్రజలను భారతీయులు విదేశీయులుగా భావించకూడదు" అని సింహగారు చెప్పారు. (అ. ప్రె.)

బొంబాయిపంచులు

బొంబాయి, జనవరి 29:—

కోడుమూరు	(మే)	పూ. 4-4 3
బరిపెలింగలు	(మే)	7.7.3
కోడుమెడగలు	(ఫిబ్ర)	36-13.6

(అ. ప్రె.)

లివర్పూలుదూది

లివర్పూలు, జనవరి 29:—

లివర్పూలుదూది ప్రారంభధర

మార్చి 7.93, మే 7.92

(రూటరు)

బెంగాలు కాంగ్రెసు ఎలెక్షను

ట్రిబ్యునలుకు క్రొత్తసభ్యులను నియమించుట

కలకత్తా, జనవరి 28:—

బెంగాలు కాంగ్రెసు ఎలెక్షను ట్రిబ్యునలుకు అధ్యక్షునిగా సతీశచంద్రదాసు సుప్తగారి నీ సభ్యులనుగా ప్రొఫెసరు ప్రియరంజన సేను, ప్రొఫెసరు సతీశ ప్రసాద్ ఛటోపాధ్యాయగార్లను భారతజాతీయకాంగ్రెసు అధ్యక్షుడు రాజేంద్రప్రసాదుగారి దివరపు నియమించారు. వీరు 3వ యిప్పుడురాజీనామాయిచ్చినందున అక్షయచంద్రసుప్తగారిని అధ్యక్షునిగాను వీరేంద్రకుమార్ డే ఘోషేంద్ర కిశోరబోసుగార్లను సభ్యులనుగాను రాజేంద్రప్రసాదుగారు నియమించారని మౌలానా అబుల్‌కలాం ఆజదుగారు ప్రకటించారు. (అ. ప్రె.)

భారతహరిజన సేవకసంఘం

ఏడవ వార్షిక సభ

ఢిల్లీ, జనవరి 29:—

భారత హరిజనసేవకసంఘం యేడవ వార్షిక సభ వార్ధాలో జరగదు. 1940 ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఢిల్లీలో జరుగుతుంది. (అ. ప్రె.)

గాంధిసేవాసంఘసభకు యేర్పాటులు

కలకత్తా, జనవరి 28:—

గాంధి సేవా సంఘసభ మలికండలో జరుగుతుంది. సభాశాలను నిర్మించడానికి పదాన్నదీ తీరంలో 200 బీగాలకొలతగల స్థలమును తీసుకొన్నారు. ఈసభ జరిగేప్పుడు వలంటీరులుగా పనిచేయగోరి మలికండలో చాలా మంది యువకులున్నారు. యువతులున్ను స్వయంగా నూలువడుకుతున్నారు. ఈ నూలుతో నేయబడిన పంచలను, చీరలను సభజరిగే రోజులలో వీరు కట్టుకుంటారు. గ్రామంవారికి హిందీని నేర్పడానికి కలకత్తానుంచి ఒక పండితుడు మలికండ వెళ్లాడు. (అ. ప్రె.)

ఇంగ్లాండులో రైళ్లు ఆగిపోవుట

మోటార్లు తిరుగుట లేదు

లండను, జనవరి 29:—

గత ఆదివారంనాడు ఆపరిమితమైన చలిగాలి వీచి నందు అమితంగ కురియుటవల్ల ఇంగ్లాండులో అంతటను రయిలుబండ్లు ఆగిపోయెను. ఇంత సంక్షోభ గత పెక్కుసంవత్సరములలో ఎప్పుడును జరుగలేదు. స్కాట్లాండులో కొన్ని రయిళ్లు చేరవలసిన స్టేషనులకు చేరనేలేదు. ఉత్తరమునుండి లండనుకు రావలసిన రయిళ్లు 12 గంటల ఆలస్యంగాకూడా చేరుచున్నవి.

రోడ్డుమీద మోటార్లు బస్సులు తిరుగుటలేదు. మోటార్లలో వెళ్లినవారు మార్గమధ్యములో చిక్కుపడియున్నారు. (రూటరు)

ఓసాకా, జనవరి 29:—

పెట్రోలుతో నడుపుకొన్న ట్రెయిను పట్టాలు తప్పి యీ ఉదయం ఆకాశానికి పడిపోయి నప్పుడు రెండువందల మంది తలపడి చనిపోయినట్లు నూదుయుండికి బలమైన గాయాలు తగిలినట్లు తెలుస్తుంది.

లండను, జనవరి 29:—

దేశమంతా విపరీతమైన చలిగాలివల్ల రాపోకలు చాలా ఆలస్యమైపోయున్నవి. లండను వర్తకాలయాలలో ఉత్తరాలు సకాలానికి చేరలేదు. పనివార్లు చాలామంది ఆలస్యంగా పనిలోనికి పోయిరి.

దేశరక్షణ చట్టం అమలు

బెంగాలునుంచి ఒకరిని వెడలగొట్టుట

కలకత్తా, జనవరి 27:—

కలకత్తాలో క్రొత్త సమసమాజ సభకు చేరిన గియానీ మహాత్మ్యసింగారు 24 గంటలలో బెంగాలును వదలిపోవలెనని మేజస్ట్రేటు దేశరక్షణ చట్టంక్రింద నోటీసు పంపాడు. సింగుగారీవాళ రాత్రి కలకత్తానుంచి వెళ్లిపోతారు.

కాశ్మీరంలో ఆజ్ఞోల్లంఘనం

కాశ్మీరంలో జమ్మూనగరంలో 6 నెలల దాకా బహిరంగసభలలో మాట్లాడకూడదని 8 నెలలక్రితం జమ్మూ మేజస్ట్రేటు దగ్గరలోగల కాంగ్రెసుసంఘం మాజీ అధ్యక్షుడు దేశరాజమహాజనుగారికి నోటీసు యిచ్చాడు. ఈనెల 26 న జేదీని జమ్మూలో స్వాతంత్ర్యదినసభలో మహాజనుగారు మాట్లాడినందున ఆతనిని అరెస్టు చేశారు.

లాహోరులో స్వాతంత్ర్యదినసభలో మాట్లాడినందుకు అరెస్టు

సంయుక్తరాష్ట్రాలకు చేరిన 15 యేళ్లు వయసుగల మహమ్మదు ఆజ్మీరుభాను అను యువకుడు నిన్న లాహోరులో జరిగిన స్వాతంత్ర్యదిన సభలో మాట్లాడినందుకు అతనిని అరెస్టుచేశారు. (అ. ప్రె.)

బీహారు లెజిస్లేటివు కౌన్సిలు ఎన్నికలు

కాంగ్రెసు అభ్యర్థులు

పాట్నా, జనవరి 28:—

ఈ వారాళ ప్రొద్దున్న రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షతక్రింద రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘ సభ జరిగింది. బీహారు కౌన్సిలు ఎన్నికలకు సాంఘీరు, జాంతాల్ పరగణాలకు రామజీవను హితుతుసింగుగారిని కాంగ్రెసుఅభ్యర్థి గానిలిపారు. తక్కిన అభ్యర్థుల పేర్లను యీవాళమధ్యాహ్నం ప్రకటిస్తారు.

రాజేంద్రప్రసాదుగారు రాంఘరునుంచి నిన్న గయాచేరారు. నిన్న గయలోవుండి యీవాళ పాట్నావచ్చారు. ఈ వాళ పాట్నాలో విద్యాసంఘసభకు అధ్యక్షత వహిస్తారు. వీరిక్కడ వారంరోజు లుంటారు. (అ. ప్రె.)

దక్షిణ ఇండియా అంతర్విశ్వ విద్యాలయ చర్చపోటీ

బెంగళూరు, జనవరి 27:—

మదరాసు లయోలా కళాశాల దక్షిణ ఇండియా అంతర్విశ్వ విద్యాలయ వార్షిక చర్చపోటీలో నేడు సాయంకాలము గెలిచి రైట్ ఆనరబిలు శ్రీనివాసశాస్త్రి బహుమతి గిన్నెను బడసెను. రైట్ ఆనరబిలు వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారు న్యాయమూర్తులలో నొకరై యుండిరి. (అ. ప్రె.)

మద్రాసు రేడియో

(1-2-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. ప్రసంగం. 7-35 గం. శ్రీ కళింగరావు హిందూస్థానీ సంగీతం. (గాత్రం) 8-0 గం. తెలుగు వార్తలు. 8-5 గం. తమిళవార్తలు. 8-10 గం. శ్రీమతి యం: యస్. త్రిపురాంబా (గాత్రం), 8-50 గం. ఆంగ్లవార్తలు. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ కళింగరావు హిందూస్థానీ సంగీతం. (గాత్రం) 1-30 గం. ఆంగ్లవార్తలు. 1 40 గం. వృత్యంగూర్చి శ్రీమతి స్వర్ణసరస్వతి ప్రసంగం. 1-50 గం. సంగీతం. 1-55 గం. శ్రీల ఆర్చెస్ట్రా; 2-0 గం. కళాశాలల బ్రాడ్కాస్టు 2-30 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయం: 4-0 గం. బడిపిల్లలకు బ్రాడ్కాస్టు. 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. కర్నాటక ఆర్చెస్ట్రా, 5-10 గం. తెలుగు వార్తలు. 5-15 గం. తమిళ వార్తలు. 5-20 గం. శ్రీమతి యం. యస్. త్రిపురాంబా (గాత్రం), 6-0గం. ఆంగ్లవార్తలు 6-5 గం. శ్రీ యం. నీలకంఠ అయ్యర్ (గాత్రం) 6-40 గం. వీణ, గోటువాద్యములు. 7-0 గం. తమిళ ప్రసంగం. 7-5 గం. వారపు వార్తలు (తెలుగు) 7-20 గం. తెలుగువార్తలు. 7-35 గం. తమిళవార్తలు. 7-50 గం. శ్రీమతి యం. యస్. సుబ్బులక్ష్మి (గాత్రం), 9-0 గం. ప్రసంగం. 9-20 గం. ఆంగ్లవార్తలు. 9-30 గం. (బి. బి. సి. వార్తలు. 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

మదరాసు 2. (50.98 మీటర్లు) సాయం: 4-0 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. నుండి 6-40 గం. వరకు గ్రామీణుల కార్యక్రమం. 6-40 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లోవలె. 9-30 గం. శ్రీ యం. నీలకంఠ అయ్యర్ (గాత్రం) 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

విద్యావనం బాలబాలికల పరిజ్ఞాన పర్యటనము

విద్యావనం, జనవరి 28:—

విద్యావనం బాలబాలికలు 31 తేదీన ఒంగోలు ఫిబ్ర 1 నెల్లూరు 2 గూడూరు, మదరాసులలో పర్యటన మొనర్చుచు అచట వ్యాయామ ప్రదర్శనముల గావించుదురు.

3, 4, తారీఖులలో అత్తూరులో తమిళనాడు రాచకీయ మహాసభకు హాజరగుట - వ్యాయామ ప్రదర్శనములు కావించెదరు.

5, 6, 7 తారీఖులలో మదరాసులో ముఖ్య స్థలములు చూచుట. ప్రదర్శనములు కావించుట 8-2 40 విద్యావనమునకు బయలుదేరుట.

(ఇ. వి)

లేడీ ఎర్స్కినుగారు

కొలంబో, జనవరి 29:—

లేడీ ఎర్స్కినుగారు నిన్నరాత్రి మదరాసుకు పయనమైరి. (అ. ప్రె.)

పరిపూర్ణమయిన తృప్తి, ఫలితము గ్యారంటీచేయబడును.
ప్రకటనలో తెలిపినమాదిగారి యిదిపనిచేయనియెడల మీ సొమ్ముతిరిగి యిచ్చివేయబడును.

మెస్మరిజం ఉంగరము

అద్భుతమైన యీ మెస్మరిజం ఉంగరము ఎంతో వ్యయప్రయాసలతో తయారుచేయబడినది. దీనిఆకర్షణశక్తి, విద్యుచ్ఛక్తి మహిమ అచ్చెరువునకలిగించును. ఇది సర్వము విచిత్రమయినదే.

భూగర్భనిధిని ద్వర్తమానములను దీని సహాయమున ఒక నిమిషములోనే తెలిసికొనవచ్చును. బ్రతికియున్నవారితోను, మరణించినవారితోను, మాట్లాడవచ్చును. ఏనో మైళ్లదూరమున జరుగుసంగతులు కన్నులకు కట్టినట్లు ప్రత్యక్షముగా చూడవచ్చును. భూమిలోపాతిర నిధి నిక్షేపములు, రోగియొక్క వ్యాధి, పోయినవస్తువుయొక్క ఆచూకీ, నీవు చేసిన కపటములోని సంగతులు, లాటరీయందలి గెలుపుసంఖ్య, అతిరహస్య విషయములు, ఈ ఉంగరముతో తెలిసికొనవచ్చును. ప్రతి ఉంగరముతోపాటు దానిని వాడు విధముగూడ తెలుపబడును. ఖరీదు రు. 2/8/- పోస్టేజి 8 ఆణాలు.

కృష్ణా మాజికలు హౌస్ (ఎ), చిక్‌బలపూరు పోస్టు.

దంతవైద్యులు చెప్పునది: అది ఆశ్చర్యముగ నున్నది

తెల్లనిమరుగు పదార్థములు దరియున్నవి

పండ్లను శుభ్రపరచి, తెలుపుచేయును.
మారుమూల సందులలోనికి కూడ పోవును.



క్రొత్త రకము

ప్రతిరోజు ఉపయోగించు టూత్ పేస్టు - ఆశ్చర్యకరమగు తెల్లని మరుగు దగ్గు పదార్థములు చేరియున్నవి. అది నోటిలోని ద్రవముతో చేరిన వెంటనే 70% మొదలు 80% వరకు క్రిములు - ఉత్పన్నమగు మాట మూలపడిపోయి అచ్చటనున్న మాలిన్యముజతపోనొట్టి వాటిని శుద్ధపరచును. అర్థకూడ తక్కువ. రొంతెము వాడిన చాలును. ట్యూబు చాలకాలము పరిపోవును.

లిస్టరిన్ టూత్ పేస్టు

Advertise in
Andhra Patrika
31st Annual Supplement

ఆంధ్రపత్రిక

1940 సం॥ జనవరి 30 వ తేదీ మంగళవారము

ఆంధ్రపత్రిక
31 వ ఉగాది సంచికలో
మీ ప్రకటనలను ప్రచురింపుడు

బెంగాలుకాంగ్రెసు అభిప్రాయం కనుక్కోండి

మా బెంగాలువచ్చి సభలలో మాట్లాడి మీనిర్ణయం బలపరచుకోండి

కాంగ్రెసు అధ్యక్షునకు శరత్‌బోసు సవాలు

బెం॥ రా॥ కాంగ్రెసుసంఘ వ్యవహారాలు

డాక్టరు రాజేంద్రప్రసాదుగారి ప్రకటన

పాట్నా, జనవరి 29:—

"బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘం వారి ప్రతినిధిగా శరతు చంద్రబోసుగారు వచ్చి సంఘంవారి పక్షమున భారత కాంగ్రెసు కార్యసంఘ సభలో రెండురోజులు వాదించారు. దీనిని గురించి కార్యసంఘంవారు చాలా నిదానంగా ఆలోచించారుగాని యిదివరకు చేయబడిన నిర్ణయమును మార్చజాలనందుకు చాలా విచారిస్తున్నారు. బెంగాలు కాంగ్రెసుసంఘంవారున్నూ వారి కార్యసంఘంవారున్నూ అనేకసారులు భారత కాంగ్రెసు కార్యసంఘంవారి ఆ దేశాలను బుద్ధిపూర్వకంగా తిరస్కరించారు. అందువల్లనే భా. కాం. కార్యసంఘంవారు చాలా దూరం ఆలోచించి చెనుక ప్రకటించబడ్డ తీర్మానమును చేశారు. ఇప్పటికి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘం వారున్ను వారి కార్య సంఘంవారున్ను హానికరమైన తమ పద్ధతిని కొంతమైన మార్చుకొనివుండవలెను. భారత కాంగ్రెసు వారు బెంగాలు ప్రత్యేక సంఘమును నియమించిన తరువాత 30-11-39 తేదీని జరిగిన రాష్ట్రీయ కాంగ్రెసు కార్య సంఘసభలో యీ ప్రత్యేక సంఘమును తిరస్కరిస్తూ వక తీర్మానం చేయబడింది. రాష్ట్రీయ కాంగ్రెసువారు అనేక నెలలనుంచి యీ లాటి అవిధేయ పద్ధతి నే అవలంబిస్తున్నారు. ఇప్పుడు కూడా ఆపద్ధతినే అవలంబిస్తున్నామనుటకే దరిమిలాను వారు చేసినపనులే నిదర్శనంగా వున్నాయి. అందువల్ల బెంగాలులో ఎన్నికలు న్యాయంగాను నిష్పాక్షికంగాను జరిగే నిమిత్తం భారత కాంగ్రెసువారు విధిలేక యీ ప్రత్యేక సంఘమును నియమించవలసి వచ్చింది. ఈ ప్రత్యేక సంఘమును తొలగించడానికి లేదు. ఈ ప్రత్యేక సంఘం వారే బెంగాలులో అన్ని కాంగ్రెసు యెన్నికలు జరుపుతారు. కాబట్టి బెంగాలులో రాష్ట్రీయ కాంగ్రెసు సంఘం, రాష్ట్రీయ కాంగ్రెసుసంఘం, మండల, తాలూకా, గ్రామకాంగ్రెసు సంఘాలు మొదలైన అన్ని కాంగ్రెసుసంఘాలవారున్ను భారత కాంగ్రెసు కార్యసంఘంవారు నియమించిన ప్రత్యేక సంఘానికి పరస్పరవిధాలా తోడ్పడవలెను. బెంగాలులో నిష్పాక్షికంగాను న్యాయంగాను యెన్నికలు జరగడమే భారత కాంగ్రెసుసంఘం వారి ముఖ్యోద్దేశం, అని భారత కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టరు రాజేంద్రప్రసాదుగారు ప్రకటించారు. (అ. ప్రె.)

రాష్ట్రీయ కాంగ్రెసు సంఘం అధికారాలలో కొన్నిటిని తొలగించు అధికారము

ఒకరాష్ట్రీయ కాంగ్రెసుసంఘాన్ని తొలగించడానికి భారతకాంగ్రెసు కార్యసంఘంవారి కధికారం వున్నమాట నిజమేగాని వకరాష్ట్రీయ సంఘంయొక్క అధికారాలలో కొన్నిటిని తీసివేసి వాటిని వక ప్రత్యేకసంఘాని కియ్యడానికి భారతకాంగ్రెసు కార్యసంఘానికి అధికారము లేదు అని శరతుచంద్ర బోసుగారన్నారు. ఒక రాష్ట్రీయసంఘమును తొలగించడానికి భారత కాంగ్రెసు కార్యసంఘానికి అధికారం వుందని బోసుగారే అంగీకరించారు. అంటే అన్నిఅధికారాలను తీసివేయడానికి భారతసంఘానికి అధికారము వుందన్నమాట. అన్నిఅధికారాలను తీసివేయడానికి అధికారం వున్నపుడు కొన్నిఅధికారాలను తీసివేయడానికి యెందుకు అధికారం వుండదు అని రాజేంద్రప్రసాదుగారు వ్రాశారు. (అ ప్రె)

రాజేంద్రప్రసాదుగారి ప్రకటన

శరతుబోసుగారి సవాలు

కలకత్తా, జనవరి 30:—

"భారత కాంగ్రెసు కార్యసంఘంవారు బెంగాలులో యేర్పరచిన ప్రత్యేక సంఘమును తొలగించారు. ఈప్రత్యేక సంఘంవారే యెన్నికలను జరుపుతారు అని రాజేంద్రప్రసాదుగారు చేసిన ప్రకటన యీవాళ పత్రికలలో వచ్చివుంది. ఇది కొప్ప అన్యాయం. ఈపాపు చేయడానికి కార్యసంఘానికి కేవలమైనా అధికారం లేదని నేను బాగుగా రుజువు చేశాను. ఈ ప్రత్యేకసంఘంలో సభ్యులందరూ అల్పసంఖ్యాక సంఘానికి చెందినవారే గనుక వీరు నిష్పాక్షికముగాను న్యాయముగాను ఎన్నికలను జరుపుతారనడం నమ్మదగినమాటకాదు. [illegible] మించిన దౌర్జన్య విచారణసంఘంవారి నేనివేదికను మీరు గాంధిమహాత్ముని కున్న కార్యసంఘం వారికిన్నీ చూపించనే లేదని వారు తెలిసింది మీరున్ను ప్రత్యేక సంఘంవారున్ను బెంగాలులో అన్ని రాష్ట్రాలలోను సంచారం చెయ్యండి. సభలలో ఉపన్యాసాలియ్యండి. మీనిర్ణయం సరిఅయినదా కాదా అనేవిషయాన్ని గురించి ప్రజాగ్రామములోను పోట్లపల్లను ప్రజలందరివల్ల పోట్లమూలకముగా తెలుసుకోండి. మీనిర్ణయం సరి అయినదే అని అధికసంఖ్యాకులు పోట్లమూలకంగా తెలిసినదే దానికి మేముబద్ధులమవుతాము. ఇందులకయ్యే ఖర్చులన్నిటిని నేనే భరిస్తాను. తంతివార్తద్వారా జనావిష్కండి"అని శరతుచంద్ర బోసుగారు యీవాళ రాజేంద్రప్రసాదుగారికి తంతివార్తను పంపారు. (యు. ప్రె.)

బెంగాలు పత్రికలు

కృపాలినీగారిని గూర్చి అసత్య ప్రకటనలను చేయుట

ఆచార్య కృపాలినీగారు వాటిని నిరసిస్తూ వక ప్రకటనచేయుట

అలహాబాదు, జనవరి 29:—

"భారత కాంగ్రెసు కార్యసంఘంవారు బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసుసంఘమును రద్దు చేస్తే బెంగాలులో మండల కాంగ్రెసుసంఘాలలో యెన్ని సంఘాలు భారతసంఘంవారి నిర్ణయమును ఆమోదిస్తాయి? అని కృపాలినీగారు బెంగాలులో అన్ని మండల కాంగ్రెసు సంఘాలకు వ్రాశారు. అని బెంగాలులో కొన్ని పత్రికలు ప్రకటించాయని నాకిప్పుడు తెలిసింది. శరతుచంద్రబోసుగారికి రాజేంద్రప్రసాదుగారికి జరిగిన తంతివార్తలలో యీ విషయంవుంది. ఆ తంతివార్తలన్నిటినీ రాజేంద్రప్రసాదుగారి రిప్పుడు నాకు పంపినందున యీ సంగతి నాకిప్పుడు తెలిసింది. ఇది కేవలం అబద్ధం. నేను బెంగాలులో యే కాంగ్రెసు సంఘానికిన్నీ యీలాగు వ్రాసివుండలేదు.

భారత కాంగ్రెసు కార్యసంఘంవారు బెంగాలులో ప్రత్యేకసంఘము నేర్పరచిన తరువాత యీ సంఘానికి మండలకాంగ్రెసు సంఘాలవారెవ్వరైనా సహాయమూ చేయగూడదని అన్ని మండల సంఘాలకు వ్రాశారు. దీనిని గురించి మండల సంఘాలవారు నాకు వ్రాశారు. రాష్ట్రీయ సంఘంవారు తనకు వ్రాసిన వుత్తరం వకటను త్రిపురామండల కాంగ్రెసు సంఘ కార్యదర్శి నాకు పంపారు. భారతకాంగ్రెసు కార్యసంఘంవారి ఆజ్ఞలను యే మండల సంఘంవారైనా తిరస్కరిస్తే ఆ మండలానికి ప్రాతినిధ్యం లేకుండా పోతుంది."అని మాత్రమే త్రిపురామండల కాంగ్రెసుసంఘ కార్యదర్శికి నేను వ్రాశాను.

పారిపాలుమండల కాంగ్రెసుసంఘాధ్యక్షుడు దీనినిగురించే నాకు తంతివార్తను పంపాడు. "భారత కాంగ్రెసు కార్యసంఘంవారు నియమించిన ప్రత్యేకసంఘంవారు జరిపే యెన్నికలే సరియైనవి. ప్రత్యేకసంఘానికి సహాయంచెయ్యని మండలసంఘాలకు ప్రాతినిధ్యం వుండదు." అని నేనవనికి తంతివిచ్చాను.

ఈరెండులేఖలను గురించిన్నీ నేను భారత కాంగ్రెసు కార్యసంఘంవారికి తెలియజేశాను. వారు నాచర్య నామోదించారు.

కాబట్టి బెంగాలు పత్రికలలో ప్రకటింపబడిన వార్త పూర్తిగా అబద్ధం. బెంగాలులో అన్నిమండల కాంగ్రెసు సంఘాలున్నూ భారత కాంగ్రెసు కార్యసంఘంవారు నియమించిన ప్రత్యేకసంఘంవారు జరిపే యెన్నికలలోనే పాల్గొనవలెను. ప్రస్తుతం బెంగాలులో యీ ప్రత్యేకసంఘానికి అధికారంలేదు. అని నేను మళ్లీ బెంగాలు కాంగ్రెసువారి కందరికీ తెలుపుతున్నాను."

అని భారతకాంగ్రెసు కార్యదర్శి ఆచార్య కృపాలినీగారు ప్రకటించారు. (అ. ప్రె.)

సుదర్శనము విశ్వవిద్యాలయము

ఇటీవల జరిగిన బి. బి. యస్ సి. కడపటి పరీక్షలో దిగువపేర్కొనబడిన రిజిస్టరు సంఖ్యలవారు ఉత్తీర్ణులైరి:—

రెండవశ్రేణి నం. 2 to 5 7 to 9.

సరిహద్దున దుండగములు

ప్రజల రక్షణకై అధికారుల యేర్పాటులు

గవర్నరువద్దకు హిందూ సిక్కు-నాయకుల రాయబారము

బన్నూ, జనవరి 29:—

ఆయుధ పాణులను 6, 7, కొండజాతుల వారు, వజీరులని నమ్మబడుచున్నవారు భారత ఆను గ్రామములోనికి జొచ్చి ఒక హిందువుని యిల్లు దోపిడిచేసి ఒకస్త్రీని, ఒక పురుషుని యెత్తుకొనిపోయిరని తెలియుచున్నది. గ్రామస్థులు బందిపోటులను వెంబడించుటకు మనుష్యులను పంపిరి.

పోలీసు కనిస్టేబిలు అపహరణము

పిషావరు, జనవరి 29:—

జన్నూ జిల్లా డాబూఖేలుకుండి ఒక పోలీసు కనిస్టేబిలు మహమ్మదు యాకూబు ఎత్తుకొనిపోబడెను. ఈ తడు మరియొక పోలీసుతోకలిసి డాబూఖేలువారిపై ఉత్తరువులు జారీచేయుటకు వెళ్లెను. ఒంటరిగా నడకదు తిరిగివచ్చుచుండగా శత్రువర్గమువారు ఆతనిపై బడి ఎత్తుకొనిపోయిరి. దుర్మార్గులను పట్టుకొనుటకు బ్రిటిష్ సైనికులు వెళ్లిరి. (అ. ప్రె.)

గ్రామస్థులపై పన్నులు

బన్నూ, జనవరి 29:—

శత్రుజాతులవారిగూర్చి దోచుకొన వచ్చినప్పుడు తగిన సహాయము చేయనందుకును ఎత్తుకొనిపోబడినవారిని తిరిగి యిప్పించుటకు తగిన ప్రయత్నములు చేయనందుకును కోబోకాపారెజ్, కోట్కాపుజిల్, బోజాఖేలు, జక్కర్‌ఖేలు, గ్రామములలో కుటుంబమునకు 5 రూపాయలచొప్పున జరిమానా విధింపబడెను. గ్రామస్థులు 1,300 రూపాయలు వెల్లించిరని తెలియుచున్నది. ఈ గ్రామములనుండి ప్రభుత్వమువారు తీసుకొనివెళ్లిన చాల పశువులు తిరిగి యిచ్చివేయబడెను. విధింపబడిన జరిమానాయంతయు వెల్లింపబడినది. (అ. ప్రె)

బన్నూనగర రక్షణమునకు యేర్పాటులు

బన్నూ, జనవరి 29:—

పరిసర కొండజాతులవారు బన్నూనగరమును దోచుకొనిపోకుండ రాత్రింబవళ్లు నగరబురుజులలో సైనికులను హమేషా కాపుంచుచూచన అధికారుల విచారణయందున్నది. అవసరమైనప్పుడు కొత్త సైనికులను రప్పించుటకుగాను ఈ యిరుజులలో టెలిఫోనులు పెట్టుటకుగూడ ఉద్దేశింపబడుచున్నది. (అ. ప్రె.)

గోమతి కొండలకు రోడ్డు

అవసరమువచ్చినప్పుడు గోమతి కొండలకు సేనలను, మరఫిరంగులను తీసికొనిపోవుటకు వీలుగా ఒక రోడ్డుబేయబడుచున్నది. 15 రోజులలో ఈ రోడ్డును పూర్తిచేయవలెనని కంట్రాక్టరు కోరబడెను. ఈరోడ్డు సురాలీజేశముసుండ వెళ్లును. ఈ కొండప్రాంతములలో ఇఫీఫకీరు అనుచరులు చాలమందికలరు. వీరి నడంచుటకు ఈ రోడ్డు తోడ్పడును. రోడ్డుచేయుటకు ఇతర జిల్లాలనుండిగూడ పనివారిని తెప్పించియున్నారు.

గవర్నరువద్దకు హిందూ సిక్కునాయకుల రాయబారము

బన్నూ, జనవరి 29:—

మాజీ పార్లమెంటరీ సెక్రటరీ చమన్‌లాలు గారి నాయకత్వమున హిందూ సిక్కునాయకులు కొందరు సరిహద్దురాష్ట్ర గవర్నరువద్దకు రాయబారము వెళ్లి కొండజాతుల దుండగములవలన కలుగుచున్న నష్టమును దెలిపిరి. ఈ దుండగముల నాపి ప్రజలకు విశ్వాస మేర్పరచుటకు పోలీసు నిబ్బందిని హెచ్చింపవలెనని వారుకోరిరి. అహమ్మద్ జాయి జాతియందలి రుండగీండ్రను హతమార్చినగానిలా అడ్డరు దేర్పడెదని వారు చెప్పిరి. నగరములో రక్షణలేకుండవున్న భాగములుట్టు ముళ్లతీగ వేయించవలెననియు, రాత్రింబవళ్లు గోడమీదుగుజులలో సైన్యమును కాపలాయుంచవలెననియు వారు కోరిరి. నగరములోనికివచ్చి సరిహద్దుగ్రామములు తమ ఆయుధములను పోలీసుస్టేషనులలో నుంచి రావలెనని ఉత్తరువు చేయవలెననియు, కాంగ్రెసు ప్రభుత్వమువారు చేసిన కొన్ని చర్యలను రద్దుచేయవలెననియు వారుకోరిరి.

రాయబారవర్గమువారు చెప్పవానిని గవర్నరు పావధానముగా విని, వలుపలవారు ఆయుధములతో నగరములోనికి రాగూడదను నిబంధనను మెటపే అమలు చేయవలెనని గవర్నరు బన్నూ డిప్యూటీకమిషనరును కోరినట్లు తెలియుచున్నది. శాంతిని కలుగొల్పుటకు తమకు సాధ్యమైంతి ప్రయత్నము చేయబడునని యియు, నగరములపై సైనికులను కాపలుంచుదమనియు విచారింపబడునని యును ఆయన చెప్పెనని తెలియుచున్నది. (అ. ప్రె)

దక్షిణ ఆఫ్రికా పార్లమెంటు

యుద్ధము విషయమై మరల వివాదము

బ్రిటిషు పత్రికల వ్యాఖ్యలు

కేపుటవును, జనవరి 29:—

నేటిదినము దక్షిణాఫ్రికా యూనియను పార్లమెంటు సభలో కేశపంరక్షణపు టేర్పాటులు గావించు విషయమున ప్రభుత్వమువారికి ప్రత్యేకాధికారముల నొసగు బిల్లును ప్రభుత్వసభ్యుడు ప్రవేశపెట్టెను.

ఆపోజిషనుపక్షపు నాయకుడగు డాక్టరు మాలన్‌గారు బిల్లును ప్రవేశపెట్టుటకు సభవారు అనుమతి ఇవ్వకూడదని కోరుచు ప్రభుత్వమువారు ప్రజాప్రతినిధి సంస్థలను పార్టీ లాభముకొరకును రాజకీయ లాభములకొరకును దుర్వినియోగ మొనర్చుచున్నారనియు ప్రజాయత్త పరిపాలనా సంప్రదాయములను తిరస్కరించు విషయమున జెనరలు స్మట్స్‌గారు స్టాలిను అనుసరించుచున్నారనియు చెప్పిరి. పార్లమెంటు సభను ఇంత ఆలస్యముగ సమావేశపరచుట అనుచితమైన కార్యమని చెప్ప బిల్లును ప్రవేశపెట్ట అనుమతి ఇవ్వకూడదని మాలన్‌గారు సభవారిని కోరిరి.

ట్రాన్స్వాలు ప్రతినిధి బ్లాసబెల్‌గారు ప్రభుత్వమువారి చర్యను సమర్థించుచు ప్రభుత్వవర్గము మారగనే కొత్త ప్రభుత్వమువారు కొన్ని గంటలకాలములో అన్నిబిల్లులు పార్లమెంటు సభలో ప్రవేశపెట్టవలయునని కోరుట విపరీతమున్నదనియు ఈ విషయమున జెనరలు స్మట్స్‌గారు అనవసరముగ ఎట్టి కాలహరణ మనుకర్చ లేదని చెప్పిరి.

నర్చ బుధవారము నాటికి వాయిదావేయబడెను. కడచినవారమునందువలె ఈ ఉపపాదనపై కూడ యుద్ధము విషయమై ఉభయపక్షములకు గల దృఢాభిప్రాయములు ప్రకటింపబడునని చెప్పవచ్చును.

బ్రిటిషు పత్రికల వ్యాఖ్యలు

లండను, జనవరి 29:—

దక్షిణాఫ్రికా పార్లమెంటులో జరిగిన చర్చనుగురించి లండనుటైమ్సు పత్రిక ఇట్లు వ్రాసినది:- "దక్షిణాఫ్రికాదేశమువారికి యుద్ధముతో ఎట్టి సంబంధము యుండకూడదని వాదించినవారు నాటీలపట్ల సానుభూతి ప్రకటించలేదను విషయము మరవకూడదు. ఈ తిగాదాలతో దక్షిణాఫ్రికా కొండంబంధము లేనందున యుద్ధకార్యమును విరమించుకొనవలయునని కోరిరి. ఈ వాదమునకు జెనరలు స్మట్స్‌గారు రోసిన ప్రత్యుత్తరము ఎంతో ఉచితముగ నున్నది. దక్షిణాఫ్రికా క్షేమము బ్రిటను కామనుపట్టు బలముపై ఆధారపడియుండునని వీరు స్పష్టపరచిరి

న్యూస్ క్రానికలుపత్రిక ఈ విషయమై వ్రాయుచు ఈ చర్చవల్ల ప్రజాయత్తపరిపాలనా సంప్రదాయముల ఉత్కృష్టత నిరూపింపబడినదనియు ప్రజాప్రతినిధులు సమగ్రమగు చర్చసలిపి కర్తవ్యమును నిర్ణయించుకొనిరనియు ఇట్టి నిర్ణయము లే దేశమునకు క్షేమకరమైనవని ఈ పత్రిక సూచించినది.

హార్టగాజ్‌గారి సైఖరి-రజాఅలిగారి ప్రకటన

మొరాబాదు, జనవరి 29:—

దక్షిణాఫ్రికాలో ఇంకా కూ ప్రభుత్వపు ఏజంటుగ పనిచేసిన సర్ రజా అలిగారి క్రింది ప్రకటన గానించిరి:—

1899 మొదలు 1902 వ సంవత్సరము వరకు జరిగిన బోయరుయుద్ధము సందర్భమున బ్రిటిష్ వారికి బోయర్లకు పెరిగిన విద్వేషములే జర్మనితో ప్రత్యేకముగ ఒడంబడిక గానించుకొనవలయునని జెనరల్ హార్టగాజ్‌గారు ప్రకటించిన ఉపపాదనకు కారణమని చెప్పవచ్చును. దక్షిణాఫ్రికాలో దరిద్రులైన శ్వేతజాతులసమస్యమిగుల క్లిష్టమైనది. దక్షిణాఫ్రికాయందలి పోలండుప్రజలు తెల్లతోలు గలవారైనందున దరిద్రులు. వీరికి వోటున్నది. వీరి ఆర్థికస్థితిని చక్కజేయు జెనరలు హార్టగాజ్ ప్రభుత్వమువారు ఎంతో ప్రయత్నించినగాని వీరు సోమరులగుటచే ఆ ప్రయత్నము లన్నియు నిరుపయోగమైనవని. వీరివల్లనే దక్షిణాఫ్రికాలో ఆసియావాసులమీదను యూదులమీదను ద్వేషము పెరిగిపోయినది. ఈయుద్ధమువల్ల ఆసియావాసుల నిరోధించు కార్యము ఫలకబడినది. జెనరలు స్మట్స్‌గారు ఈ విషయమ్యులను అంతిమంగా పరిష్కరించి భాగ్యపరిస్థితులను నెలకొల్పెదరని ఆశింపవచ్చును.

టీన్టుసిను ముట్టడి

లండను, జనవరి 29:—

జపాను అధికారులు మరల టీన్టుసిను ముట్టడి తీవ్రముగ సాగించుచున్నారనియు, ఈవిషయమై టోకియో ప్రెసు ప్రతినిధి జపాను అధికారులతో సంప్రదించెదరనియు, అసామాన్యరాయ సంఘటనమునకును టీన్టుసిను ముట్టడికి ఎట్టి సంబంధము లేదని బ్రిటిష్ ప్రభుత్వాధికారులు తెలుపుచున్నారు.

రష్యావైమానికుల దాడులు

ఫిన్లండు నగరములపై బాంబులు వేయబడుట

ఫిన్లండును రష్యాకాలనీగమార్చ స్టాలిను ఉద్దేశము

హెల్సింకి, జనవరి 29:—

నేటిదినము వందలకొలది రష్యావిమానములు ఫిన్లండునగరములపై దాడిజేసి బాంబులు వేసినవి. దాదాపు 50 విమానములు ఆబోలేవునగరముపై దాడిజేసి బాంబుల వర్షము కురిపించినవి. 20 మంది మరణించిరనియు 50 మందికి గాయములు తగిలినవనియు 12 ఇండ్లు ధ్వంసమైనవనియు వార్తవచ్చినది. ఉదయము 10 మొదలు సాయంకాలము 4 వరకు ఆబోప్రజలు ఆశ్రయములందే యుండిరి. కడచిన 8 వారములలో ఆబోనగరముపై 35 పర్యాయములు బాంబులు వేయబడెను.

హాంగోనగరముపై బాంబులు వేయబడెనని యు 50 మంది మరణించిరనియు రెండువందల మందికి గాయములు తగిలినవనియు వార్తవచ్చినది. ఇదేదినమున పెక్కునగరములపై బాంబులు వేయబడెనని వార్తలు వచ్చినవి.

హెల్సింకి నగరముపై బాంబులు వేయుటకు బాలురు పర్యాయములు రష్యా విమానములు నగరముపై తిరుగ ప్రయత్నించినవిగాని ఫిన్లండు సైనికులు తుపాకులు కాల్చి విమానములను తరిమివైచిరి. నగరముపై ఒకబాంబుకూడ పడలేదు. తూర్పుఫిన్లండులో రెండుబాంబులువైద్యశాలలపై పడెననియు 7 మంది నర్సులు చికిత్సజెయుచున్నవారు 13 మంది మరణించిరని వార్తవచ్చినది. 15 రష్యా విమానములను ఫిన్లండుసైనికులు నేడు ధ్వంసమొనర్చిరి.

యుద్ధక్రమము

హెల్సింకి, జనవరి 29:—

ఉజోగసరస్సువద్ద యుద్ధము తీవ్రముగ జరిగినదనియు ఫిన్లండు సేనలు రష్యాసేనలను వెనుకకు నెట్టివనియు 800 మంది రష్యా సైనికులు మరణించిరనియు 160 మంది ఖైదీ చేయబడిరనియు ప్రకటింపబడినది.

బెల్జియంసహాయము

బ్రుసెల్సు, జనవరి 29:—

ఫిన్లాండు రెడ్‌క్రాస్‌నిధికి 20 లక్షల ఫ్రాంకులు ఇచ్చుటకు పార్లమెంటు అనుమతి కోరవెల్జియం మంత్రివర్గమువారు తీర్మానించుకొనిరి.

ఫిన్లాండును రష్యాకాలనీగ మార్చుట

లండను, జనవరి 29:—

ఫిన్లాండును ఓడించిన పిమ్మట ఫిన్లాండును రష్యాకు సామంతరాజ్యముగ నేర్పరుప ప్రభుత్వమున స్టాలిను ఉద్దేశించెననియు ఇప్పుడు ఈ ఉద్దేశము మార్చుకొని ఫిన్లాండును రష్యా కాలనీగ మార్చ స్టాలిను ఉద్దేశించుచున్నాడని టాలిను నుండివచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది.

బీహారు రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘసభ

పాట్నా, జనవరి 29:—

నిన్నసాయంకాలం పాట్నాలో రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షతక్రింద మళ్లీ రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘసభ జరిగింది.

రాష్ట్రీయ శాసనసభలలోను, భారత శాసనసభలలోను సభ్యులుగా వున్న కాంగ్రెసువారు తమ జిల్లాలలో 100 కి 10 రూపాయిల వంతున రాష్ట్రీయ కాంగ్రెసునిధికి యిచ్చవలెను.

2. రాంఘరు కాంగ్రెసుకు బీహారునుంచి ప్రతినిధులుగా యెన్నుకొనబడిన వారందరూ 15-2-40 వ తేదీని పాట్నాలో సమావేశమై రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ కార్యనిర్వాహకులను భారతకాంగ్రెసు సంఘసభ్యులను అన్యాక్షుణీ యెన్నుకొనవలెను.

3. 17-2-40 వ తేదీని రాంఘరు కాంగ్రెసు మహాసభ సన్నాహసంఘంవారు రాంఘరులో సమావేశమై సన్నాహసంఘ కార్యనిర్వాహకులను యెన్నుకొనవలెను. అనే తీర్మానాలు ఆమోదించబడెను.

ఈవారాశ్రాద్ధమున్న మళ్లీ రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘసభ జరిగింది.

బీహారు తెలిస్లేటివు కౌన్సిలు యెన్నికలకు సామమహామనువుమయిరు (గయ) శ్యాంప్రసాదు సింహ (మాంఘీరు), రాజేంద్రప్రసాదు (హజారీబాగు) గార్లను కాంగ్రెసు అభ్యర్థులనుగా నిలిపారు. పలిమాపు మహామ్మదీయస్థానానికి కాంగ్రెసువారు అభ్యర్థిని నిలపలేదు.

బక్సారులో కేలుబోర్డు ఎన్నికలవిషయంలో రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘంవారి వుత్తరువులను తిరస్కరించినందుకు రమాకాంతపాండేగారు రెండేళ్లదాకా కాంగ్రెసులో పాలుగా సభ్యుడుగా కూడా వుండగూడదు. తక్కిన ముగ్గురు సభ్యులూ 15-2-40వ తేదీలోగా బోర్డు సభ్యత్వములకు రాజీనామాల నియ్యవలెను. ఈ తేదీ మొదలు వీరు ముగ్గురూ బోర్డు సభలకుగాని, కాంగ్రెసుసంఘాల సభలకుగాని వెళ్లగూడదు," అనే తీర్మానంకూడా ఆమోదించబడింది. (అ. ప్రె.)

భారత అసెంబ్లీకి కాంగ్రెసు అభ్యర్థి యెన్నుకొనబడుట

అంబాలా, జనవరి 29:—

భారత అసెంబ్లీలో వకస్థానానికి కాంగ్రెసువారు హిస్సారులో అడ్వకేటుగా వున్న శ్యాంలాలుగారిని నిలిపారు. ఆయనకు పోటీగా శ్రీమతి లేఖావతిగారున్నూ, హరికృష్ణలాలుగారున్నూ నిలిచారు. తరువాత హరికృష్ణలాలుగారు తన అభ్యర్థిత్వమును వదులుకొన్నారు. లేఖావతిగారి నామినేషను అంబాలా జిల్లాకలెక్టరు తిరస్కరించి శ్యాంలాలుగారి నెన్నుకోబడ్డారని ప్రకటించారు. (అ. ప్రె.)

చిగుళ్లనుండి రక్తం
వెడలుటవలన
పయోరియా
రావచ్చును!

మీ దంతములను కాపాడుకొనుటకు ఫర్హాన్స్
మీదంతములను దీర్ఘకాలముంచుకొనుడు!

భయంకరమగు పయోరియా సూచికమగు చిగుళ్లనుండి వచ్చుచున్న రక్తమును అరికట్టుటకు చాల సులభమైన మార్గము గలదు. పలువురు వైద్యులచే నుపయోగించబడు డాక్టర్ ఆర్. జె. ఫర్హానుచే తయారు చేయబడిన ప్రత్యేక తిమ్మిరి పేస్టును చిగుళ్లపై రుద్దుము. మీ దంత వైద్యునాలోచించి వాని సలహా పొందుడు. ఫర్హాన్సును నిత్యము వాడుడు. దంతములు ప్రకాశించి, చిగుళ్లు ఆరోగ్యముగ నుండును. ఫర్హాన్స్ కొందుపములుచేసి స్వీయణ కృత ఫలితము పొందండు.

40F1

ఫర్హాన్స్ వాడినచో పయోరియా రాదు
తిమ్మిరిపదార్థములు

"BRUSH YOUR TEETH NOW WITH FORHAN'S" R.J. Forhan D.D.S.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras